ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఉచితంగా మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు 5లో

గాలిలోకి లేచిన కుర్చీలు: 7లో
ఖమ్మం కాంగ్రెస్‌లో మళ్లీ గొడవ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 226 పేజీలు : 10+4 వెల : 6.50

'ప్రత్యేక పార్లమెంటు' నేపథ్యంలో
## 17న అఖిలపక్ష భేటీ
-కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకోసం ఈనెల 17వ తేదీ అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్‌ఘోషి వెల్లడించారు. ఆరోజు సాయంత్రం 4.30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల సభాపక్ష నాయకులతో సమావేశం ఉంటుందని ఆయన వివరించారు. ఇప్పటికే ఇమెయిల్స్ ద్వారా ఆహ్వానాలను కూడా అన్ని పార్టీల నాయకులకు పంపించినట్లు ఆయన వివరించారు. ఈనెల 18వ తేదీనుంచి ఐదురోజులపాటు పార్లమెంటు ప్రత్యేకసమావేశాలు నిర్వహిస్తున్నసంగతి తెలిసిందే. ఈసమావేశాల నిర్వహణలో ఆంతర్యం ఏమిటన్నది మాత్రం రాజకీయపార్టీలకు అంతుబట్టడంలేదు. అంతేకాకుండా సమావేశాల అజెండాపైనా తీవ్రస్థాయిలో చర్చలుజరుగుతున్నాయి. ముందస్తులోక్‌సభ ఎన్నికలని కొందరు, జమిలి ఎన్నికలని కొందరు, ఇండియాపేరును భారత్ పేరుగా మార్చాలని కొందరు ఇలా రకరకాలుగా చర్చలు తెరపైకి వచ్చాయి. అలాగే 33శాతం మహిళల రిజర్వేషన్ అంశాలుంటాయని మరికొందరు ప్రతిపక్ష నేతలు చెపుతున్నారు.అయితే వీటిపై ఏ ఒక్క అంశంపైనా కూడా కేంద్రంనుంచి ఇప్పటివరకూ స్పష్టత రాలేదు. జి20 సమావేశాల్లో ఇండియాకు బదులుగా భారత్ అన్న పదాలనే అన్ని చోట్లా వినియోగించారు. దీనిపైనే ఇపుడు ఇండియాపేరును మార్చేందుకు కూడా ఈ సమావేశాల్లో చర్చకువస్తుందని విపక్ష నేతల అంచనాగా ఉంది. ప్రధానమంత్రి తన ప్రసంగాల్లో భారత్ అన్న పదాన్ని మాత్రమే వాడారు. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరిట విందు ఆహ్వానాలు ≫2

# కిషన్‌రెడ్డి దీక్ష భగ్నం

ఇందిరాపార్కు వద్ద అరెస్టు చేసి తరలించిన పోలీసులు
తోపులాటలో ఆయనకు స్వల్ప గాయాలు
ఫోన్ చేసిన అమిత్‌షా, పోరు కొనసాగించాలని సూచన
అరెస్టులపై నేడు రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నిరసనలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:** కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన 24 గంటల నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఈ క్రమంలో బిజెపి కార్యకర్తలు, ఎపోలీసులకు మధ్య తోపులాట జరిగింది. భారీగా మోహరించిన పోలీసులు కిషన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులను అక్కడి నుంచి బలవంతంగా తరలించారు.బుధవారం సాయంత్రం 6 గంటల వరకే దీక్షకు అనుమతి ఉందని, వెంటనే దీక్షా శిబిరం ఖాళీ చేయాలని 6.30 గంటల సమయంలో పోలీసులు కిషన్‌రెడ్డికి సూచించారు. గురువారం ఉదయం 6 గంటల వరకు దీక్ష చేస్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దీక్షను భగ్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పోలీసులను హెచ్చరించారు. వెనక్కి తగ్గిన పోలీసులు... రాత్రి 8 గంటల సమంయలో మరోసారి ధర్నాచౌక్‌కు చేరుకున్నారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్య కిషన్‌రెడ్డిని అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. కాగా కిషన్‌రెడ్డిని తరలిస్తుండగా, పోలీసుల తోపులాటలో ఆయనకు స్వల్పంగా గాయాలు అయ్యాయి. ఆయన శరీరంపై గోళ్ల గీకుకు పోయాయి. దీంతో పోలీసులు ≫7



బుధవారం హైదరాబాద్‌లో దీక్ష చేస్తున్న కిషన్‌రెడ్డిని తరలిస్తున్న పోలీసులు

## అప్రూవర్‌గా మారిన అరుణ్ పిళ్లై
ఢిల్లీ మద్యం కుంభకోణం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీ లక నేరగాడుగా వున్న హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారాడు. ఈ మేరకు ఆయన ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ అధికారులకు 164 సెక్షన్ కింద వాంగ్మూలం ఇచ్చారు. పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఆయనను ఈడీ అధికారులు బుధవారం నాడు విచారించి కీలక సమాచారం సేకరించారు. లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు, రామచంద్ర పిళ్లై బినామీగా వున్నట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. లిక్కర్ స్కాంలో పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఈడీ అధికారులు కవితను వచారించే వీలుంది. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి, అరబిందో పార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డిలు అప్రూవర్‌లుగా మారడం తెలిసిందే. వీరి నుంచి కూడా ఈడీ అధికారులు కీలక సమాచారం సేకరించారు. ఇప్పుడు అప్రూవర్‌గా మారిన జా బితాలో పిళ్లై కూడా చేరిపోయాడు. దీంతో ఈ కేసు మరిన్ని మలుపులు తిరిగే వీలుంది.



హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద జరిగిన ఎమ్మార్పీఎస్ దీక్షలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్

## కెసిఆర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు..
కుటుంబ పాలన ఇక సాగదు
కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెయు వైస్ ఛాన్సలర్ పై చర్యలు
వర్సిటీ లోపాలను ప్రశ్నిస్తే తప్పేంటి?: పిసిసి రేవంత్‌రెడ్డి

**హానుమకొండ, ప్రభాతవార్త:** నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికార గద్దెక్కి నియంతల కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌ను తరిమికొట్టడం ఖాయమని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం హనుమకొండ విష్ణు ప్రియ గార్డెన్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులునాయినిరాజేందర్‌రెడ్డి అధ్యక్షతనజరిగిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి ≫2

## హైకోర్టులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా
క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘంగా సాగిన వాదనలు
చంద్రబాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమన్న న్యాయవాది సిద్ధార్థ లూథ్రా
కస్టడీ పిటిషన్‌పై విచారణ 18కి వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి విపక్షనేత చంద్రబాబు నాయుడుపై సీఐడీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలంటూ దాఖలైన క్వాష్ పిటిషన్ ఏపీ హైకోర్టుపై బుధవారం విచారించింది.ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.ఈ కేసులో కౌంటరు దాఖలు చేయాలని సీఐడీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసు విచారణ సమయంలో చంద్రబాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమని,చంద్రబాబు అరెస్ట్‌కు గవర్నర్ అనుమతి తీసుకోలేదని,రాజకీయ కక్షతో అరెస్ట్ చేసారని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్ద లూథ్రా వాదనలు వినిపించారు.ఈ సందర్భంలో కేసును విచారిస్తున్న న్యాయమూర్తిచంద్రబాబు న్యాయమూర్తి సిద్దార్ద లూథ్రాను ఒక కీలక ప్రశ్న వేసారు.గతంలో తాను పీపీగా పనిచేసానన్నారు.అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్నారు.ఈ విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని సిద్దార్ద లూథ్రా స్పష్టం చేసారు.ఈ క్రమంలో సీఐడీ తరపు న్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా కౌంటరును దాఖలు చేస్తామని వివరించారు.ఇందుకు గడువుకు సమయం కావాలని సీఐడీ కోర్టు అభ్యర్దించింది.ఈ కేసులో పిటిషన్ తరపు వాదనలు కాకుండా ప్రతివాదుల వాదనలు వినాల్సి ఉందని హైకోర్టు స్పష్టం చేసింది.కౌంటర్ దాఖలకు గడువును ఈ నెల18 వరకు గడువు ఇస్తూ కేసు విచారణను ఈ నెల 19వ తేదికి వాయిదా వేసింది ఏసీబీ కోర్టులో చంద్రబాబును అమరావతి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కస్టడీకి ఇవ్వాలంటూ సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది.దీనిపై చంద్రబాబు న్యాయవాదులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసుపై బుధవారం విచారణను చేపట్టిన ఏపీ హైకోర్టు చంద్రబాబు పక్ష న్యాయవాదులు,సీఐడీ న్యాయవాదులు తమ వాదనలను హైకోర్టుకు వివరించారు.ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టులో చంద్రబాబును కస్టడీకి అప్పగించాలన్న సీఐడీ దరఖాస్తు చేసింది.దాని ఏసీబీ న్యాయస్దానం న్యాయమూర్తి విచారణను నేటికి వాయిదా వేసింది.ఈ నేపథ్యంలో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై హైకోర్టు పూర్వాపరాలు పరిశీలించి, చంద్రబాబు న్యాయవాది సిద్దార్ద లూథ్రా చంద్రబాబును ఏసీబీ కోర్టులో అయిదు రోజుల రిమాండ్ కోరుతూ పిటిషన్ వేసిందని,ఈ కేసులో ఎటువంటి ప్రమేయం లేని చంద్రబాబుపై సీఐడీ అనుచితంగా వ్యవహరించే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.స్కామ్‌లు పలు అంశాలను చంద్రబాబు గోప్యంగా ఉంచారని,అందుకే కస్టడీ కోరుతున్నామని సీఐడీ కోర్టుకు తెలిపింది.సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 18వరకు విచారించవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టుకు చేరుకున్నారు.కస్టడీ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలను గురించి ఆ కోర్టు న్యాయమూర్తికి వివరించారు.దాంతో న్యాయమూర్తి హైకోర్టు ఉత్తర్వులు అందాకే తదుపరి ఆదేశాలు ఇస్తామని న్యాయమూర్తి స్పష్టం చేసారు. రాజధాని నగర మాష్టర్ ప్లాన్,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎనలైన్‌మెంట్ నిర్ణయవం వ్యవహారంలో అక్రమాలకు సంబంధించి చంద్రబాబునాయుడిపై సీఐడీ కేసు నమోదు ≫2

## ఓటర్ల జాబితాలో అవకతవకలు
ఇసికి శశిధర్‌రెడ్డి ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్13:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టిన నేపథ్యంలో రాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ బిజెపి తెలంగాణ నేతల బృందం ఫిర్యాదు చేసింది. మర్రి శశిధ్‌రెడ్డి నేతృత్వంలో బిజెపి నేతలు మహేశ్వర్‌రెడ్డి,జిహెచ్ ఎంసీ కార్పొరేటర్ సరళ భరద్వాజ్‌తో కూడిన బృందం బుధవారం మధ్యాహ్నం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేసింది. అనంతరం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తొలుత మర్రి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ ప్రభుత్వ ఒత్తిడితో ఓటర్ల జాబితా ≫2

## సిడబ్ల్యుసి కోసం 6 కమిటీలు



16 మధ్యాహ్నం నుంచి సమావేశాలు
రేవంత్ నేతృత్వంలో 39 మందితో రిసెప్షన్ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు మూడురోజుల పాటు హైదరాబాద్ వేదికగా శనివారం నుంచి జరుగబోతున్నాయి. అఖిల భారత కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కె సి వేణుగోపాల్ ఈ మేరకు సమావేశాల షెడ్యూల్‌ను ప్రకటించారు. మరోవైపు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సిడబ్ల్యుసి సమావేశాలు విజయవంతంగా నిర్వహించడానికి ఆరు కమిటీలను వేసింది. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో 39 మంది సభ్యులతో రిసెప్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డి.శ్రీధర్‌బాబు నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో సోషల్‌మీడియా కమిటీ ఏర్పాటు చేశారు. ఏడుగురు సభ్యులతో ఏర్పాటైన ట్రాన్స్‌పోర్టు కమిటీకి మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వం వహిస్తారు. పబ్లిసిటికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వం వహిస్తారు. ఇందులో 13 మంది సభ్యులు వుంటారు. జిహెచ్ఎంసి పబ్లిసిటి కమిటీకి మమ్మద్ అజహరుద్దిన్ 11 మందికి నాయకత్వం వహిస్తారు. ప్రోటోకాల్ కమిటీకి హెచ్ వేణుగోపాల్‌రావు నేతృత్వం వహిస్తారు. ప్రోటోకాల్ కమిటీలో 29 మంది సభ్యులు వున్నారు. హోటల్ తాజ్‌కృష్ణలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం అవుతుంది. ఆదివారం ఉదయం సిడబ్లుసి మెంబర్లతో పాటు ప్రదేశ్‌కాంగ్రెస్ ప్రసిడెంట్లు, కాంగ్రెస్ ≫2

## సామినేని, దేశాయ్, శరత్‌చంద్రారెడ్డికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ సభ్యులుగా ఉన్న ఏపీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, దేశాయ్ నికేతన్, శరత్ చంద్రారెడ్డిల నియమాకాన్ని సవల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ నిర్వహించింది.రైల్వేస్ పూర్వ ఉద్యోగి చంతా వెంకటేశ్వర్లు నేరచరిత్ర కలిగిన వీరికి టీటీడీ పదవులు ఇవ్వడాన్ని ఆయన తన ఫిల్‌లో తప్పుపట్టారు.పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు. మంచి నడవడిక లేని,అనర్హులను, నేర చరిత్ర ఉన్నవారిని టీటీడీ సభ్యులుగా నియమించడం చట్ట వ్యతిరేకమని అన్నారు.దీనిపై జస్టిస్ రావు రఘునందనరావు ≫2

## సీట్ల పంపకంపై 'ఇండియా' చర్చలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** విపక్షాల మహాకూటమి ఇండియా ఇటీవల నియమించిన సమన్వయ కమిటీ స్థానికంగా ఉన్న ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌నివాసంలో సమావేశం అయింది. మొట్టమొదటి సమావేశంగా ఈ సమన్వయకమిటీ నేతలు హాజరయ్యారు. కమిటీలో ఉన్న 14 మంది సభ్యుల ప్యానెల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. సనాతన ధర్మంపై డిఎంకె నేత మంత్రి ఉదయనిధి స్టాలిన్‌చేసిన వ్యాఖ్యలపై జరుగుతున్న దుమారం నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. కూటమి తరపున ఎన్నికల్లోప్రచార వ్యూహం, అలాగే కొన్ని రాష్ట్రాల్లో సీట్ల పంపకం వంటి వాటిపై చర్చలు జరిపారు. ఎన్సీపీనుంచి శరద్‌పవార్, కాంగ్రెస్ నుంచి కెసి వేణుగోపాల్; సిపిఐనుంచి డిరాజా, ఎస్‌పినుంచి జావేద్ ఆలీఖాన్ డిఎంకె నుంచి టిఆర్ బాలు, ఆర్జేడీ నేత తేజస్వియాదవ్, ఆప్ ఎంపి ≫2



సర్జిపూల్ వద్ద ఏర్పాటు చేసిన మోటార్లు

# పాలమూరుకు 'కృష్ణ'ధారలు..
సాకారమవుతున్న దశాబ్దాల కల..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** దశాబ్దాల కలను తెలంగాణ ప్రభుత్వం సాకారం చేసింది. ఎక్కడో వందల కిలోమీటర్ల దూరాన పారుతున్న కృష్ణాజలాలను పాలమూరు రైతుల పంటపొలాలకు పారించేందుకు రంగం సిద్ధమైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈనెల3న మొదటిపంప్ నార్లాపూర్ వద్ద డ్రైరన్ సక్సెస్ కావడంతో ఈనెల16న ≫2

ఎత్తిపోతల పథకం రెడీ..
ఎల్లుండి వెట్‌రన్‌ను ప్రారంభించనున్న సిఎం కెసిఆర్
వచ్చేనెలాఖరులోగా కర్వెనకు సాగునీరు
ఆనందోత్సాహాల్లో పాలమూరు-రంగారెడ్డి రైతులు
కాళేశ్వరాన్ని మించిన బాహుబలి మోటార్లు
12.30 లక్షల ఎకరాలకు సాగునీరు,
1226 గ్రామాలకు తాగునీరు లక్ష్యం



బుధవారం గాంధీనగర్‌లోని గుజరాత్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ

# కెసిఆర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు..

≫ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఏకశిలా పార్కు వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్ట భద్రత కల్పించాలంటూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్షకు రేవంత్‌రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తేవాలంటే ఈసారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని హితవు పలికారు. హామీలు నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ అంటే బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకి భయం పట్టుకుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తొమ్మిదేళ్లుగా కాలయాపన చేస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలను కేసీఆర్ వెలగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని, నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు పెట్టారని విమర్శించారు.

విద్యార్థుల సమస్యను పరిష్కరించని కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లు పైగా విద్యార్థులపైన దాడులు చేయించడం ప్రతిభగల విద్యార్థులకు అన్యాయం చేసి అవినీతికి పాల్పడ్డ వీసీ, రిజిస్ట్రార్‌లను ప్రభుత్వం తక్షణమే పదవుల నుంచి తప్పించకుంటే విద్యార్థుల ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా నడిపించడానికి కేయూ విద్యార్థి జేఏసీకి కాంగ్రెస్ పార్టీ అన్నిరకాలుగా అండగా ఉంటామని అన్నారు. 90రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడ్డ కేయూ వీసీ రిజిస్ట్రార్ పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులపైన దాడి చేసిన సీఐ, ఎస్ఐలను తక్షణమే సస్పెండ్ చేయాలని సీపీని హెచ్చరించారు. లేనిపక్షంలో మేము అధికారంలోకి వచ్చాక అయినా చర్యలు తప్పవన్నారు. పల్లారాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి యూనివర్శిటీలు బాగుపడడం కోసం ప్రభుత్వ యూనివర్శిటీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వంకు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నాడు లెఫ్ట్ ఉద్యమాలలో పనిచేసిన అని చెప్పుకునే పల్లారాజేశ్వర్‌రెడ్డి ఈ దీక్షలో లెఫ్ట్ రైట్ అన్ని విద్యార్థి సంఘాల ప్రతినిధులు గత ఎనిమిది రోజుల నుంచి దీక్ష చేస్తుంటే నీకు కళ్లు కనిపిస్తలేవా అని ప్రశ్నించారు. నీ స్నేహితుడు అయిన వీసీ రమేష్‌ను కాపాడటం కోసం విద్యార్థులపైన దాడులు చేయించిన నీకు కేయూ విద్యార్థి జేఏసీ బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థుల హాస్టల్స్ మూసివేయడం సిగ్గుమలిన చర్య అన్నారు. జాక్ విద్యార్థుల దీక్షకు మద్దతుగా అకుట్ అధ్యక్ష కార్యదర్శులు ఆచార్య టి.శ్రీనివాస్, ఆచార్య ఎం.ఇస్తారి, కేయూ ఎన్‌జీవో కార్యదర్శులు ఎల్.యాదగిరి, వల్లాల తిరుపతి, కేయూ ఫోర్త్‌క్లాస్ ఎంపాయిస్‌నాయకులు శుక్రు పాల్గొని విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ మంత్రి కొండా సురేఖ,మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేంనరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, జనగాం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దొమ్మాట సాంబయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ రియాజ్, నియోజకవర్గ బాధ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఇండియా' చర్చలు

≫ రాఘవ్‌ఛద్దా, జెడియునుంచి సంజయ్‌ఝా, ఎన్సీ నుంచి ఒమర్ అబ్దుల్లా, పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీ, శివసేన థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్ తదితరులు హాజరయ్యారు. జెఎంఎం నేత హేమంత్‌సెరెన్; టిఎంసి అభిషేక్‌బెనర్జీలు వ్యక్తిగత కారణాలపై ఈ భేటీకి హాజరుకాలేదు. కొన్ని ప్రతిపక్ష పార్టీలనాయకులు సీట్ల పంపకం అంశాన్ని సత్వరమే ముగించాలని డిమాండ్‌చేస్తుండటంతో సమిష్టిగా ప్రతిపక్ష అభ్యర్థిని బిజెపి పోటీదార్లపై నిలిపే అంశం కూడా చర్చకు వచ్చింది. పార్టీలు తమ అహాన్ని పక్కకుపెట్టి స్వార్థప్రయోజనాలకు వెళ్లకుండా ఈ ఫార్ములాకు రావాల్సి ఉంటుందని కొందరునేతలు చెప్పారు. ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయానికి రాలేదు. ఇటీవలి ఎన్నికల్లో ఒకస్థానంపై ఒక రాజకీయపార్టీ సాధించినపట్టు ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని తేలింది. బిజెపిపై పోటాపోటీగా ప్రచారానికి ఇండియా కూటమి కూడా భారీ ఎత్తున ప్రచార వ్యూహాన్ని అమలుచేస్తోంది. కమిటీకి సిపిఎం తమ సభ్యుడిని నామినేట్‌చేయలేదు. ఈనెల 16,17 తేదీల్లో జరిగే పోలిట్‌బ్యూరో సమావేశాల్లోనే ఈ సభ్యుని ఎంపికపై నిర్ణయం ఉంటుందని పార్టీ వివరించింది. విపక్ష కూటమి మొట్టమొదటిసమావేశం జూన్‌లోపాట్నాలో జరిగింది. ప్రతి స్థానానికి శక్తివంతమైన అభ్యర్థులనులోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దించాలనినిర్ణయించారు. సెప్టెంబరు ఒకటవ తేదీ చేసిన తీర్మానం ముంబయి సమావేశంలో చేసారు. అన్ని పార్టీలు సమిష్టిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయాలని, సీట్ల పంపకం ఏర్పాట్లు వివిన్న రాష్ట్రాల్లో తక్షణమే పూర్తిచేసుకోవాలని కూడా నిర్ణయించారు. ఇక మహారాష్ట్ర, తమిళనాడు, బీహార్ రాష్ట్రాలు ముందుకువచ్చాయి. తర్వాత ఢిల్లీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలనుంచి మాత్రం కొంత పీటముడి నెలకొనడంతో తేలలేదు. అలాగే ఉప కమిటీల్లో నేతలు తీసుకున్న నిర్ణయాలు కూడా సమన్వయకమిటీలో చర్చించి ఖరారుచేస్తారు.

## హైకోర్టు నోటీసులు

≫ ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరింది. శిక్ష ఇంకా విధించని కారణంగా నేరస్తులుగా పరిగణించలేదని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది వివరణ ఇచ్చారు.దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.ఏపీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను, దేశాయ్ నికేతన్, శరత్‌చంద్రారెడ్డిలకు వ్యక్తిగత నోటీసులు అందించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 422887
2nd Prize Rs.7000/- 61216
3rd Prize Rs.3500/-
25615 28390 41574 48000 51837
53354 76666 86235 90417 91719
4th Prize Rs.200/-
0750 0777 4066 4532 4857 5573 5604
6214 8014 9161
5th Prize Rs.100/-
0169 1319 3389 3972 4909 5183 5501
5724 7752 7956
6th Prize Rs.50/-
0080 1798 3663 4904 6100 7454 9248
0121 1967 3752 4928 6121 7545 9269
0183 2217 3845 4952 6167 7664 9273
0270 2554 4007 4964 6180 7757 9287
0293 2610 4037 4979 6296 8076 9365
0531 2655 4068 5077 6335 8114 9505
0557 2659 4289 5107 6345 8363 9551
0746 2966 4417 5373 6370 8535 9842
0851 3127 4525 5451 6378 8774 9913
1110 3187 4623 5473 6411 8783 9990
1225 3259 4670 5638 6477 8923
1299 3274 4684 5796 6615 9045
1454 3306 4735 5832 6645 9141
1481 3353 4743 5861 6948 9196
1778 3473 4871 6023 7374 9210

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 841620
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
02599 07922 10038 10828 12326
35548 36293 44826 70192 79882
4th Prize Rs.200/-
0640 2195 2443 2891 3598 4037 5646
8740 8862 9677
5th Prize Rs.100/-
1123 3120 5535 5846 6111 7538 8215
8510 8879 9740
6th Prize Rs.50/-
0016 1572 2795 4177 5636 6854 8316
0078 1576 2803 4205 5776 6906 8477
0100 1678 2983 4576 5912 6919 9007
0139 1827 3058 4721 5956 6943 9011
0243 1882 3198 4773 5996 7182 9078
0250 2059 3236 4776 6040 7388 9227
0329 2318 3399 4853 6148 7639 9297
0431 2345 3574 4909 6164 7673 9637
0441 2401 3620 4934 6202 7782 9803
0475 2415 3772 5062 6215 7883 9944
0503 2511 3893 5067 6315 7930
0736 2632 3930 5216 6323 7949
0875 2640 4062 5389 6326 8094
1423 2761 4067 5579 6519 8109
1565 2782 4136 5605 6812 8165

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 756504
2nd Prize Rs.7000/- 00345
3rd Prize Rs.3500/-
05964 10959 18283 20756 33506
33598 33857 38020 73125 97083
4th Prize Rs.200/-
2256 2811 3026 3162 3296 5341 7993
8402 8584 9507
5th Prize Rs.100/-
0802 1813 2393 3149 4078 5135 6831
6840 7485 8437
6th Prize Rs.50/-
0019 0758 2936 4504 6414 7787 9044
0038 0863 2971 4629 6483 7816 9047
0133 0985 2980 4983 6498 7833 9211
0205 1241 3182 4985 6508 7841 9287
0222 1290 3312 5144 6551 7971 9459
0243 1414 3412 5215 6599 8057 9495
0287 1504 3637 5217 6695 8188 9542
0309 1520 3807 5439 6881 8242 9668
0356 1532 4010 5866 6957 8296 9818
0392 1977 4017 6080 7057 8324 9942
0478 1994 4050 6106 7131 8474
0539 2025 4299 6174 7347 8608
0574 2175 4306 6277 7589 8708
0601 2586 4404 6352 7736 8863
0637 2728 4423 6371 7756 8976

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 232738
2nd Prize Rs.7000/- 27370
3rd Prize Rs.3500/-
00488 12235 23900 36492 40950
53712 62591 92349 92556 97782
4th Prize Rs.200/-
0883 1141 1773 1949 3108 3155 3776
3802 5774 9729
5th Prize Rs.100/-
0645 0939 1687 2212 2870 3211 4619
7934 8407 9238
6th Prize Rs.50/-
0061 1430 2865 4001 5516 6963 8764
0186 1436 2993 4048 5658 7045 8887
0287 1458 2999 4184 5797 7099 8898
0310 1600 3001 4213 5816 7197 8943
0544 1685 3105 4408 5951 7201 9262
0627 1748 3157 4540 6038 7630 9263
0637 1789 3171 4580 6076 7664 9293
0689 2069 3178 4766 6089 7847 9442
0772 2072 3186 4936 6188 7872 9810
0780 2141 3307 4988 6291 7903 9818
0968 2239 3400 5199 6415 8446
0982 2271 3635 5273 6578 8505
1146 2354 3830 5326 6691 8548
1186 2468 3854 5426 6786 8683
1376 2648 3910 5507 6812 8713

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 674672
2nd Prize Rs.7000/- 45025
3rd Prize Rs.3500/-
08386 29547 32045 34452 35805
36144 58383 59328 61718 79236
4th Prize Rs.200/-
3836 4266 5508 5518 5976 6433 6537
7322 7415 8913
5th Prize Rs.100/-
0051 2406 3652 4394 4751 5276 7574
8163 8183 8438
6th Prize Rs.50/-
0076 1716 3167 4617 5974 7404 9492
0381 1782 3278 4629 6118 7453 9584
0695 1884 3296 4631 6240 7613 9704
0698 1885 3525 4723 6319 7743 9729
0751 2318 3703 4818 6356 7842 9743
0805 2638 3753 4902 6524 7912 9746
0829 2722 3925 4992 6612 8111 9892
0900 2743 3962 5151 6656 8293 9911
1057 2807 4052 5154 6880 8294 9951
1094 2835 4109 5241 7052 8403 9959
1219 2914 4125 5295 7136 8781
1297 2928 4284 5525 7171 8855
1331 2980 4366 5869 7303 9057
1523 3027 4399 5900 7339 9331
1527 3098 4502 5962 7346 9487

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 371306
2nd Prize Rs.7000/- 24115
3rd Prize Rs.3500/-
12747 15839 21514 45995 54656
81683 91900 93771 94961 98181
4th Prize Rs.200/-
0175 1882 4390 5216 5355 6300 7515
7805 8514 9692
5th Prize Rs.100/-
1322 1477 2932 2947 4231 6366 6952
7863 9225 9624
6th Prize Rs.50/-
0082 2349 3465 4468 5729 7117 8810
0306 2395 3518 4525 5747 7352 8930
0394 2439 3586 4676 6032 7436 8995
0521 2693 3597 4734 6062 7623 9036
0635 2854 3611 4798 6150 7748 9073
0792 2986 3701 4898 6253 7815 9090
1205 2992 3779 4924 6319 7896 9125
1284 3027 3840 4928 6322 7961 9282
1313 3121 3926 4980 6340 8322 9584
1512 3162 3985 4986 6523 8380 9799
1611 3178 4005 5083 6643 8383
1776 3304 4009 5234 6683 8444
1911 3411 4221 5246 6845 8464
2122 3425 4403 5639 6881 8548
2337 3458 4425 5666 7028 8690

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 549919
2nd Prize Rs.7000/- 82788
3rd Prize Rs.3500/-
08663 35301 44781 46750 78984
82006 85860 91495 97862 98427
4th Prize Rs.200/-
1260 2376 2516 4230 4239 4655 6157
7984 8398 9208
5th Prize Rs.100/-
0087 0504 1349 1523 2444 4275 5946
7277 9247 9993
6th Prize Rs.50/-
0173 2048 3521 4884 6194 7944 8897
0437 2076 3578 4919 6354 7962 9111
0887 2099 3975 4978 6538 8006 9452
0956 2222 4018 5144 6565 8237 9526
1075 2431 4083 5233 6777 8281 9560
1275 2539 4284 5241 6871 8382 9588
1355 2555 4332 5299 6927 8405 9689
1403 2572 4343 5443 7010 8447 9842
1410 2710 4525 5492 7169 8562 9911
1531 2808 4542 5493 7282 8595 9935
1620 2828 4587 5718 7296 8647
1841 2891 4694 5918 7335 8671
1919 2938 4759 5920 7399 8708
1939 2986 4770 6054 7446 8726
1958 3510 4775 6095 7713 8731

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 258593
2nd Prize Rs.7000/- 54862
3rd Prize Rs.3500/-
14426 17493 23221 25446 29140
38377 65349 70967 85522 90577
4th Prize Rs.200/-
1228 1430 2013 2854 4117 5797 7545
7935 8356 9264
5th Prize Rs.100/-
1049 1767 2342 3255 6894 7779 9200
9615 9616 9777
6th Prize Rs.50/-
0141 1560 2916 4880 6277 7517 9246
0176 1587 2936 4934 6313 7548 9272
0245 1692 3125 5144 6337 7700 9317
0382 1841 3190 5236 6353 7744 9373
0392 2143 3197 5241 6393 7764 9393
0442 2175 3434 5438 6469 8108 9553
0460 2272 3528 5444 6537 8116 9705
0635 2396 3781 5513 6588 8204 9831
0884 2516 3913 5530 6618 8260 9838
1067 2621 3998 5625 6782 8339 9955
1081 2624 4086 5829 6837 8629
1170 2683 4525 6002 6965 8656
1229 2867 4556 6021 7271 8773
1377 2884 4607 6107 7442 8881
1547 2904 4767 6123 7463 8945

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 644960
2nd Prize Rs.7000/- 32436
3rd Prize Rs.3500/-
10681 11377 56593 62053 71649
77619 78818 96011 96458 96553
4th Prize Rs.200/-
0054 1643 2573 2683 3218 3409 4560
5424 8042 9082
5th Prize Rs.100/-
0164 0908 1292 5188 6225 6751 7386
7641 9473 9692
6th Prize Rs.50/-
0223 1894 3672 5116 6381 7769 9281
0381 1954 3709 5200 6387 8026 9289
0529 1968 3773 5236 6485 8069 9318
0594 2107 3799 5536 6609 8084 9325
0708 2541 3891 5539 7093 8205 9503
0724 2632 3915 5629 7113 8225 9547
0739 2720 4616 5755 7165 8227 9605
0774 2743 4666 5973 7269 8325 9644
0909 2789 4677 6020 7274 8349 9904
1191 2803 4685 6041 7510 8595 9978
1529 3074 4688 6081 7529 8772
1600 3119 4951 6165 7702 8877
1601 3153 5002 6180 7741 8948
1669 3524 5069 6220 7742 9034
1891 3572 5072 6342 7751 9132

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 236138
2nd Prize Rs.7000/- 45235
3rd Prize Rs.3500/-
14926 19297 21797 22071 79984
81945 87892 93572 93730 99252
4th Prize Rs.200/-
0297 1064 3057 3292 3375 3796 5344
6242 6682 8540
5th Prize Rs.100/-
2004 2864 4247 4320 5142 6293 7104
7572 7717 9165
6th Prize Rs.50/-
0129 2011 2854 4374 5827 7199 8694
0137 2066 2857 4441 5894 7318 8765
0183 2125 2873 4475 5949 7661 8860
0536 2175 2958 4493 6233 7723 8875
0715 2227 3044 4817 6274 7731 8951
0859 2265 3052 4995 6277 7808 9568
0959 2275 3120 5066 6394 7945 9587
0985 2278 3141 5287 6396 8043 9810
1149 2281 3176 5407 6421 8180 9860
1160 2306 3253 5414 6513 8196 9941
1320 2346 3464 5496 6721 8214
1327 2443 3784 5674 6792 8245
1499 2504 4140 5754 6827 8523
1793 2583 4299 5759 6972 8578
1991 2777 4315 5765 6992 8632

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:13/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 672129
2nd Prize Rs.7000/- 83530
3rd Prize Rs.3500/-
15521 26621 37323 48273 59249
59622 61662 72852 83801 94706
4th Prize Rs.200/-
0648 1740 3071 3449 3702 3956 6682
6917 8832 8858
5th Prize Rs.100/-
0845 1086 1297 4088 5385 6263 6894
7237 8339 8499
6th Prize Rs.50/-
0000 1496 2684 4865 6342 7943 9268
0084 1702 3002 4907 6572 8030 9284
0095 1703 3028 4992 6628 8069 9290
0109 1992 3371 5143 6631 8190 9588
0165 2019 3504 5195 6790 8197 9596
0254 2051 3895 5196 6819 8207 9695
0261 2154 3972 5250 6954 8239 9705
0355 2180 4118 5320 7026 8659 9844
0469 2228 4158 5399 7357 8745 9881
0860 2236 4313 5480 7425 8899 9895
1224 2283 4407 5538 7457 8978
1255 2363 4523 5563 7722 9079
1288 2462 4569 5758 7765 9089
1292 2504 4750 6034 7858 9198
1440 2657 4779 6128 7911 9251

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 647937
2nd Prize Rs.7000/- 69715
3rd Prize Rs.3500/-
14649 25615 36795 47255 58266
69245 71502 82396 93269 93945
4th Prize Rs.200/-
1589 2734 3152 5769 6691 6933 7082
7401 8464 8871
5th Prize Rs.100/-
0157 0228 0289 1357 2488 4175 4455
4550 6858 7950
6th Prize Rs.50/-
0142 1054 2789 4831 6026 7647 9003
0186 1178 2835 4959 6140 7664 9060
0238 1350 2875 4996 6309 8092 9225
0316 1465 3270 5022 6491 8177 9246
0332 1829 3517 5121 6575 8320 9270
0343 1872 3522 5189 6585 8361 9328
0600 1898 3540 5238 6748 8414 9483
0631 2023 3588 5315 6967 8430 9628
0649 2141 3711 5374 7059 8433 9778
0670 2252 3809 5393 7145 8531 9934
0684 2370 4163 5589 7195 8737
0697 2391 4171 5719 7222 8878
0741 2422 4370 5781 7370 8947
0856 2598 4558 5808 7498 8962
0961 2685 4659 5825 7554 8991

# విచారణ 19కి వాయిదా

≫ చేసింది.ఈ కేసులో చంద్రబాబు నాయుడికి ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో విచారణను బుధవారం చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి సీఐడీని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.విచారణను ఈ నెల19కి వాయిదా వేసారు.ఏపీ రాజధాని నగరానికి సంబంధించి మాష్టర్ ప్లాన్ డిజైనింగ్,ఇన్నర్ రింగ్‌రోడ్డు దాన్ని అనుసంధానించే రహదారులు ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి అధికార పార్టీ శాసనసభ ్యడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు చేసారు.ఈ కేసులో చంద్రబాబును సీఐడీ కీలక నిందితునిగా పేర్కొంది. అయితే ఈ కేసును 19వ తేదికి హైకోర్టు వాయిదా వేసింది.మొత్తమ్మీద చంద్రబాబుకు సంబంధించిన మూడు కేసుల్లో దాఖలైన పిటిషను ్లను హైకోర్టు నేడు వాయిదా వేసింది,

**టీడీపీ నేతల గృహ నిర్భంధంపై దాఖలైన కేసులు రెండు వారాలు వాయిదా**

టీడీపీ నేతల గృహ నిర్భంధంపై దాఖలైన కేసులువిషయంలో దాఖలైన పిటిషన్పఐ హైకోర్టులో విచారణ జరిగింది.ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్షనేతలను లక్ష్యం చేసుకుందని పేర్కొంటూ వినుకొండ మాజీ ఎంఎల్‌ఏ జీవీ ఆంజనేయులు పిటిషన్ దాఖలు చేసారు.ఆయన తరపున న్యాయవాది బాలాజీ వాదనలు విన్పించారు, గృహనిర్భంధం చట్ట వ్యతిరేకమైన చర్య అని న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళా ్ళరు.సుప్రీం కోర్టు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని న్యాయవాది బాలాజీ వాదించారు.అధికార పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వం అనుమతిలిస్తూ, ప్రతిపక్షపార్టీలకు నిరాకరిస్తోందని న్యాయస్ధానానికి తెలిపారు.దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయం కోరారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ, హోంశాఖ ముఖ్యకార్యదరి ్శకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# సిడబ్ల్యుసి కోసం 6 కమిటీలు

≫ శాసనసభ నాయకులు, శాసనమండలి నాయకులు సిపిపి ఆఫీస్ బేరర్‌లు ఈ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం ఐదు గంటలకు తుక్కుగూడలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేస్తారు. 119 నియోజకవర్గాలల్లో కాంగ్రెస్ ప్రముఖులు సందర్శనకు అక్కడ నుంచి వెళ్ళుతారు. రాత్రి పూట అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రముఖ నాయకులు బసచేస్తారు. సోమవారం ఉదయం కార్యకర్తల సమావేశం ఆయా నియోజకవర్గాలలో సందర్శనకు వెళ్ళిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం చేపడుతుంది. అనంతరం ఇంటింటికి తిరిగి ఐదు గ్యారెంటీ పథకాలను ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం సామూహిక భోజనం చేస్తారు. సాయంత్రం భారత్ జోడో మార్చ్‌ను గాంధీ, అంబెద్కర్, కొమురంభీమ్ విగ్రహాల వరకు చేపడుతారు. సిడబ్లుసి సమావేశాలు 16,17 తేదిల్లో హోటల్ తాజ్ కృష్ణలో జరుగుతాయి. సోనియాగాంధీ, రాహూల్‌గాంధీ, ప్రియాంకలతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్ని రాష్ట్రాల పిసిసి అధ్యక్షులు సిఎల్‌పి నేతలు హాజరవుతారు. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం కూడా గట్టి భద్రత కల్పించడానికి పోలీసులను పురమాయించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవలనే 84 మందితో పునర్వ్యవస్థీకరణ చేసింది. 39 మంది సిడబ్ల్యుసి జనరల్ సభ్యులుగా ప్రకటించారు. 18 మంది శాశ్వత ఆహ్వానితులుగా 14 మంది ఇంచార్జీలుగా తొమ్మిది మంది ప్రత్యేక ఆహ్వానితులుగా నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులుగా నియమించారు. జి23 నాయకులైన శశిథరూర్, ఆనంద్‌శర్మ, ముకుల్‌వాస్నిక్‌చ వంటి నేతలకు చోటు కల్పించారు.సచిన్‌పైలెట్, దీపాదాస్‌మున్షి సయ్యద్‌నసీర్ హుస్సేన్‌లను కొత్తగా సిద్యుసిలో తీసుకున్నారు. సిడబ్ల్యుసిలో జనరల్ సభ్యుడిగా తెలుగువాడైన రఘువీరారెడ్డికి అవకాశం లభించింది. మల్లికార్జున కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నాక 47 మందితో సిడబ్లుసి తాత్కాలిక స్టీరింగ్ కమిటీ వేశారు. తాజాగా పునర్వ్యవస్థీకరణ చేశాక సమావేశాలు హైదరాబాద్‌లో జరుపుతున్నారు.


హిమాచల్ ప్రదేశ్‌లో వరద ప్రభావిత సిమ్లా శివాలయ ప్రాంతాన్ని బుధవారం పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ

# 'ప్రత్యేక పార్లమెంటు' నేపథ్యంలో 17న అఖిలపక్ష భేటీ

≫ అచ్చువేసారు. ప్రారంభ సభలో మోడీ నేమ్‌కార్డు కూడా భారత్ అనే ఉంది. ఇక వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కోసం ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మందితోకమిటీని వేసింది. లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాలిటీలు, పంచాయత్‌లకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకోసం ఈ కసరత్తు చేసినివేదిక ఇస్తుంది. కమిటీలో హోంమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి, మాజీ ప్రతిపక్షనేత గులామ్ నబీ ఆజాద్, ఆర్థికసంఘం మాజీ ఛైర్మన్ ఎన్కె సింగ్, సీనియర్ న్యాయవాది హరిష్ సాల్వే, లోక్‌సభ కార్యదర్శి జనరల్ సుభాష్ సి కశ్యప్, మాజీ సివిసి సంజయ్‌కొఠారిలున్నారు. కమిటీనుంచి ఆధిర్‌రంజన్‌చౌదరి తప్పుకున్నారు. కమిటీ అజెండా కేంద్రం చేయాల్సి న వాటికి ముగింపు ఇచ్చేదిగా ఉందని ఏంచేయాలో కూడా కమిటీకి దిశానిర్దేశంచేసారని, అందుకే తప్పుకుంటున్నట్లు ఆధిర్‌రంజన్‌చౌదరి ప్రకటించారు. ఇక కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ ప్రధాని నరేంద్రమోడీకి ప్రభుత్వ ప్రత్యేక సమావేశాల నిర్వహణపట్ల మోడీ మౌనం వహించడంపై లేఖరాసారు. ఈ ప్రత్యేకసమావేశాల్లో తొమ్మిది అంశాలను ప్రస్తావించి వీటిపై చర్చజరగాలని కోరారు. మరో విశేషం ఏమిటంటే కొత్త భవనంలో ఈప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బందికి ప్రత్యేక కొత్త డ్రెస్‌కోడ్‌ను కూడా అమలుచేస్తున్నారు. ఛాంబర్ అటెండెంట్లు, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్ మొత్తం అందరికీ విభిన్న కొత్త యూనిఫామ్‌లు అందచేస్తారు.

# పాలమూరుకు 'కృష్ణ'ధారలు..

≫ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా వెట్‌రన్‌కు సన్నాహాలు చేస్తున్నారు. ప్రాజెక్టులోని అంజనగిరి రిజర్వాయర్ నుంచి ఏదులకు అక్కడి నుంచి వట్టెం, అక్కడి నుంచి కర్వెనకు రెండు టీఎంసీల చొప్పున మొత్తం 8టీఎంసీలు ఎత్తిపోసేందుకు సర్కారు చర్యలు తీసుకుంటున్నది. దీంతో వచ్చే నెలా 15తారీఖు వరకు కర్వెన రిజర్వాయర్‌కు నీళ్లందించేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. ఉమ్మడి పాలమూరు -రంగారెడ్డి జిల్లాలోని 12.30లక్షల ఎకరాలకు సాగునీరు, 1226 గ్రామాలకు తాగునీరు అందించేందుకు పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రూపొందించారు. 2015 జూన్11న మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం కర్వెనలో ముఖ్యమంత్రి కేసీఆర్

| రిజర్వాయర్ | నీటినిల్వ సామర్థ్యం (టీఎంసీలు) | బండ్ పొడువు (కి.మీ.) |
|---|---|---|
| అంజనగిరి (నార్లాపూర్) | 8.51 | 6.647 |
| వీరాంజనేయ (ఏదుల) | 6.55 | 7.716 |
| వెంకటాద్రి (వట్టెం) | 16.74 | 14.750 |
| కురుమూర్తిరాయ (కర్వెన) | 17.34 | 13.185 |
| ఉదండాపూర్ | 16.03 | 15.875 |
| కేపీ లక్ష్మీదేవిపల్లి | 2.80 | ప్రారంభంకాలేదు |




ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్,రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని 12.30లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు రూపకల్పన చేశారు. రూ.35వేల200కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన పథకం పనులు ప్రస్తుతం సుమారు రూ.50వేల కోట్లకు చేరాయి. ఇందులో భాగంగా మొదటి పంప్ నార్లాపూర్ వద్ద ఈనెల 3న (ఆదివారం)డ్రైరన్ విజయవంతం అయిన సంగతి తెలిసిందే. దీంతో ప్రాజెక్టులోని తొమ్మిది మోటార్లలో మొదటి మోటార్ డ్రైరన్ సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించారు. ఎలాంటి సాంకేతిక లోపంతో లేకుంగా విజయవంతం కావడంతో ఇంజినీరింగ్ అధికారులు, బీహెచ్‌ఈఎల్ టెక్నికల్ బృందం సంబురాల్లో మునిగితేలారు. ఈక్రమంలో పాలమూరు బీడు భూములకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కనుండడంతో రైతులు సైతం హర్షవ్యక్తం చేస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద

**ఈనెల 16న వెట్‌రన్..**

సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈనెల 16న నార్లాపూర్ ఇన్‌టేక్ వెల్ వద్ద స్విచ్‌ఆన్ చేసి లిఫ్టు పనులను ప్రారంభించనున్నారు. ఈమేరకు సీఎం కేసీఆర్ ఈనెల 6న పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులపై సీఎం కేసీఆర్ అధికారులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్ నార్లాపూర్ వద్ద నిర్మించిన ఇన్‌టేక్ వద్ద సీఎం స్విచ్ ఆన్ చేసి స్వయంగా ప్రారంభిస్తారు. ఇల్లా వెట్‌రన్ ద్వారా నీరు అంజనగిరి రిజర్వాయర్‌కు చేరుకుంటుంది. అంజనగిరి రిజర్వాయర్‌లోకి 2టీఎంసీల నీళ్లు నింపి అక్కడి నుంచి ఏదుల పంప్‌హౌస్‌లోని పంపులను సిద్ధం చేసి అంజనగిరి నుంచి ఏదుల రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తారు. అక్టోబర్2వ తేదీ వరకు ఏదుల రిజర్వాయర్‌ను 2టీఎంసీలతో నింపుతారు. అక్టోబర్15లోగా కర్వెనకు నీళ్లు తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అంజనగిరి,ఏదుల,వట్టెం, కర్వెన రిజర్వాయర్లను 2టీఎంసీల చొప్పున నింపేందుకు మొత్తంగా 8టీఎంసీలు ఎత్తిపోస్తారు. గుట్టలను కలుపుతూ మట్టి కట్టలతో కాకతీయులు చెరువుల నిర్మాణం చేపట్టినట్లుగానే తెలంగాణ ప్రభుత్వం గుట్టలను అనుసంధానం చేస్తూ ఆయా జలాశయాలకు ఆయా పరిధిలోని దేవుళ్ళ పేర్లను పెట్టారు. ఆ వివరాలు.

**ఇవీ ప్రాజెక్టు ప్రత్యేకతలు..**

- 5 లిఫ్టులు, 6 రిజర్వాయర్లు..
- ఆయకట్టు 12.30లక్షల ఎకరాలు
- మొత్తం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 67.97 టీఎంసీలు
- సొరంగ మార్గం 61.57 కిలోమీటర్లు
- కాలువల పొడువు 915 కిలోమీటర్లు
- లబ్ధి పొందే జిల్లాలో 6
- ప్రతి రోజు 2టీఎంసీల చొప్పున ఏటా 60రోజులపాటు 120 టీఎంసీలు ఎత్తిపోసేందుకు మోటార్లను సిద్ధం
- ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా , చైనా, యురోపియన్ దేశాల్లో లేనివిధంగా అతి భారీ బాహుబలి మోటార్లను బిగించారు.
- 145మెగావాట్ల హార్స్ పవర్ పంపుల బిగింపు..
- అతి భారీ ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్‌ఈఎల్ ఈ మోటార్లను తయారు చేసింది.

# వారం - వర్జ్యం

**14-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య పూర్తి; పుబ్బ తె.4.54
వర్జ్యం ఉ.10.58-12.46
దుర్ముహూర్తం ఉ.10.00-10.49
మరల మ.2.54-3.43
శుభ సమయం: లేదు
రాహుకాలం: మ.1.30-3.00 వరకు

# వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులకు మీ వంతు సహకారం అందిస్తారు. బాకీలు తీరుస్తారు. రాజకీయ సమీకరణలు చేస్తారు.

**వృషభం:** గృహ నిర్మాణ సంబంధమైన విషయాలు వేగం పుంజుకుంటాయి. వ్యక్తిగత పురోభివృద్ధికి ప్రాముఖ్యమిస్తారు.

**మిథునం:** మిత్రులతో కలిసి వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగ స్వామ్య వ్యాపారులకు ప్రతికూలం.

**కర్కాటకం:** క్రీడల పట్ల ఆసక్తి కలిగి వుంటారు. పలుకుబడిని ఉపయోగించి పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** గోప్యంగా వ్యవహరిస్తారు. కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యం ఇస్తారు.

**కన్య:** రోజువారి వాయిదాలు చెల్లించడం కష్టమవుతుంది. నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు.

**తుల:** లీజులు, లైసెన్సులను పొడిగించు కోవడానికి ప్రయత్నాలు చేస్తారు. సహోదర వర్గంతో విభేదాలు.

**వృశ్చికం:** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరు సంపాదిస్తారు. ఆర్థిక విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల్లోనివారి క్షేమ సమాచారం తెలుస్తుంది. ఉమ్మడి కొనుగోళ్లను సాగిస్తారు.

**మకరం:** విలాసవంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారం ప్రారంభం చేస్తారు.

**కుంభం:** దేవాలయం సందర్శిస్తారు. ఆదాయ,వ్యయాలు సరిసమానంగా ఉంటాయి.

**మీనం:** సాహిత్య కళా రంగాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. ఆర్థిక పురోగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అవకతవకలు

≫ నుంచి అర్హుల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. అదే సమయంలో పట్టణ ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీల్లో పూర్తి స్థాయిలో ఓట్లు నమోదు చేయడం లేదని నిందించారు. 43 అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 77 లక్షల మంది అటు సొంతూళ్లలో ఓటు లేకుండా,ఇటు ఉన్న చోట ఓటు నమోదు కాకుండా... మొత్తంగా ఓటు హక్కే లేకుండా మిగిలిపోయారని శశిధర్‌రెడ్డి వెల్లడించారు.

# గణేశ ఉత్సవాలకు ముస్తాబవుతున్న హైదరాబాద్

### ట్యాంక్‌బండ్ సహా నిమజ్జనం అయ్యే చెరువుల వద్ద ఏర్పాట్లు ముమ్మరం

### మట్టి విగ్రహాలకు పెరిగిన డిమాండ్





**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహా నగరానికి గణేష్ ఉత్సవాల శోభ సంతరించుకుంది. ఇప్పటికే గణేష్ విగ్రహాల తయారీ పేరొందిన ధూల్‌పేట్‌లో విగ్రహాలు కొనుగోలుదారులతో సందడిగా వుండగా మరోవైపు విగ్రహాలను ప్రతిష్టించేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన నిర్వాహకులు పోలీసుల అనుమతులు పొందుతూ మండపాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇంకోవైపు గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం నగరంలోని ట్యాంక్‌బండ్ సహా జంట నగరాలు, శివార్లలోని చెరువులు, కుంటల వద్ద పోలీసు, పౌర విభాగాలు ఏర్పాట్లు చేయసాగాయి. గణేష్ వేడుకలు మొదలవడానికి ఇంకా మూడు రోజులే వుండడంతో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను మొదలు పెట్టారు. మరోవైపు మట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ బాగా పెరిగింది. విపణిలు మొదలుకుని సామాన్యుల వరకు అందరు మట్టి విగ్రహాలను ప్రతి ష్ఠించేందుకు మక్కువ చూపసాగారు. భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల నిర్వాహకులు విగ్రహాల ప్రతిష్టకు ముహుర్తాలు ఖరారు చేసుకోసాగారు. ఈ నెల 18వ తేదీన గణేష్ ఉత్సవాలు మొదలవనుండడం తెలిసిందే. 18వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విగ్రహాల ప్రతిష్ఠ జరిగే వీలుంది. హై దరాబాద్‌కు తలమానికంగా వున్న ఖైరతాబాద్ వినాయకుడు ఇప్పటికే సిద్ధమవగా 18వ నాటికి ఈ విగ్రహం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుని పూజలకు సిద్ధమవనున్నాడు, ఖైరతాబాద్ వినాయకుడితో పాటు బాలాపూర్ గణేషుడు సైతం పూజలందుకోవడానికి రెడీ అవుతున్నాడు. మొత్తం మీద ఎ త్తైన విగ్రహాలు జంట నగరాలు, శివార్లలో 15 వేల నుంచి 20 వేల వరకు వుండే వీలుంది. తక్కువ ఎత్తులో వున్న విగ్రహాలు మరో 25 వేల వరకు వుండే వీలుంది. దీంతో పాటు చిన్నసైజు విగ్రహాలు, ఇంట్లో ప్రతిష్ఠించే చిన్న విగ్రహాలు మరో 50 వేల వరకు వుండే వీలుంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వినాయక విగ్రహాల ధరలు బాగా పెరిగాయి. విగ్రహాల తయారీకి కావాల్సిన ముడి సరుకుల ధరలు పెరగడం వల్లే విగ్రహాల ధ రలు పెంచాల్సి వచ్చిందని తయారీదారులు అంటున్నారు. 20 అడుగుల నుంచి 25 అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాల ధరలు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు వుండడం గమనార్హం.

**ట్యాంక్‌బండ్ సహా చెరువుల వద్ద మౌలిక వసతులపై దృష్టి సారించిన అధికారులు:** ఇదిలావుండగా గణేష్ ఉత్సవాలు సోమవారం నాడు మొదలవనుండగా బుధవారం నుంచి నిమజ్జనం మొదలుకానుండడంతో ట్యాంక్‌బండ్ సహా వినాయక విగ్రహా లు నిమజ్జనం జరిగే అన్ని చెరువులు కుంటల వద్ద పోలీసు, పౌర అధికారులు ఏర్పాట్లు చేయసాగారు. ట్యాంక్‌బండ్ వద్ద ఇప్పటికే లైట్లతో పాటు క్రేన్ల ఏర్పాటుకు సి ద్ధం చేశారు. సిసి కెమెరాలను భారీగా అమర్చారు. హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో కేవలం సంజీవయ్య పార్కు మార్గం, ఎన్టీఆర్ ఘాట్ మార్గంలో మాత్రమే విగ్రహాల ని మజ్జనం కోసం క్రేన్లు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్లుగా సమాచారం. ఒకవేళ చివరి నిమిషంలో సర్కారు హైకోర్టును ఒప్పిస్తే ట్యాంక్‌బండ్‌పైనా క్రేన్ల ను ఏర్పాటు చేసేందుకు నీటి పారుదల శాఖ రెడీ అవుతోంది. శివార్లలోని చెరువులు, కుంటల వద్ద కూడా ఇదే తరహాలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు పోలీసు శాఖ బందోబస్తును ముమ్మరం చేసింది. నిమజ్జనం నాటికి 20 వేల మందికి పైగా పోలీసులు పహారా కాయనున్నారు. శివా ర్లలో మరో 15 వేల మంది పహారాకాయనున్నారు.

## ఆర్టీసీలో క్యాష్ లెస్ సేవలు

### ప్రయోగాత్మకంగా బండ్లగూడ డిపో

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** టీఎస్ ఆర్టీసీ బస్‌లో టికెట్ తీసుకునే సమయంలో చిల్లర సమస్యకు చెక్ పెట్టడంతో పాటు, క్యాష్ లెస్ (నగదు రహిత) లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. సిటీ సర్వీసులు, పల్లె వెలుగు బస్సులతో సహా ఆర్టీసీలోని అన్ని సర్వీసుల్లోనూ డిజిటల్ పేమెంట్లకు అవకాశం కల్పించనుంది. ఇందుకూగాను ఐ టిమ్స్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానుంది. దీంతో బ్యాంకుల డెబిట్, క్రెడిట్ కార్డులే కాకుండా గూగుల్ పే, ఫోన్ పే వంటి వాటితో సహా టికెట్ చార్జీలను చెల్లించే అవకాశాలు కల్పించనుంది. ఆర్టీసీలో రాష్ట్ర వ్యాప్తంగా 8,300 బస్సులు ఉండగా, వీటన్నింటిలోనూ దశల వారీగా డిజిటల్ పేమెంట్‌విధానాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. దీనికి సంబం ధించి ప్రయోగాత్మకంగా హైదరాబాద్ పరిధిలోని బండ్లగూడ డిపోను అధికా రులుఎంపిక చేశారు. ఈ డిపోలో ఆర్డినరీ, మెట్రోతో సహా మొత్తం 145 బస్సుల్లో ఐటిమ్స్‌ద్వారా డిజిటల్‌పేమెంట్ విధానాన్ని అమలు చేయనున్నారు.

## థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు రెండు అవార్డులు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ ఎన్టీపీసీకి రెండు అవార్డులు లభించాయి. హై బిజినెస్ అవార్డ్స్-2023లో బెస్ట్ ఎంప్లాయి ఎంగేజ్‌మెంట్ మరియు వర్క్‌ప్లేస్ కల్చర్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆఫ్ ది ఇయర్ అవార్డులను గెలుచుకుంది. ఎన్టీపీసీ తరపున జనరల్ మేనేజర్ పాణిగ్రహి, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ ప్రియాంక భూయా ఈ అవార్డులను అందుకున్నారు.



విప్రో చౌరస్తావద్ద చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఐటీ ఉద్యోగుల నిరసన

# సాగర్ ఆయకట్టు కింద క్రాప్ హాలిడే

### డెడ్ స్టోరేజ్‌తో స్థానికంగా రైతుల నిర్ణయం

### పడావుగా 4.10 లక్షల ఎకరాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దాని ప్రభావం సాగుపై పడింది. ప్రధానంగా కృష్ణా నదికి వరదలు రాకపోవడంతో తెలంగాణలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగుకు తీవ్ర అవాంతరాలు ఏర్పడ్డాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో దాని పరిధిలోని ఆయకట్టు రైతులు పంట పండించకుండా క్రాప్ హాలిడేను ప్రకటించారు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ కింద నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని సుమారు 10.40 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించాల్సి ఉంది. అయితే కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎగువ నుండి వరద నీరు సైతం రాకపోవడంతో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. కాగా ఎనిమిది సంవత్సరాలుగా ప్రతీ సీజనులో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని పంటల భూములకు రెండు పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. గత సంవత్సరం జూలై 28వ తేదీన ఎడమ కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది అగస్టు, సెప్టెంబరు నెలల్లో తుపానులు, వాయుగుండాల ప్రభావంతో సాగర్‌లోకి నీరు చేరితే మొదటి జోన్ కైనా సాగు నీటిని విడుదల చేయవచ్చని అధికారులు భావించారు. కానీ ఎగువ ప్రాంతాల నుండి చుక్క నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి చేర లేదు. దీంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిలాల్లల్లో దాదాపు 4.10 లక్షల ఎకరాలు పడావు పడ్డాయి. ఇందులో నల్లగొండ, సూర్యాపేట్ జిల్లాల్లో 2.10 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో మరో 2 లక్షల ఎకరాల భూముల్లో ఏ పంటలూ సాగు కాలేదు. అగస్టు మొదటి వారం నుండే సాగర్ ఆయకట్టులో డేంజర్ బెల్స్ మోగడం ప్రారంభమయ్యాయి. అగస్టు నెల నాటికి 6.62 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేదు. అప్పటికే వరి నారు మళ్లు వేసిన రైతులు సాగర్ నుండి నీటి విడుదల కోసం పడిగాపులు కాశారు. అయితే కృష్ణా బేసిన్‌లో వానలు పడకపోవడం, శ్రీశైలం రిజర్వాయర్ నుండి వరద నీరు రాకపోవడంతో సాగర్‌లో అనుకున్న స్థాయిలో నీరు చేర లేదు. దీంతో రైతులు క్రాప్ హాలిడ్‌ను ప్రకటించారు.

## పంటలకు మద్దతు ధర ఖరారు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఖరీఫ్ సీజనుకు సంబంధించి పంట ఉత్పత్తుల మద్దతు ధరలను ప్రభుత్వం ప్రకటించింది. పత్తికి ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 7,020 రూపాయలు, బీ గ్రేడ్‌కు 6,620 రూపాయలు, వరికి ఏ గ్రేడ్‌కు క్వింటాలుకు 2,203 రూపాయలు, సాధారణ రకానికి 2,183 రూపా యలు, జొన్నలకు 3,180 రూపా యలు, సజ్జలకు 2,500 రూపా యలు, రాగికి 3,846 రూపా యలు, మొక్కజొన్నకు 2,090 రూపాయలు, కందులకు 7,000 రూపాయలు, పెసర్లకు 8,558 రూపా యలు, మినుములకు 6,950 రూపాయలు, వేరుశెనగకు 6,377 రూపాయలు, సోయాబీన్‌కు 4,600 రూపాయలు, నువ్వులకు 8,635 రూపాయలు, పొద్దుతిరుగు డుకు క్వింటాలుకు 6,760 రూపా యలుగా నిర్ణయించింది.

## మైనార్టీలకు రెండో దశ రుణ పథకానికి సన్నాహాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మైనార్టీలకు పూర్తి సబ్సిడీ రుణాల పథకం రెండో దశను ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మైనార్టీ సబ్సిడీ పథకం మొదటి దశ విజయవంతంగా పూర్తి చేయడంతో రెండో దశకు మార్గం సుగమం అయింది. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 14,300 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందచేసేందుకు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో దశకు ఇప్పటికే 153 కోట్ల రూపాయలను కేటాయిం చాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుండి మైనార్టీ వర్గాలకు చెందిన సుమారు 120 మంది అర్హులకు ఈ పథకాన్ని అమలు చేస్తోంది. కాగా మొదటి దశలో ఈ పథకానికి 100 కోట్ల రూపాయలను విడుదల చేయగా, అగస్టు 19వ తేదీన 10 వేల మంది మైనార్టీ లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్షల రూపాయలను పంపిణీ చేసింది.

## చంద్రబాబు అరెస్ట్‌పై ఐటీ ఉద్యోగుల ఆగ్రహం

**శేరిలింగంపల్లి,సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా నగరంలోని ఐటీ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విప్రో సర్కిల్ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. ఐయామ్ విత్ సీబీఎన్ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించటంతో ఉద్రిక్తత నెలకుంది. ఆందోళనకు దిగిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను పోలీసులు చెదరగొట్టేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఐటీ ఉద్యోగులు వెనక్కు తగ్గలేదు. దీంతో విప్రో చౌరస్తా వద్ద ఉద్రిక్తత వాతావారణం కనిపించింది.

**సైకో పోవాలి. సైకిల్ రావాలంటూ ఐటీ ఉద్యోగుల నినాదం:** సుదీర్ఘకాలంగా ఉమ్మడిరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసి ఎన్నో ఐటీ సంస్కరణలకు రూపక ల్పన చేసిన చంద్రబాబుపై అవినీతి మరకలు అంటిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఐటీ ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్ట్‌చేసి జైల్లో పెట్టారని, ఆయనపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలనిడిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కక్షసాధించేందుకు బాబును జైల్లో పెట్టారని, చంద్రబాబు వల్లనే ఐటీ ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. తమ జీవితాలలో వెలుగు నింపిన చంద్రబాబుకుఅండగా నిలబడ తామని, సైకో పోవాలి, సైకిల్ రావాలంటూ వారు నినాదాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏపిలో టీడీపీ విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ఖాయమని, జగన్ నియంతృత్వ పోకడలకు ప్రజలే తగు గుణపాఠం చెప్పేందుకు సిద్దమవుతున్నారని ఐటీ ఉద్యోగులు హెచ్చరించారు.

# సోనియాగాంధీ సభతోనే కెసిఆర్ ప్రభుత్వం పతనం

### మంత్రి కెటిఆర్ ఓ బచ్చగాడు , జగదీష్‌రెడ్డి పవర్‌లేని మంత్రి

### మీడియాతో భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** ఈనెల 17న కొంగర కలాన్‌లోజరిగే సోనియా గాంధీ సభతోనే కెసిఆర్ ప్రభుత్వం పతనం ఖాయమని మాజీ మంత్రి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 70 నుండి 80 అసెంబ్లీ సీట్లు గెలిచి అధికారం చేపట్టబోతున్నామని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెటిఆర్ ఓ బచ్చాగాడు అని దుయ్యబట్టారు. ఆయన ఐటి మంత్రి కాదు, ఓ విదేశాంగ మంత్రిగా వ్యవహారిస్తున్నాడని పేర్కొన్నారు. నెలకు 15రోజులు విదేశాలలో ఉండే కెటిఆర్‌కు తెలంగాణ ప్రజల అవసరం ఏమి తెలుస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ఉద్యమంలో కాంగ్రెస్ పాత్ర లేదంటావా కెటిఆర్ అనిఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ దయ వల్లనే తెలంగాణ ఏర్పడిందన్నారు. బానిసత్వ పార్టీ బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. తండ్రి కొడుకులకు సఖ్యత లేదు ఇక ప్రభుత్వంలోకి ఎలా వస్తారని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం ఎందుకు పూర్తి చేయడం లేదని కోమటిరెడ్డి ప్రశ్నించారు. మం త్రి జగదీష్‌రెడ్డి పవర్‌లేని ఓ పవర్ మంత్రి అతని గురించి మాట్లాడే అవసరం లేదన్నారు. ఉమ్మడి నల్లగొండ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు లేవని తెలిపారు. రేపటి నుండి నల్లగొండలో ప్రచారం మొదలు పెడుతున్న గతంలో కంటే ఎక్కువ ఓట్ల మెజార్టీతోఉమ్మడి రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నల్లగొండ గెలుస్తుందని తెలిపారు. సూర్యపేట ఒట్టె జానయపై పెట్టిన అక్రమ కేసులు మంత్రి జగదీష్‌రెడ్డికి జానయ్యతల్లి పెట్టి చురకలు అని చెప్పారు. ఒట్టె జానయ్య కాదు ఉట్టి జానయ్య కాదు గట్టి జానయ్య, జగదీష్‌రెడ్డికి సినిమా చూపిస్తాడని అన్నారు. 17న జరిగేసోనియా గాంధీ విజయభేరి సభకు భారీగా జన సమీకరణ చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలలో స్థానిక లీడర్లకు కమీషన్ల పై హైకోర్టుకు వెళతానని తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి

### తెలంగాణ రైతు ఐక్యవేదిక డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణలో యూరి యా కొరత లేకుండా చూడాలని రైతు ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వేదిక అధ్యక్షులు ఎస్ నర్సారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ చేయడంలో వ్యవసాయ అధికారులు విఫలమయ్యారన్నారు. వ్యాపారులు యూరియాను బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారని చెప్పారు. గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఉచితంగా ఎరువులను పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం సరికాదని తెలిపారు.

## భక్తుల భద్రతే ధ్యేయంగా బ్రహ్మోత్సవ విధులు

### తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి

**తిరుమల,సెప్టెంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి మొదలు కానున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో పోలీసు విధుల్లో భాగస్వాముల వుతున్న అధికారులు, సిబ్బంది భక్తుల భద్రతే ధ్యేయంగా పనిచేయాలని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహ కిశోర్ తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు ఉదయం,రాత్రి జరిగే స్వామివారి వాహన సేవల వీక్షణకు విచ్చేసే లక్షలాదిమంది భక్తులతో సిబ్బంది మర్యాదగా, హుందాతనంగా ప్రవర్తించా లన్నారు. భక్తుల రక్షణలో భాగంగా అన్నిశాఖల అదికారులతో సమన్వయంగా పనిచేస్తూ వెంకన్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అన్ని ప్రాంతాల్లో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించా లన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల భద్రతలో భాగంగా పార్కింగ్ ప్రాంతాలు, వసతి గృహ సముదాయాలు, తిరుమలలో క్యూలైన్లు, గ్యాలరీలు,ప్రవేశ నిష్క్రమణ గేట్లను ఆయన పర్య టించి తనిఖీలు చేశారు. 18వతేదీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సిసిటివి కమాండ్ కంట్రోల్ రూమ్‌లోకూడా విధులు నిర్వహించే సిబ్బంది 24గంటలూ జాగరూకతతో వ్యవహ రించాలన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### నేటి నుండి మూడు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం రాగల 12 గంటల్లో బలపడనుందని వాతావరణ శాఖ ప్రకటించింది. దక్షిణ ఒడిశా మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. మరికొన్ని జిల్లాలకు ఒక మోస్తరు వర్ష సూచన చేసింది. తెలంగాణలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వెల్లడించింది. ఈ మూడు రజుల రాష్ట్రంలోని చాలా చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. అలాగే హైదరా బాద్ నగరంలో అయితే ఈ నెల 14, 15 తేదీల్లో భారీ వర్షాలు పడతాయని తెలియచేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే రాష్ట్రంలోని తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియచేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిజామాబాద్, మం చిర్యాల, జగిత్యాల, సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని హెచ్చరికలు జారీ చేసింది.

# పెరిగిన పప్పుల ధర

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** న్న మొన్నటి వరకూ ఆకాశాన్నంటిన టమాటా, ఇతరత్రా కూరగాయల ధరల తగ్గుముఖం పట్టాయి. ఇప్పుడు పప్పుల ధరల వంతు వచ్చింది. ఇటీవల పప్పుల ధర పెరిగింది. గత ఏడాది కాలంలో దీని ధర 45 శాతం పెరిగింది. పండుగల సమయం కావడంతో రానున్న రోజుల్లో పప్పుల ధర మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పావురం బఠానీతో పాటు, శనగ పప్పు, పెసర పప్పు, కంది పప్పు తదితర పప్పుల ధరల్లో పెరుగుదల చోటు చేసుకుంది. ప్రస్తుతం కంది పప్పు కిలో 167 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. అయితే గత ఏడాది క్రితం దీని ధర 115 రూపాయలుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే దీని రేటు 52 రూపాయలు పెరిగింది. అంటే ఒక సంవత్సరంలో 18 శాతం మేర ధరలో పెరుగుదల చోటు చేసుకుంది. అలాగే కిలో శనగ పప్పు ధర 85 రూపాయలుగా ఉంది. పెసర పప్పు కూడా ఒక సంవత్సరంలో 18 శాతం పెరిగింది. ప్రస్తుతం కిలో వెన్నెల పప్పు ధర 118 రూపాయలుగా ఉంది. మరోపక్క పప్పుల సాగు తగ్గింది. గత ఏడాదితో పోలిస్తే పప్పుల విస్తీర్ణంలో తగ్గుదల నమోదైంది. అంతేకాకుండా సగటు వర్షపాతం కంటే చాలా తక్కువగా రికార్డయింది. ఇటువంటి ప్రతికూల పరిస్థితుల్లో పప్పు ధాన్యాల సాగు తగ్గిపోయింది.

ఈ ఖరీఫ్ సీజనులో ఇప్పటి వరకూ 119.91 లక్షల హెక్టార్లలో మాత్రమే పప్పు ధాన్యాలు సాగయ్యాయ. గత ఏడాది ఇదే సమయానికి 131,17 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు జరిగింది. ఈ లెక్కన ఈ ఏడాది 11.26 లక్షల హెక్టార్లలో పప్పు ధాన్యాల సాగు తగ్గింది.

## తిరుప్పావై ప్రవచన కర్తలనుండి అంగీకారపత్రాలకు ఆహ్వానం

**తిరుమల, సెప్టెంబరు 13 ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో డిసెంబర్ 17నుండి 2024 జనవరి 14వరకు తిరుప్పావై ఉపన్యాసాలు చేసేందుకు సమర్థులైన శ్రీవైష్ణవసిద్ధాంతం తెలిసిన పండితులు నుండి అంగీకారపత్రాలు టిటిడి ఆహ్వానిస్తోంది. 2023 డిసెంబర్ 17నుండి 2024 జనవరి 14వరకు దేశం లోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహిం చాల్సి వుంటుంది. ఆసక్తి అర్హత వున్న శ్రీవైష్ణవసిద్ధాంతం పండితులు తమ దరఖా స్తులు, అంగీకారపత్రాలను టిటిడి ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని సంప్రదించాల్సి ఉంటుంది.

## 15న టిఎస్ టెట్ పరీక్ష

### నేడు,రేపు పరీక్షా కేంద్రాలున్న పాఠశాలలకు సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్13:** టిఎస్ టెట్ హాల్ టికెట్లు ఈ నెల 15న జరుగ నున్నది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న పరీక్షా కోసం విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈనెల 15న టెట్ పరీక్ష జరుగ నుంది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 పరీక్ష జరుగనున్నది. అయితే, పరీక్షా కేంద్రాలను పలు పాఠశాలలో ఆయా పాఠశాలకు ప్రభుత్వం సెలవులు ఇచ్చింది. ఈనెల 14న హాఫ్ డే ఇవ్వగా పరీక్షా రోజైన 15న సెలవులు ప్రకటిస్తూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా టిఎస్ టెట్-2023 నోటిఫికేషన్ ఈ ఏడాది ఆగస్టు 1న విడుదలైంది. ఆగస్టు 2 నుంచి 16వరకు దరఖాస్తులు స్వీకరించగా 2,83,620 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత పూర్తి వివరాలను సరిచూసుకోవాలి. పేరులో స్వల్పఅక్షర దోషాలు,తండ్రి పేరు, తల్లిపేరు,పుట్టిన తేదీ, జెండర్, డిసేబిలిటీ తదితర వివరాలు సరిగా లేకుంటే పరీక్ష హాలులో నామినల్ రోల్ కమ్ ఫోటో ఐడెంటిటీలో సవరించుకోవాలని అధికారులు సూచించారు.హాల్‌టికెట్‌పై ఫోటో,సంతకం సరిగ్గా లేకపోతే అభ్య ర్థుల తాజా ఫోటోను అతికించి గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించుకొని, అధార్‌కార్డు,ఇతర ఐడీతో సంబంధిత జిల్లా డీఈవోను సంప్రదించాలని పేర్కొన్నారు.

# మూడో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

### వెట్టిచాకిరీతో మహిళా శ్రమ దోపిడీ చేస్తున్నారన్న యూనియన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో బాలింతలు, గర్భిణిలు, చిన్న పిల్లలకు సరఫరా చేసే పౌష్టికాహార పంపిణీ తదితర కార్యక్రమాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వివిధ ప్రాంతాలో జరిగిన ఆందోళనాకార్యక్రమాల్లో పాల్గొన్న అంగన్వాడీ వర్కర్ల యూనియన్ల నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు ఉన్నారని, తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గత 48 ఏళ్లుగా ఐసీడీఎస్‌లో గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ మహిళా శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వేతనాలు పెంచాలని, పని భారం తగ్గించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షల రూపాయలు, ఆయాలకు 5 లక్షల రూపాయలు, బీఎల్ఓ డ్యూటీల రద్దు, పెన్షన్ సౌకర్యం, ప్రమాద బీమా, హెల్త్ కార్డులు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.


## వివేకా హత్య కేసు... ఉదయ్‌కుమార్ రెడ్డికి ఎస్కార్టు బెయిల్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితు డుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న గజ్జల ఉద య్ కుమార్ రెడ్డికి నాంపల్లి సిబిఐ కోర్టు ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఎస్కార్టు బెయిల్ మంజూరు చేసింది. ముగ్గురు సాయుధ కానిస్టేబుళ్లతో కూడిన భద్రత మధ్య ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ సిబిఐ కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఎస్కార్టుకు అయ్యే రాకపోకల ఖర్చులను ఉదయ్ కుమార్ రెడ్డి భరించాలని న్యాయస్థానం ఆదేశించింది. గర్భవతిగా వున్న భార్యను చూసేందుకుగానూ న్యాయస్థానం ఉదయ్‌కుమార్ రెడ్డికి ఈ బెయిల్ మంజూరు చేసింది.

### విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి

## విద్యుత్‌ఘాతంతో భార్యభర్తలు మృతి

**వలిగొండ, ప్రభాతవార్త:** వ్యవసాయ పొలంలో గడ్డికోసే మిషన్‌తో గడ్డి కొస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై భార్యభర్తలు ఇద్దరు మృతిచెం దిన సంఘటన బుధవారం సాయంత్రం మండలంలోని నాగారం గ్రామంలో చోటుచేసు కుంది. ఈ మేరకు గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. బండ అంజయ్య (52), బంగ జంగమ్మ (45) భార్యభర్తలు గ్రామంలోని వక్‌బోర్డుకు చెందిన 12 ఎకరాల భూమిని కౌలుకు వరి సాగు చేస్తున్నారు. వరా పొంటి గట్టి కోయడానికి నూతనంగా వచ్చిన గడ్డి కోసే యంత్రంతో గడ్డి కోస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడిక్కడే ఇద్దరు మృతిచెం దారు. పొలంలో నుండి వెళ్ళిన మెయిన్‌లైన్ వైర్ తెగి పొలంలో పడిపోగా అది గమనించని భార్యభర్తలు ప్రమాదానికి గురయ్యారు. గ్రామస్తులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, క్షేత్ర స్థాయి పరిశీలన లేకపోవడమే దీనికి ప్రధానకర మని, వారిని నమ్ముకున్న కుటుంబం రోడ్డున పడిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికా రులు మృతుల కుటుం బాలను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. సమా చారం తెలుసు కున్న స్థానిక ఎస్సై పెంద్యాల ప్రభాకర్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రామ న్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



అంజయ్య జంగమ్మ(ఫైల్)

## క్వారీలో బాంబ్ బ్లాస్టింగ్‌తో వ్యక్తి మృతి



అమీర్‌పాషా(ఫైల్)

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** క్వారీలో బాంబ్ పేలి వ్యక్తి మృతిచెందిన సంఘటన కేసముద్రం పరిధిలోని మిడ్వేస్ట్ క్వారీలో బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని అర్పనపల్లి గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామా నికిచెందిన అమీర్‌పాషా మీడ్‌వెస్ట్ క్వారీలో రాత్రి డ్యూటిలో ఉండగా బుధవారం తెల్లవారుజామున బాంబ్ బ్లాస్టింగ్ కావడంతో అమీర్‌పాషా అక్కడికక్కడే మృతిచెందా డన్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు మృతదేహాన్ని తరలించారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన పాష కుటుంబాన్ని ఆదుకుంటామని క్వారీ యాజమాన్యం తెలిపారు. ఇదిలా ఉండగా క్వారీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన అమీర్‌పాషా కుమారుడు షేక్ జానీపాషా ఫిర్యాదు మేరకు క్వారీ సూపర్‌వైజర్ కోటపల్లి విజయభాస్కర్, క్వారీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోగిల తిరుపతి తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
ప్రకటన
పురపాలక సంఘ కార్యాలయము: కొత్తకోట, వనపర్తి జిల్లా

లేఖ నెం.ఎ/18/2023 షాపులు లీజు ఇచ్చుటకు బహిరంగ వేలము ప్రకటన తేదీ:13.09.2023

తేదీ:20.09.2023, ఉ.11.00గం.లకు కొత్తకోట పురపాలక కార్యాలయములో బహిరంగ వేలము వేయబడును. ఆసక్తిగలవారు ":SBI, Union Bank (Andhra Bank)" కొత్తకోట యందు చెల్లునట్లు క్రింద కనపర్చిన ప్రకారం డి.డి. రూపంలో "Commissioner, Kothakota Municipality" గారి పేరున జమచేసి, డి.డి.తో పాటు తేదీ: 13.09.2023 నుండి 19.09.2023 వరకు సా.5.00గం.ల వరకు వేలం నిబంధనల ప్రకారం రూ.500=00 తిరిగిరాని రుసుము చెల్లించి, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆధార్/ఓటర్ ఐ.డి. సమర్పించి దరఖాస్తు పొందవలయును. క్ర.సం.,గుత్తా వివరములు, డిపాజిట్ రూ.లు: 1) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షాపు నంబర్:3. 5000=00. 2) లైబ్రరి ముందు గల షాపు: 1. 5000=00. గమనిక: బహిరంగ వేలములో షాపు పొందిన వారు అట్టి షాపు కిరాయి 6 నెలలు అడ్వాన్సుగా ఐదు రోజులలో చెల్లించవలెను. అదే విధంగా Lease Deed రిజిస్ట్రేషన్ శాఖ వారి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించవలెను. పురపాలక చట్టం షరతులను ఉల్లంఘించిన యెడల వేలం రద్దు చేయుటకుగానీ, తిరస్కరించుటకుగానీ, చైర్‌పర్సన్/కమిషనర్, పురపాలక సంఘం కొత్తకోట గారికి పూర్తి అధికారం కలదు.

DIPR.No.6564-PP/CL/Advt/1/2023-24 తేదీ: 13.09.2023 సం/- కమిషనర్, కొత్తకోట మునిసిపాలిటీ.



తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం: కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా.
'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

టెండర్ ప్రకటన నం.E1/W-03/15th FCG & GF/2023-24/003 తేదీ:13.09.2023

కల్వకుర్తి మునిసిపాలిటీ (03) వనులకు 'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌పై టెండర్ పిలువబడుతున్నది. అంచనా విలువ: రూ.8.00 లక్షలు. పనిపేరు: 15వ ఆర్థిక కమిషన్ గ్రాంట్స్ క్రింద పై మునిసిపాలిటీలో 16వ వార్డు వద్ద సి.సి.రోడ్, మరియు భూగర్భ వరద నీటి పైప్‌లైన్‌ల నిర్మాణం మరియు 02 వార్డ్ వద్ద వరదనీటి కాలువ నిర్మాణం. అంచనా విలువ: రూ.17.00 లక్షలు. పనిపేరు: కల్వకుర్తి మునిసిపాలిటీలో 2023-24 సాధారణ నిధులతో నాగర్‌కర్నూల్ రోడ్ జంక్షన్, మహబూబ్‌నగర్ జంక్షన్ మరియు హైదరాబాద్ రోడ్ జంక్షన్‌లలో ట్రాఫిక్ సిగ్నల్స్ సరఫరా మరియు స్థాపన. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ, సమయం: 13.09.2023 మ.3.00గం. బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 13.09.2023 సా.04.30గం. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ i.e. "www.eprocurement.gov.in" వద్ద చూడవచ్చును. బిడ్స్ ఆహ్వానించు అధికారి, కమిషనర్, కల్వకుర్తి మునిసిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం,సెల్ నం.9110540243, 7995209826.

సం/-.కమిషనర్, కల్వకుర్తి మునిసిపాలిటీ.

DIPR.No.6561-PP/CL/Advt/1/2023-24 తేదీ: 13.9.2023

వార్త

అతి విశాలమైన హృదయం
అతి త్వరగా ముక్కలవుతుంది.

-లాండన్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలా వున్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగం కానీ సమర్థవంతంగా వ్యవహరించలేక పోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. మరెన్నో నిఘా వ్యవస్థలు ఉన్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండు కాదు వేలాది టన్నుల మాదక ద్రవ్యాలు తరలివస్తున్నాయి. అప్పుడప్పుడు ఈ మత్తు పదార్థాలు పట్టుబడుతున్నా, కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతున్న దాంట్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పట్టుబడినవాళ్లే శిక్షలు అనుభవించి తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారంలో మునిగి తేలుతున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, అటు పంజాబ్ తదితర ఉత్తరాది రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు పట్టుబడుతున్న కేసులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు అక్కడి నుండి పంజాబ్, తదితర ప్రాంతాలకు గంజాయిని తరలించే ముఠా పట్టుబడినట్లు సైబరాబాద్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. అరకులోయకు చెందిన గంజాయి వ్యాపారుల నుండి కొనుగోలు చేసి మహారాష్ట్రలోని సోలాపూర్‌కు సరఫరా చేసే ఈ ముఠాతోపాటు ఒక తుపాకిని, పద్నాలుగు తూటాలు, రెండు మ్యాగజిన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా తనిఖీలు చేస్తూ ఆపినప్పుడు తుపాకులతో బెదిరిస్తూ పారిపోయే వారు. దాదాపు మూడు కోట్ల రూపాయల విలువైన గంజాయి ప్యాకెట్లను ఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక చెన్నై, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, తదితర నగరాల విమానాశ్రయంలో పట్టుబడుతున్న హెరాయిన్ విలువ కోట్లల్లో ఉంటుందని అంచనా. కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం గతంలో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంచనా. ఈ పట్టుబడుతున్నవన్నీ ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవికావు. విమానాశ్రయాల్లో కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొంటున్నారు. గంజాయి సాగు కూడా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరుగుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి గంజాయిపంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో యథావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూములను సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే సూత్రధారులు అదృశ్యమైపోతున్నా రు. కేవలం ఆ ప్రాంతంలో అమాయక రైతుకూలీలు ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాన్ని యథావిధిగా కొనసాగించుకుంటున్నారు. మాదక ద్రవ్యాలు అఫ్ఘానిస్థాన్ నుంచి ఆఫ్రికామీదుగా భారత్‌కు చేరుకొని వివిధ మార్గాల ద్వారా దేశంలోని దాదాపు అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. ఈ సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్, పోలీసు తదితర విభాగాల మధ్య సరైన సమ న్వయం లేకపోవడం కూడా ఈ మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకింద నీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూ పోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. గతంలో ఎన్నో సార్లు కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. ఇందులో కొందరి పెద్దల పేర్లు కూడా బయటకు వచ్చాయి. విచారణలు జరిపారు. కేసులు పెట్టారు. ఆ తర్వాత ఆ కేసులు ఏమైనాయి? ఎందరికి శిక్షపడింది? తదితర ప్రశ్నలకు జవాబులు దొరకవు. చాలా కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేయాల్సిన అధికార గణం ఆశించిన స్థాయిలో సమర్థవంతంగా దర్యాప్తులు చేయలేకపోతున్నారనే వాదనను తోసిపుచ్చలేం. అందుకే మత్తుపదార్థాలు అమ్ముతూ పట్టుబడి జైళ్లకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగు తున్నారు. చట్టాలన్నా, పోలీసులన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీ మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ జాడ్యం రానురాను పెరిగిపోతున్నది. మాదక ద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను పట్టుకోవాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

మతం మానవుని కోసమే కానీ,
మానవుడు మతం కోసం కాదు.



అంబేద్కర్

మనిషి మనసులో ఉత్సాహం
అణగారితే, ప్రపంచంలో దాన్ని
మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్వెల్

## ప్రజావాక్కు



### కాటేస్తున్న కాలుష్యం

దేశంలో పెరుగుతున్న కాలుష్యంతో జీవనవిధానం గతి తప్పుతోంది. భూమి, నీరు, గాలిఇలా అన్నీ కలుషితమైపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ప్రమాదకరమని తెలిసినా ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగావాడి పడేస్తున్నారు. ఏ నగరంలో చూసినా ఏయాత్రాస్థలంలో చూసినా ప్లాస్టిక్ దుర్గంధం పెచ్చరిల్లుతోంది. దీంతో మనం తినే ఆహారం, తాగేనీరు, పీల్చేగాలి అన్నీకలుషితం అవుతున్నాయి. దీనికితోడు నగరాలలో పరిశ్రమలు విడిచి పెడుతున్న పొగ జీవరాసులకు సెగగా మారింది. ప్లాస్టిక్‌లేని రోజుల్లో మన జీవన విధానం ఎలా ఉండేది. మనకున్న ఉపకరణాలేమిటో గుర్తుకు తెచ్చుకుని ఎవరికి వారు ప్లాస్టిక్ వాడకం పట్ల తమకు తాము నిషేధం విధించుకోవాలి. మన చుట్టూవున్న పరిసరాలను కలుషితం కాకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### మరమ్మతు చేపట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోని మండల విద్యావనరుల కేంద్రాలు శిధిలావస్థకు చేరువలో ఉన్నాయి. ప్రతియేటా విద్యావనరుల కేంద్రాలకు నిధులు మంజూరు అయినా వాటిని మరమ్మత్తులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లిజిల్లా రేగొండ మండలంలోని మండల విద్యావనరుల కేంద్రం శిధిలావస్థకు చేరవలో ఉంది. మండల విద్యావనరుల కేంద్రం పైభాగం పెచ్చులు ఊడి పడడంతో నిత్యం వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విద్యావనరుల కేంద్రంఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యావనరుల కేంద్రాలను మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రగల్భాల మాటేమిటి?

గతంలో నాణ్యత లేని రేషన్ బియ్యం ఇచ్చేవారిని, తాము సన్నబియ్యం ఇస్తామనిచెప్పి,మరల మాట మార్చి నాణ్యత గల బియ్యం ఇస్తామనిముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడు ఇస్తున్న బియ్యం కూడా గతంలో ఇచ్చిన నాణ్యతా ప్రమాణాలతో ఉండటం, అవి పక్కదారి పడుతున్న వార్తలు నిత్యంవస్తున్నాయి.పక్కదారి పట్టడం లేదన్న అధికారులపైనా, పక్కదారి పడుతున్నందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సిపిఎస్ విధానం రద్దు చేయాలి

రెండువేల నాలుగుసెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తరువాతపెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈ విధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించేఅంశం. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కు కాదు ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### చట్టం దృష్టిలో అందరూ సమానమే!

ఇది ఖచ్చితమైన అన్యాయమైన వ్యవహారమే. ఒకవేళ ఇందులో నిజం ఉంటే ఏ పార్టీ వారు అయినా ఇలాంటి వక్రమార్గంలో పయనించడం అనేది ముమ్మాటికీ చట్టాన్ని ఉల్లంఘించడమే కిందకు వస్తుంది.ఇప్పటికైనా వారుచేసిన తప్పు సరిదిద్దుకోకపోతే ఎప్పుడైనా, ఎప్పటికైనా వారు భారీ మూల్యం చెల్లించక తప్పదు.ఎందుకంటే చట్టందృష్టిలో అందరూసమానమే. చట్టంతో చెలగాటమనేది ప్రాణసంకటమైన విషయం. అలాంటి శక్తివంతమైన చట్టంతో ఆటలాడుకోవాలని చూస్తే మాత్రం ఎంతటి వారికైనా ఏదోఒక రోజు చుక్కెదురు తథ్యం. ఎందుకంటే కరెంటు తీగను పట్టుకుంటే ఎలా మన ప్రాణాలకు హాని కలుగుతుందో ఆవిధంగా చట్టంతో జగడాలకుపోతే మాత్రం ఏదోఒక రోజు ఎంతటి వారైనా మాడిమసికాకతప్పదు.చట్టాన్ని ధిక్కరించడం అంటే మన గొయ్యిని మనమే దోక్కోవడం వంటిది అనివారు గుర్తుంచుకోవాలి.ఏమైనాస్ఫూర్తిదాయక సేవాతత్ప రత మెండుగా ఉన్నజర్నలిస్టుల ఆస్తుల జోలికివెళ్లే హక్కు ఎవరికీ లేదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న దాదాపు 35వేల మంది పారిశుధ్య కార్మికులను లేబర్ కాంట్రాక్టు పనులను సిబ్బంది నియామకం, పనిగంటలు, ఆరోగ్య సమస్యలు,వేతనాలు,వంటి అంశాలను ప్రభుత్వం దళిత సంక్షేమశాఖ, సామాజిక కార్యకర్తలు, విద్యావంతుల చేత అధ్యయనం చేయించాలి. గ్రామాల అభివృద్ధియే దేశ అభివృద్ధి. కనుక గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ప్రజల హృదయభాష హిందీ

**స్వాతంత్య్ర ఉద్యమంలో ఈ భాష కీలకపాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితాలో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లాడుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మన అధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి.**

డా.కమలేకర్ నాగేశ్వరరావు

ఏదేని దేశ సంస్కృతికి వాహకము ఆ దేశ భాషయే. భాష లేకుండా సంస్కృతి వెలుగులోకి రావడం అసంభవం. ఆ విధంగా భాషకు, సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రాచీన భారతదేశం బహుభాషా దేశం.ఇక్కడ విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో భాష మాట్లాడటం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో మాట్లాడే భాషలను ప్రాంతీయ భాషలంటారు. వీటి ద్వారా కేవలం ఆ ప్రాంతంలోనే కార్యకలాపాలు జరపవచ్చు. ఆ ప్రాంతం దాటి ఇతర ప్రాంతాల్లో వ్యవహారాలు కొనసాగించాలంటే అందరికీ అర్థమయ్యే ఒక భాష అవసరం. నాటి నుండి నేటి వరకు ఆ అవసరం తీర్చుతున్న భాష హిందీ. స్వాతంత్య్రం కోసం ఉద్యమం ఊపందుకున్నప్పుడల్లా హిందీ ప్రగతి రథం కూడా వేగంగా ముందుకు సాగింది. హిందీ జాతీయ చైతన్యానికి చిహ్నంగా మారింది. స్వాతంత్య్ర ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకులు గత 600-700 సంవత్సరాలుగా భారతదేశ ఐక్యతకు కారణం హిందీ అని గుర్తించారు. హిందీకి జాతీయ భాష హోదా కల్పించేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన జాతీయ నాయకులలో మహాత్మాగాంధీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. హిందీని భారతదేశమంతటా వాడుక భాషగా మార్చడంలో దానిని అనుసంధాన భాషగా అభివృద్ధి చేయడంలో జాతీయ భాష హోదా కల్పించడంలో మహాత్మాగాంధీపాత్ర సాటిలేనిది. గాంధీజీ దక్షిణాఫ్రికాలో హిందీ ప్రాముఖ్యతను అంచనా వేశారు. దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ వారి వర్ణవివక్ష విధానాలకు, దురాగతాలకు నిరసనగా గాంధీజీ సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. హిందీ, బెంగాలీ, తమిళం, తెలుగు మొదలైన భాషలు మాట్లాడే పిల్లలు నెటాల్ సత్యాగ్రహ ఆశ్రమంలో నివసించారు. వివిధ భాషల పిల్లలు ఆడుకుంటూ హిందీ మాట్లాడడం గాంధీజీ గమనించారు. దీని నుండి అతను హిందీ వివిధ భాషలవారి మధ్య కమ్యూనికేషన్ భాష అని గుర్తించాడు. ఆ పిల్లలకు హిందీ ద్వారా బోధించడం ప్రారంభించాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత గాంధీజీ దేశం మొత్తం పర్యటించారు. దేశ సమైక్యతలో హిందీ ప్రాధాన్యతను గుర్తించి, దేశవ్యాప్తంగా హిందీ భాషాభివృద్ధికి పాటుపడ్డారు. 1910లో గాంధీజీ ఇలా అన్నారు. 'భారతదేశం నిజంగా స్వతంత్ర దేశంగా మారాలంటే, ఎవరి విశ్వాసమేదైనా సరే హిందీని జాతీయ భాషగా స్వీకరించాల్సిందే'. 1916లో లక్నో కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ హిందీలో ప్రసంగిస్తూ స్పష్టంగా ఇలా ప్రకటించారు. 'స్వరాజ్య స్థాపన ఎంత ముఖ్యమో హిందీ ప్రచారం కూడా అంతే ముఖ్యం' అదే సెషన్‌లో డిసెంబరు 26న 'ఆర్యసమాజ్ పెవిలియన్'లో గాంధీజీ అధ్యక్షతన 'ఒక భాష ఒకే లిపి' అనే అంశంపై దేశం ప్రయోజనం, ఐక్యతను స్థాపించడం కోసం హిందీ భాష, దేవనాగరి ప్రచారం జరగాలని' ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమిళం మాట్లాడే శ్రీరామస్వామి అయ్యర్, శ్రీ రంగస్వామి అయ్యర్ ఈ ప్రతిపాదనకు మద్దతుదారులుగా నిలిచారు. భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాష, అర్థం చేసుకునే భాష హిందీ. దేశంలోని అన్ని రాష్ట్రాలను కలిపే సమర్థత కలిగిన భాష హిందీ. హిందీ ఒక ప్రాచీన భాష, స్వాతంత్రోద్యమ కాలం కంటే ముందు నుండే దేశ ప్రజలను ఐక్యతా భావంతో నింపిన భాష హిందీ. గొప్పసాహిత్యం కలిగినటువంటి భాష. ప్రేమ్‌చంద్, హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కాలేల్కర్, సేఠ్ గోవింద్ దాస్, బిహార్ రాజేంద్ర సింహ, మాఖన్‌లాల్ చతుర్వేది, మహాదేవి వర్మ, సుమిత్రానందన్, పంత్ సుభద్ర కుమారి చౌహాన్ లాంటి ఎందరో గొప్ప సాహితీకారులు, కవులను కలిగినటువంటి భాష హిందీ. అలాంటి హిందీని భారత్ అధికారిక భాషగా గుర్తించడంలో బిహార్ రాజేంద్ర సింహాగారి కృషి ఎనలేనిది. వారికృషి ఫలితమే సెప్టెంబర్ 14,1949న హిందీని అధికారిక భాషగా ప్రకటించడం జరిగింది. అంతేకాదు సెప్టెంబర్ 14 బిహార్ రాజేంద్ర సింహ పుట్టినరోజు కావడం కూడా మరో విశేషం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 343(1)ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22భాషల్లో




హిందీని అధికారిక భాషగా గౌరవించిన ఈరోజు హిందీభాష కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు రాజ్ భాషా కీర్తి పురస్కార్ లేదా రాజ్ భాషా గౌరవ పురస్కార్ లాంటి అవార్డులను అందచేయడం జరుగుతుంది. అంతేకాదు పాఠశాల, కళాశాల స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించి ఘనంగా హిందీ దివస్ వేడుకలు జరుపుకుంటారు. ఇలా సెప్టెంబర్ 14న జాతీయ దినోత్సవం జరుపుకుంటే 1975లో నాగపూర్‌లో జనవరి 10వ తేదీన జరిగిన తొలి అంతర్జాతీయ హిందీ సమావేశానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 10వ తేదీన అంతర్జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటారు. నేడు హిందీ ప్రపంచవ్యాప్తంగా వేగంగా మారుతోంది. ఈ ప్రపంచీకరణ యుగంలో హిందీ తన ఉపయోగాన్ని నిరూపించుకోవడంలో విజయం సాధించింది. హిందీ భారతదేశ ప్రజల హృదయ భాష మాత్రమే కాదు. అది ప్రపంచంలోని ప్రతి మూలలో కూడా కనిపిస్తుంది అనటంలో సందేహం లేదు.ఒకవైపు దక్షిణాఫ్రికా, ఫిజీ, మారిషస్, గయానా, ట్రినిడాడ్, సురినామ్, వంటి దేశాల్లోనూ, మరోవైపు అమెరికా, రష్యా, జపాన్,బ్రిటన్, జర్మనీ, ఇటలీ వంటి అన్ని ప్రధాన దేశాల్లోనూ హిందీ మూలాలు నిరంతరంగా సాగుతున్నాయి. కొరియా, చైనా, పోలాండ్ మొదలైనవి ఈ ప్రపంచీకరణ యుగంలో తమ మనుగడ సాగించడానికి హిందీపై ఆధారపడవలసి వస్తుంది. దీనికి ప్రత్యేకంగా స్పష్టమైన రుజువు అవసరం లేదు. నేడు ప్రపంచంలోని నలభైకి పైగా దేశాలలో 600కుపైగా విశ్వవిద్యాలయాలు, పాఠశాలల్లో హిందీ బోధించబడుతోంది. హిందీ విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలకు కమ్యూనికేషన్ భాష మాత్రమే కాదు, ఇతర వ్యక్తులకు కూడా ఆసక్తికరమైన భాషగా మారింది. దేశంలో హిందీ సర్వవ్యాప్తి తెలిసిందే. తూర్పు, పశ్చిమ, ఉత్తర లేదా దక్షిణ భారతీయులు తమ మాతృభాష మాట్లాడతారో లేదోఅనే తేడా లేకుండా, వారందరూ హిందీ భాషలోనే సంభాషిస్తారు. 'హిందీ అబ్ దేశ్‌కో జోడ్నే వాలీ భాషా హీ నహీ, దిలోంకో జోడ్నే వాలీ భాషా హై' (హిందీ ఇప్పుడు దేశాన్ని ఏకతాటిపై కలిపే భాష మాత్రమే కాదు. ఖండాలను దాటి హృదయాలను కలిపే భాష కూడా. భారతదేశంతోపాటు ప్రపంచదేశాల్లోని ఈ భాష నేర్చుకునేందుకు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. హిందీ భాష లిపి దేవనాగరి లిపి. ఈ లిపి ప్రత్యేకత ఏమిటంటే ఏదైతే రాస్తారో, అదే చదువుతారు.అంటే ఇందులో నిశ్శబ్ద పదాలుండవు. ప్రస్తుత పరిస్థితు ల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకునేవారికి, విదేశాల్లో చదువు, ఉద్యోగానికై వెళ్లే వారికి సివిల్‌సర్వీసెస్ లాంటి ఉద్యోగాల సాధన లోనూ ఈ భాషపాత్ర అత్యంత కీలకం. మారుతున్న కాలానికి అనుగుణంగా హిందీకి ప్రాముఖ్యత పెరిగింది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా హిందీ మాట్లాడేవారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. స్వాతంత్య్ర ఉద్యమంలో ఈ భాష కీలక పాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితా లో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లా డుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మనఅధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి. ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాలలోమాట్లాడబడుతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 54 శాతం హిందీ మాట్లాడేవారున్నారు. ఉత్తర మధ్య భారత ప్రాంత 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు హిందీని మొదటి భాషగా ఎంపిక చేసుకున్నారు. పంజాబ్, గోవా, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోకూడా అత్యధికులు హిందీని రెండవ లేదా మూడో భాషగా ఎంచుకున్నారు.త్రిభాషా సూత్రం ప్రకారం పలు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాతృభాషలకున్న ప్రాధాన్యత హిందీకిలేదు. బ్యాంకుల్లో తదితర కేంద్ర పాలన సంస్థల ఉద్యోగ ఉపాధి వ్యవహారాలలో హిందీ రాజభాషగా చెలామణి అవుతుంది. దక్షిణ భారతదేశంలో 73 శాతం హిందీ భాషా ప్రచారకులు, దక్షిణ భారత హిందీ ప్రచారసభలో చురుకుగా హిందీ నేర్పుతున్నారు. ఉత్తర భారత్ నుంచి దక్షిణాది వైపు అసంఖ్యాకంగా వలస వచ్చే కార్మికుల అవసరాలకు సంభాషణ సౌకర్యాలకు హిందీ భాషనే ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా హిందీని జాతీయ అను సంధాన భాషగా చెప్పవచ్చు. భారత జాతి ఐక్యత దృష్ట్యా హిందీ భాష అవశ్యకతను గుర్తించి హిందీ భాషను మరింత సుసంపన్నం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా హిందీని పాఠశాల, కళాశాల,డిగ్రీ కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిలో ఖచ్చితంగా ఒక సబ్జెక్టుగాఉంచి భాషాభివృద్ధికి కృషిచేయాలి. ప్రభుత్వాలు భాషాబోధకులకు పదోన్నతులు కల్పించి ప్రమాణాలు పెంచే ప్రయత్నాలు చేస్తే పాఠశాల స్థాయిలోనే భాషావికాసానికి ప్రోత్సాహం కల్పించినట్లవుతుంది. ●

# చైనా వైఖరి మార్చుకోకపోతే ముప్పే!

కనుమ ఎల్లారెడ్డి

చైనా ఏం మాట్లాడుతుందో,ఎప్పుడు, ఎలా ప్రవర్తిస్తుందో అర్థం కాని విషయం. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని వితండ వాదం చేస్తోంది. ఏకంగా స్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేయడం ఆ దేశ పైత్యాన్ని చూపిస్తోంది. ఈ యేడాది ఏప్రిల్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని పదకొండు ప్రాంతాల పేర్లు మార్పు చేయాలనే చైనా చేసిన ప్రయత్నాలను భారత్ తిప్పి కొట్టింది. ఎన్నోసార్లు భారత్ ప్రాంతాలను తమవే అని చెప్పుకుంటున్న చైనాకు భారత్‌తో ఎలాగైనా ఘర్షణ పడాలానే ధోరణిలోనే ఉంది. శాంతి,సుస్థిరత అనేవి చైనా చెబుతున్నా అవి బూటకపు మాటలే. భారత్‌లోని ప్రతిదీ మాదే అనే మాట చైనా అహంకారాన్ని చూపిస్తోంది. ఒకసారి సిక్కిం మాదే, మరోసారి అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని అంటోంది. అంతెందుకు మొత్తం భారత్ అంతా మాదే అంటే మేలు కదా! చైనా నాయకులకు భారత్ అంటే ఎందుకంతా అలుసో తెలియడం లేదు. ఆసియాలోనే కాక విశ్వవ్యాప్తంగా భారత్ ప్రతిభ వెలుగుతుండటం చైనా జీర్ణించుకోలేకపోతోంది. ఇటీవలే సాంకేతిక రంగంలో కూడా భారత్ అపూర్వ విజయం సాధించడం, చంద్రయాన్ ప్రయోగం సఫలం కావడం, అగ్ర దేశాల సరసన భారత్ చేరటం చైనాకు మంట కలిగిస్తున్నట్లు ఉంది. విశ్వంలోని ప్రతి దేశం భారత్‌కు చంద్రయాన్ విజయం పట్ల అభినందనలు వెల్లువెత్తుతుంటే చైనా, ఇంకా కొన్ని దేశాలు మౌనంగా ఉండటం దేనికి సంకేతం? జి20 దేశాధినేతలు భారత్‌కు రావడం, జి-20కి భారత్ నేతృత్వం వహించడం చైనాకు సరిపోవడం లేదు.అందుకే ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కాలేదు. జి-20 భారత్‌లో జరగడం దాదాపు దేశాధినేతలు, ప్రతినిధులు హాజరు కావడం భారత్ సహనశీలతను గుర్తించి, గౌరవించడం అపూర్వం. వారికి ఎప్పుడు ఏదేశ పర్యటనలోనూ కలగని ఆనందం కీర్తి భారత్ సందర్శనం ద్వారా లభించింది. సదస్సుకు హాజరు అయిన వారిని భారత్



ప్రధాని సాదరంగా ఆహ్వానించడం భారత్‌కే చెల్లింది. ఒకదేశ కూటమిలో ఉన్నప్పుడు కచ్చితంగా ఆ దేశ అధ్యక్షుడు హాజరు కావాలి. భారత్‌ను ఎలాగైనా ఇరుకున పెట్టాలనే యోచనతోనే చైనా ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా భారత్ శాశ్వత సభ్యత్వానికి చైనాయే మోకాలొడ్డుతుంది. ఆసియాలో మాదే అగ్రాధిపత్యం కావాలనే చైనా కాంక్ష. చైనాకు సరైన బుద్ధి, జ్ఞానం ఉంటే భారత్‌తో సరైన సంబంధాలు ఏర్పరుచుకునేది. జి-20 సదస్సుకు ముఖం చూపలేక జిన్‌పింగ్ మొహం చాటేశారు అనేది సత్యం లేకపోతే అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం మావే అనే ధైర్యం చైనాకు ఎక్కడ నుంచి వచ్చింది. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం ఎప్పటి నుంచో భారత్‌లో అంతర్భాగాలు. అక్కడ భారత్ పరిపాలన ఉంది. రాష్ట్ర గవర్నర్లు ఉన్నారు. ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్నాయి.పరిపాలనసవ్యంగా సాగుతున్న దశలో చైనా, అరుణాచల్‌ప్రదేశ్ మాదే అనడంఎంత దుర్మార్గం. సిక్కిం విషయంలో అలాగే అంటున్నప్పుడు భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. దానితో సిక్కిం విషయంలో చైనా వెనక్కి తగ్గింది. ఇప్పుడు మళ్లీ అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని కొత్తపల్లవి ఎత్తుకుంది. ఇది చైనాకు మామూలే అని భారత విదేశీ మంత్రిత్వశాఖ వెల్లడించింది.వీటిపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపితే మాత్రమే చైనా వెనుక్కి తగ్గుతుంది. ఒప్పందాలు చేసుకోవడం, నాయకులతో కరచాలనం చేసుకోవడం,ఒప్పందాలు విస్మరించడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికి పంచశీల ఒప్పందంపై చైనా ఉల్లంఘించిన భారత్‌ను నివ్వెరపరచింది. 1954లో చేసుకున్న ఒప్పందం నీరుగార్చింది. పంచశీల ఒప్పందం ఒచరిత్రత్మక ఒప్పందం అని 'హిందీ,చీని బాయి బాయి' అనే నినాదం ఉభయ దేశాలలోనే కాక ఆఫ్రికా, ఆసియా అంతా మార్మోగింది. అయితే పంచశీల ఒప్పందానికి 1962లో తీరని విఘాతం ఏర్పడింది. అప్పుడు చైనా అధ్యక్షుడుగా ఉన్న మావో సెటుంగ్ నాయకత్వంలో భారత్‌పై సైనికదాడి చేసింది. ఇలా చైనా దాడిచేయడం విశ్వాన్నే నివ్వెరపరచింది. ఏదిఏమైనా చైనా తన వైఖరి మార్చుకోక తప్పదు. సరైన నిర్ణయాలు తీసుకుంటే చైనాను అన్ని దేశాలు గౌరవిస్తాయి. ●

# విపత్తుల నిర్వహణ జాతీయ భావన

డా.ముట్నూరు ఉపేంద్ర శర్మ

ప్రపంచంలోనే పెద్ద లిఖిత రాజ్యాంగం మనది. ఇది భారత్ మౌలిక వ్యవస్థ స్వరూపాన్ని ఆవిష్కరించింది. కొన్ని విలువల పునాదుల మీద అది నిర్మితమైంది. ప్రతి భారత పౌరునికి సమధర్మాన్ని, సమన్యాయాన్ని అందించేలా రాజ్యాంగ రూపకర్తలు శ్రద్ధ తీసుకున్నారు. ఈ రోజు ఆలోచనలకు అనుగుణంగానే పౌరులకు ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో చేర్చారు. పౌరులకు కల్పించిన ఈ రోజు ప్రాథమిక హక్కులను తిరస్కరించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని రాజ్యాంగం విస్పష్టంగా చెప్పింది. ఈ హక్కులు, బాధ్యతల నిర్వహణ సమతూకంగా ఉండాలి. మహాత్మాగాంధీజీ అన్నట్టు హక్కు అంటేనే బాధ్యత. అందులో భాగమే ఈ జాతీయ విపత్తుల నిర్వహణ. ఈ మధ్యకాలంలో మనం చూస్తున్నాం. చాలా ప్రాంతాల్లో తుఫానులు, వరదలు, భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనం, అడవుల కార్చిచ్చు ఇటువంటి విపత్తులను ఎదుర్కోవడానికి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయి. వారికి తోడుగా స్వచ్ఛందంగా ప్రజల సహకారం కూడా ఉంటే అనతికాలంలో ఉపశమనం పొందవచ్చు. ఈ విపత్తులు ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల వస్తున్నాయి. మొన్న ఒడిశాలో బాలాసోర్ వద్ద జరిగిన ముక్కోణపు రైలు ప్రమాదం మానవ తప్పిదం వల్ల జరిగిన విపత్తు. ఇది చాలా దురదృష్టం. విపత్తు వల్ల ప్రధానంగా ఒకదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థ బాగా దెబ్బతింటుంది. అయితే ఒక సమగ్ర విపత్తు నిర్వహణ ద్వారా మాత్రమే వీటిని ఎదుర్కోవచ్చును. సాధారణంగా ఈ నిర్వహణలో మూడు అంశాలు ఉంటాయి. ఒకటి విపత్తు పూర్వ నిర్వహణ, విపత్తు స్పందన, విపత్తు తర్వాత నిర్వహణ, పూర్వ నిర్వహణలో విపత్తు సంభవించిన ప్రాంతాన్ని గుర్తించి, నిర్మూలన చర్యలను చేపట్టాలి. భవిష్యత్తులో అటువంటి సమస్య తలెత్తకుండా ఆలోచన చేయాలి. దీనివల్ల నష్టాన్ని నివారించవచ్చు. అంటే వర్షాకాలం వచ్చే ముందు పూడికలు తీయించడం కొండ చరియలు విరిగిపడకుండా మొక్కలు నాటడం వంటివి చేయాలి. ఇక విపత్తు సమయంలో నిర్వహించే కార్యక్రమాలన్నింటిని విపత్తు స్పందన అంటారు. ఈ సమయంలో



నష్టాన్ని నివారించడానికి ఎమర్జెన్సీ రెస్పాండ్ సిస్టం ఏర్పాటు తప్పనిసరి. స్వల్ప వ్యవధిలో ప్రజలందరికి హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ. సత్వర ఆరోగ్య సేవలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించే సేవలన్నీ ఈ ఆర్ఎస్‌లో భాగమవుతాయి. విపత్తు అనంతర నిర్వహణ అంటే ఆపద సంభవించిన తర్వాత నిర్వహించే చర్యలన్నింటిని కలిపి విపత్తు అనంతర నిర్వహణ చర్య అంటారు. అత్యవసర సేవల పునరుద్ధరణ, కమ్యూనికేషన్ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పునరావాస సేవల కల్పన ఆరోగ్య సేవలు, తాగునీరు లాంటివి విపత్తు అనంతర నిర్వహణలో ముఖ్యాంశాలు. ఆపద రకం తీవ్రతను బట్టి ఈ చర్యలు కొన్ని వారాలు లేదా నెలలుపాటు కొనసాగుతాయి. 2005కి ముందు మనదేశంలో విపత్తు నిర్వహణ వ్యవస్థ అంటూ ఏదీ లేదు. 1994లో జపాన్‌లోని ఏకోహామో నగరంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సదస్సులో తొలిసారిగా విపత్తు సంసిద్ధతను చర్చించారు. ఇదే సదస్సులో 1991-2000 దశకాన్ని ఇంటర్నేషనల్ డికేడ్ ఫర్ నేచరల్ డిజస్టర్ రెడక్షన్‌గా గుర్తించారు. ఈ స్ఫూర్తితో భారత్ ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 10వ పంచవర్ష ప్రణాళికలో తొలిసారిగా విపత్తు నిర్వహణ అంశాన్ని చేర్చారు. 2005 డిసెంబరు 23న భారత ప్రభుత్వం జాతీయ విపత్తు నిర్వహణ చట్టం తీసుకొచ్చింది. తరువాత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. విపత్తు నిర్వహణలో వివిధ శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం. విపత్తు నిర్వహణకు సంబంధం ఉన్న అన్ని అంశాల్లో మానవ వనరులను అభివృద్ధి చేసే ప్రణాళికలను రూపొందించి అమలు పర్చడం. జాతీయ స్థాయి విపత్తు ప్రణాళికలు రూపొందించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు ఇవ్వడం, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం వారిని భాగస్వామ్యం చేయడం. పాఠశాల, కళాశాల,స్థాయిల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణులతో కలిసి విపత్తు నిర్మూలన, సంసిద్ధతలపై అవగాహన కల్పించడం చేయాలి. విపత్తులు లేదా ఆపదలు సంభవించినప్పుడు ప్రజలంతా ఏకమై కుల,మత, వర్ణ విబేధాలు లేకుండా సవయే పరమావధి అనే ఆలోచనలతో ప్రభుత్వానికి సహకారం అందిస్తూ ముందుకుపోవాలి. జాతీయ దేశభక్తి భావనతో విపత్తుల నుండి బయటపడాలి. ●

# మీడియా ట్రయల్స్ వల్ల గోప్యతకు భంగం

## మీడియా బ్రీఫింగ్‌పై హోంశాఖ గైడ్‌లైన్స్ రూపొందించాలి

## చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ ఆదేశాలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 13:** కేసులలో మీడియా విచారణలకు సంబంధించి సుప్రీంకోర్టు తీవ్రంగాపరిగణించింది. దీనివల్లపక్షపాత రిపోర్టింగ్ వెలువడుతున్నదని, ఫలితంగా అటు బాధితుడు ఇటు నిందితుల గోప్యతకు భంగం వాటిల్లు తున్నదని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఇందుకోసం హోం మంత్రిత్వశాఖ సరైన మార్గదర్శ కాలు రూపొందించాలని, పోలీసులు మీడియా సమా వేశాలు ఏసందర్భంలో చేయా లన్న అంశంపైస్పష్టమైన మార్గదర్శకాలుండాలని, ప్రత్యే కించి క్రిమినల్‌కేసుల్లో వ్యవ హారశైలిపై స్పష్టత ఉండాలని సుప్రీం వివరించింది.




హోంశాఖ మూడునెలల్లోనే సమగ్ర నివేదికను రూపొందించాలని, ప్రతిరాష్ట్ర డిజిపిలు, జాతీయ మానవహక్కుల కమిషన్‌లు వారి అభిప్రాయాలను హోంశాఖకు నెలరోజుల్లోపు అందచేయాలని, ఈలోగా తదుపరి విచారణ జనవరిలో ఉంటుందని చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్‌తో కూడిన బెంచ్ ఆదేశాలుజారీ చేసింది. పోలీస్ సిబ్బందికి తగు అవగాహణ కూడా కల్పించాలని బెంచ్‌సూచించింది. న్యాయ వ్యవస్థలో విచారణలో ఉన్న కేసులకు మీడియా విచారణలు ప్రభావితం చేస్తాయని కేసు వివరాలను ఏ సమయంలో వెల్లడించాలన్నది కూడా ముందు పోలీస్‌శాఖ నిర్ణయించుకోవాలని బెంచ్ సూచించింది. ఇలాంటి సందర్భాల్లో అటు బాధితుడు, ఇటు నిందితుడి గోప్యతను కూడా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేసు రుజువయ్యేంతవరకూ నిందితుడిని దోషిగా చూడలేమని అలాంటప్పుడే మీడియా ట్రయల్స్ తీరని చిక్కులు తెచ్చిపెడతాయన్నారు. ప్రాథమిక హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ ఉందని న్యాయవిచారణ చేయాల్సిన కేసుల్లో మీడియా విచారణలు అనర్థం కలిగిస్తా యని న్యాయ మూర్తులు అభి ప్రాయపడ్డారు. 2017లో దాకల యిన పిటిషన్‌ను విచా రిస్తున్న సుప్రీంకోర్టు ప్రభుత్వం ఇందుకు సంబంధించి పోలీసు లకు కచ్చితమైన నిబంధనలు రూపొందించి అందచేయాలన్నారు. అటు నిందితుడు, ఇటు బాధితుడు ఇద్దరికీ అన్యాయం జరగకుండా ఈ మీడియాట్రయల్స్ పట్ల జాగ్రత్తగా వ్యవహరిం చాలని సుప్రీం బెంచ్ సూచించింది. ముసాయిదా నివేదిక అందించేందుకు కోర్టు ఆరువారాల గడువు ఇచ్చింది. నిందితుడిపై విచారణ నిష్పక్షపాతం గాను, విచారణ స్వేచ్ఛగాను సాగేదిగా ఉండాలని, ప్రతి స్థాయిలోను ప్రతి నిందితుడు కూడా అమాయకుడుగానే చెప్పుకుంటారని, అయితే మీడియా రిపోర్టింగ్‌వల్ల కొన్ని సందర్భాల్లో నిందితుడు సరైనవాడు కాదన్న భావన కలిగే ప్రమాదం ఉందన్నారు. గత మార్చిలోనే ప్రధాన న్యాయమూర్తి జర్నలిస్టులు రిపోర్టింగ్‌లో ఖచ్చితత్వం, నిష్పాక్షికతను పాటించాలని, బాధ్యతా యుతమైన రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఎంపికచేసిన కొన్ని ప్రసంగాలు, తీర్పులను ఉటంకిస్తే కేసులో కక్షిదారులకు విఘాతం కలుగుతుందన్నారు. జడ్జిల నిర్ణయాలు కొన్ని సందర్భాల్లో సంక్లిష్టంగాను, సూక్ష్మస్థాయిలో ఉంటాయని, ఎంపికచేసిన కొటేషన్లను వెలికి తీయడం వల్ల న్యాయమూర్తి ఇచ్చే తీర్పుపై ప్రభావం కలిగిస్తుందని అన్నారు. కోర్టులు విచారణచేసి నిర్ణయించేలోపే మీడియా విచారణలు ఒక వ్యక్తిని దోషిగా మార్చే ప్రమాదం ఉందని చీఫ్‌జస్టిస్ అన్నారు.

ప్రతి వ్యక్తి లేదా నిందితుడికి ఖచ్చితమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు కోరే ప్రాథమిక హక్కు ఉందని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తరఫున కేసు విచారణలో పాల్గొన్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందుకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు రూపొందిస్తుందని, పోలీసులు మీడియాకు వివరాలిచ్చే సమయంలో కచ్చితత్వం ఉండేటట్లు ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు.

ఈ మీడియా విచారణలవల్ల బాధితుడు లేదా ఫిర్యాది దారుడి గోప్యతకు భంగం కలిగిస్తాయని బెంచ్ వ్యాఖ్యలు చేసింది. ఒకవేళ బాధితులు మైనర్ అయినా నిందితులు మైనర్ అయినా మరింత ఆందోళన కలిగించే వాతావరణం అలుముకుంటుందన్నారు. కేసు విచారణపూర్తి అయి తీర్పువెలువరించేంత వరకూ నిందితుడికి ఉన్న హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందని సుప్రీం బెంచ్ హెచ్చరించింది.



# ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తారా?

## మమతా బెనర్జీకి శ్రీలంక అధ్యక్షుడి ఆసక్తికర ప్రశ్న

**దుబాయి, సెప్టెంబరు 13:** విదేశీ పర్య టనలో ఉన్న బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఒకరినొకరు పలకరించుకుని పలు అంశాలపై కొద్దినిమిషాలపాటు చర్చలుజరిపారు. ఈసందర్భంగానే విక్రమ్‌సింఘే మమతా బెనర్జీని ఆసక్తికరమైన ప్రశ్న వేసారు. ప్రతిపక్ష కూటమి ఇండియాకు మీరు నాయకత్వం వహిస్తారా అని ప్రశ్నించడంతో మమతా కూడా ఎక్కడా తొణక్కుండా సమాధానం ఇచ్చారు. ఈ అంశం ప్రజలపై ఆధారపడి ఉంటుందని బెనర్జీ స్పందించారు. ప్రతిపక్షం కూడా ఇపుడు అధికారంలోకి వచ్చే సామర్థ్యంతో ఉందని ఆమె వెల్లడించారు.పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ 12 రోజులపాటు దుబాయి, స్పెయిన్ దేశాల్లో పర్యటనకు బయలుదేరారు. మ్యాడ్రిడ్‌కు వెళుతుండగానే ఆమె ఈలోపు దుబాయిలో ఆగారు. దుబాయి ఎయిర్‌పోర్టులోనే ఆమె శ్రీలంక అధ్యక్షుడిని కలిసారు. నవంబరులో కోల్‌కత్తాలోజరిగే ఇన్వెస్టర్ల బిజినెస్ సదస్సుకు రావాలని ఆహ్వానించారు.ఈసందర్భంగానే మమతా విక్రమ్‌సింఘేకు తాను సొంతంగా వేసిన పెయింటింగ్స్‌ను బహూకరించారు. నన్ను చూడగానే ఆయన దగ్గరికి వచ్చి సాదరంగా పలకరించారని మమతా గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడువిక్రమ్‌సింగే కూడా మమతా బెనర్జీని శ్రీలంకకు రావాలని ఆహ్వానించారు.



# భూమిని పోలిన మరో గ్రహాంపై జీవం ఉనికి

## కీలక ఆధారం గుర్తించామన్న నాసా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** అంతరిక్షంలో భూమిని పోలిన గ్రహాలను, వాటిపై జీవం ఉనికికి సంబంధించిన పరిశోధనలు కీలకమైన విషయాన్ని గుర్తించినట్లు నాసా తాజాగా ప్రకటించింది. మన సౌర కుటుంబానికి ఆవల సుదూరంలో భూమిని పోలిన గ్రహాన్ని గుర్తించామని, దానిపై సముద్రం ఆనవాళ్లు కనిపించాయని చెప్పింది. భూమితో పోలిస్తే ఈ గ్రహం దాదాపు 8.6 రెట్లు పెద్దగా ఉంటుందని తెలిపింది. ఈ కొత్త గ్రహాన్ని నాసా శాస్త్రవేత్తలు కె2,18బిగా వ్యవహరిస్తున్నారు. ఇది భూమికి దాదాపు 120 కాంతి సంవత్సరాల దూరంలో, కె2, 18 అనే శీతల మరుగుజ్జు నక్షత్రం కక్ష్యలో తిరుగుతోందని వివరించారు. జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ సాయంతోనే కె2, 18 బి గ్రహాన్ని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ గ్రహంపై మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికిని గుర్తించినట్లు వివరించారు. ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలు, మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికి ఆధారంగా ఈ గ్రహం ఉపరితలం కింద మహా సముద్రం ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు, జీవం ఉన్న చోట మాత్రమే ఉత్పన్నమయ్యే డిమెథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లను కూడా ఈ గ్రహంపై గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య!

**జైపూర్, సెప్టెంబరు 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలకు తెరపడడంలేదు. తాజాగా మరో విద్యార్థిని ఉసురు తీసుకుంది. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకు ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 25కు పెరిగింది. నీట్ కోసం శిక్షణ తీసుకుంటున్న 16 ఏళ్ల బాలిక తాజాగా ఉరివేసుకుంది. రాంచీకి చెందిన బాధిత విద్యార్థిని నగరంలోని బ్లేజ్ హాస్టల్‌లో ఉంటూ నీట్‌కు శిక్షణ పొందుతోంది. రాజస్థాన్ పోలీసులు చెబుతున్న దానిని బట్టి 2022లో 15 మంది, 2019లో 18 మంది, 2018లో 20 మంది, 2017లో ఏడుగురు, 2016లో 17 మంది, 2015లో 18 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అయితే కరోనా కారణంగా కోచింగ్ సెంటర్లు మూతపడడంతో 2020, 21, ఒక్క విద్యార్థి కూడా ఆత్మహత్య చేసుకోలేదు. జెఇఇ, నీట్‌కు శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఒత్తిడి కారణంగానే ప్రాణాలు తీసుకుంటున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో హాస్టల్ రూములు, విద్యార్థులు ఉండే పేయింగ్ గెస్ట్ నివాసాల్లో సీలింగ్ ఫ్యాన్లను తొల గించాలని ఆదేశించారు. ఆత్మహత్యల నివారణకు విద్యార్థులకు మానసిక ఆలంబన, భద్రత కల్పించాలని కూడా కోటా జిల్లా కలెక్టర్‌ఓం ప్రకాశ్ బంకర్ ఆదేశించారు. కోటాలో విద్యార్థుల మరణాలు ఆపేందుకు ప్రతిపాదనలు సూచించాలని రాజస్థాన్ హైకోర్టు ప్రభుత్వాన్ని కోరింది. విద్యార్థుల మానసిక కౌన్సిలింగ్‌పై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను కోర్టు నొక్కి చెప్పింది. కోచింగ్ సెంటర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన రాజస్థాన్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ బిల్లు 2023ని ప్రవేశపెట్టడాన్ని పరిశీలిస్తోంది.

# జి20 సెక్రటేరియట్‌కు ప్రధాని ఆకస్మిక పర్యటన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రధాని నరేంద్రమోడీ సుష్మాస్వరాజ్ భవన్‌లోని జి20 సెక్రటేరియట్‌లో ఆకస్మికంగా పర్యటించారు. ఆయనతో పాటు విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ కూడా పాల్గొన్నారు. భారత్ నేతృత్వంలో జి20 సదస్సు విజయవంతంగా ముగిసింది. అందుకు జి20 సెక్రటేరియట్‌లో ఉన్న విదేశాంగ మంత్రిత్వశాఖలోని అధికారుల కృషి ఎంతో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ సెక్రటేరియట్‌ను సందర్శించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులను పలకరించారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు శ్రమించిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జి20 సదస్సుకు సంబంధించి తమ అనుభవాలను కూడా పంచుకున్నారు. అంతేకాకుండా అన్ని స్థాయిల్లోని సిబ్బందితో మోడీ సంభాషించారు. ఇదిలా ఉండగా జి20 సదస్సును విజయవంతం చేసేందుకు విదేశీ మంత్రిత్వశాఖ నుంచి 114 మంది అధికారులను ఇందులో చేర్చారు. ఈ బృందానికి షెర్పా అమితాబ్ కాంత్, ప్రధాన సమన్వయకర్త హర్ష్ ష్రింగ్లా మార్గదర్శకత్వం వహించారు. దాదాపు 200 గంటలపాటు నిరంతర చర్చలు, 300 ద్వైపాక్షిక సమావేశాలు దౌత్యవేత్తల బృందం నిర్వహించింది.

# మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ

## రూ.7210 కోట్లతో ఇ కోర్టు ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్రసదస్సును విజయవంతంచేసినందుకుగాను యావత్‌దేశప్రజలతరపునప్రధానమంత్రి నరేంద్రమోడీకి అభినందనలు తెలుపుతూ చేసిన తీర్మానానికి బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రూ.7210 కోట్లతో ఈ-కోర్టుప్రాజెక్టు-3, కొత్తగా 75 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పలు నిర్ణయాలను కేబినెట్ ఆమోదించింది. కేంద్ర సమాచార మంత్రి అనురాగ్ ఠాకూర్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు తెలిపారు. 7210 కోట్లతో ఈకోర్ట్స్ మిషన్ మోడ్ ప్రాజెక్టుమూడో దశకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవ్యవస్థలో మరింత పారదర్శకత, కాగిత రహిత కార్యకలాపాలకోసం రూపొందించిన ఈకోర్టులను వచ్చే నాలుగేళ్లలో అమలుచేస్తామని పేర్కొంది. ఈ ఫైలింగ్, ఈపేమెంట్ వ్యవస్థకు ఉపయుక్తంగా ఉండే కోర్టు కాంప్లెక్స్‌ల్లో 4400 ఈ సర్వీసు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వీటితోపాటు 1650 కోట్లరూపాయలతో మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఉజ్వల యోజనకు అదనంగా మూడేళ్లలో వీటిని పంపిణీచేస్తామని తెలిపింది,. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవార ంజరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది, జి20లో ఆఫ్రికన్ యూనియన్ చేరిక, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయెన్స్ ఏర్పాటు వంటి ప్రధానిమోడీప్రతిపాదించిన అంశాలపై ఏకాభిప్రాయం తీసుకురావడం దేశం మొత్తానికి ఎంతో గర్వకారణమని కేబినెట్‌ప్రశంసించింది. ఇలా జి20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించినందుకుగాను ప్రధానిని కేబినెట్ సభ్యులు మొత్తంగా అభినందనలతో ముంచెత్తారు. కాగా ధన్యవాదాలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ప్రతిపాదించగా కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే సైప్రస్ కేంద్రంగా ఉన్న ఔషధ ఉత్పత్తి కంపెనీ బెరహ్యాండా భారత్‌కు చెందిన సువెన్ ఫార్మాలో 9589 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ముందుకురావడంతో కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.





# పార్లమెంటు సిబ్బందికి డ్రెస్ కోడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** లోక్‌సభ, రాజ్యసభ సిబ్బంది ఇకపై కొత్త యూనిఫాంలో కనిపించబోతున్నారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సిబ్బంది కొత్త డ్రెస్‌కోడ్‌తో దర్శనమివ్వబోతున్నారు. చాంబర్ అటెండెంట్స్, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్ సహా అందరూ సరికొత్త యూనిఫాం ధరించనున్నారు. సిబ్బంది దర్శించే యూనిఫాంకు' ఇండియన్' టచ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఇది కాషాయీకరణలో భాగమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బంది ధరించే నెహ్రూ జాకెట్, ఖాకీ ప్యాంట్లను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) రూపొందించింది. ఉద్యోగులు బంద్‌గాల సూట్‌కు బదులుగా ఎరుపు, నీలం రంగు కలగలిసిన మెజెంటా లేదంటే ముదురు గులాజీ రంగు నెహ్రూ జాకెట్ ధరిస్తారు. వారి చొక్కాలపై కమలం పువ్వును డిజైన్ చేశారు. ఇప్పుడిదే విమర్శలకు కారణమైంది. రెండు సభల్లోని మార్షల్స్ దుస్తులు కూడా మారాయి. వారు ఇకపై మణిపురి తలపాగాలను ధరిస్తారు. పార్లమెంట్ భవనంలోని సెక్యూరిటీ సిబ్బంది సఫారీ సూట్‌కు బదులుగా మిలటరీ దుస్తులను తలపించేలా కామోఫ్లేగ్ డ్రెస్ ధరిస్తారు. కాగా ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల ఎజెండా మాత్రం ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ సమావేశాల్లోనే దేశం పేరును భారత్‌గా మార్చే ప్రతిపాదన తీసుకొస్తారని సమాచారం.

# ఆజమ్‌ఖాన్ ఆస్తులపై ఐటి దాడులు

**నోయిడా, సెప్టెంబరు 13:** సమాజ్‌వాదిపార్టీ నాయకులు మాజీ ఎంపి ఆజమ్‌ఖాన్‌కు సంబంధించిన 30 స్థిరాస్థులపై ఆదాయపు పన్నుశాఖ బుధవారం దాడులునిర్వహించింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ప్రాంతాల్లో ఈ 30 ఆస్తులున్నట్లు ఐటిశాఖ గుర్తించింది. ఈ దాడులన్నీ కూడా ప్రత్యేకించి అజమ్‌ఖాన్ స్థాపించిన ఆల్‌జవ్‌హార్ ట్రస్టుకు సంబంధించినవే ఉన్నాయి. పాత లక్నో ప్రాంతంలోని విభిన్న ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటిశాఖ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. మీరట్, రామ్‌పూర్, లక్నో, సహరాన్‌పూర్, ఘజియా బాద్‌లలో ఈ దాడులు నిర్వహించారు. ప్రత్యేకించి పన్ను ఎగవేతలకు సంబంధించి మాత్రమే ఈ ఆదాయపు పన్నుశాఖ ఈ సోదాలుచేపట్టింది. వీటితోపాటే పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లోకూడా ఆజమ్‌ఖాన్‌కు ఉన్న ఆస్తులపైనా సోదాలు నిర్వహించింది. ఖాన్ కుటుంబం నిర్వహిస్తున్న కొన్ని ట్రస్టులపైనే ఐటిశాఖ దృష్టిపెట్టింది. రామ్‌పూర్‌సదర్ నియోజకవర్గం నుంచి ఆజమ్‌ఖాన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర అసెంబ్లీ సెక్రటేరియట్ అంతకుముందు ఖాన్‌పై అనర్హత వేటు వేసింది. విద్వేషప్రసంగాల కేసుకు సంబంధించి ఆజమ్‌ఖాన్‌కు మూడేళ్ల జైలుశిక్ష పడటంతో ఆయనపై అనర్హత వేటు వేసింది. రామ్‌పూర్‌లో నియమించిన అధికారులపై తీవ్రస్థాయి ఆరోపణలుచేయడంతో 2019 ఏప్రిల్‌లో ఆయనపై కేసులునమోదుచేసారు. ప్రధానిమోడీ, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్‌లపై ఎన్నికల సమయంలో విద్వేష ప్రసంగాలుచేసారు. 2019 ఎన్నికల్లో ఉద్రేకభరిత ప్రసంగాలు చేసినందుకు ఆయనపూఐ కేసులునమోదయ్యాయి. మిలక్ కోటావాలి ప్రాంతంలో చేసిన ప్రసంగాలపై కేసులు నమోదుచేసారు. అలాగే 2022 మేనెలలో అలహాబాద్‌హైకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసింది. వక్ఫ్‌బోర్డు భూములను అక్రమంగా పొందారన్న అభియోగాలపైనే ఆయనకు బెయిల్ ఇచ్చింది. 1980 అసెంబ్లీఎన్నికల్లో జనతాపార్టీ ఎస్ టికెట్‌పై రామ్‌పూర్ స్థానం నుంచి ఎన్నికై తన రాజకీయ కెరీర్‌నుప్రారంభించారు. అఃలేష్ యాదవ్, ములాయం సింగ్‌కేబినెట్‌లలో మంత్రిగా పనిచేసారు.



# మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్

**చెన్నై, సెప్టెంబరు 13:** తమిళనాడులో మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న పథకాలకు తోడు మహిళలకు ఊరటనిచ్చే మరో కీలక పథకాన్ని ప్రారంభించేందుకు స్టాలిన్ ప్రభుత్వం సిద్ధమైంది. డిఎంకె సిద్ధాంతమైన సామాజిక న్యాయాన్ని చేతల్లో అమలు చేస్తూ ఇంటికి దీపమైన మహిళలకు కనీస ఆదాయాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించబోతోంది. అదీ పార్టీ వ్యవస్థాపకుడు అన్నాదురై జయంతి అయిన సెప్టెంబరు 15న ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి డిఎంకె వ్యవస్థాపకుడు సిఎన్ అన్నాదురై జయంతి రోజై సెప్టెంబరు 15న సిఎం ఎంకె స్టాలిన్ కలైంజర్ మగళిర్ ఉరిమై తొగై (మహిళల ప్రాథమిక ఆదాయం) పేరుతో ఓ పథకాన్ని ప్రారంభించబోతున్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అర్హులైన 1.06 కోట్ల మంది మహిళలకు నెలకు వెయ్యి రూపాయలు లభించబోతున్నాయి. స్టయిఫండ్ రూపంలో చెల్లించేందుకు స్టాలిన్ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడు ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఈ పథకం పేదరికాన్ని నిర్మూలించడానికి, లింగ సమానత్వాన్ని పెంచడానికి ఓ సాధనం అవుతుందని భావిస్తున్నారు. కాంచీపురంలో జరిగిన ఈ ప్రయోగం డిఎంకెకు ఉన్న చారిత్రక నిబద్ధతను చెప్పడానికి ఓ సందర్భమన్నారు.

# వియత్నాం అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం - 54 మంది సజీవ దహనం

**హానోయ్, సెప్టెంబరు 13:** వియత్నాంలో ఓ అపార్ట్‌మెంట్ భవనంలో అర్ధరాత్రి వేళ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి 50 మందికిపైగా సజీవదహనమయ్యారు. డజన్లకొద్దీ గాయపడ్డారు. అత్యంత భయంకరమైన ఈ దుర్ఘటన వియత్నాం రాజధాని హానోయిలో చోటుచేసుకుంది. మంటల్లో కాలిపోతున్న బాధితుల ఆర్తనాదాలు, హాహాకారాలతో ఆ ప్రాంతం అట్టుడికిపోయింది. అర్ధరాత్రి వేళ కొంతమంది నిద్రలో ఉండగా మరి కొందరు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే తొమ్మిదంతస్తుల భవనం మంటల్లో కాలిపోయింది. పదంతస్తుల భవనం పార్కింగ్ ఫ్లోర్‌లో మొదట మంటలు చెలరేగాయి. అక్కడ నుంచి పై నున్న 9 అంతస్తులకు ఇవి వ్యాపించాయి. రాత్రి సమయం కావడంతో ప్రతి ఒక్కరూ ఇళ్లలోనే ఉన్నారు. ఆ భవనంలో మొత్తం 45 కుటుంబాలకు చెందిన 150 మంది వరకు నివాసం ఉంటున్నారు. ఇరుకైన ప్రదేశంలో భవనం ఉండటం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మంటల్లో చిక్కుకున్న చాలా మంది బయటపడలేక సజీవదహనమయ్యారు. క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించగా ఇప్పటివరకు 54 మంది చనిపోయినట్లు అధికారిక న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. వీరిలో కనీసం ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలిపాయి. ప్రమాదం రాత్రి సమయంలో జరగడం వల్ల ప్రాణనష్టం అధికంగా ఉంది. కాగా ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. తొలుత పార్కింగ్ ఫ్లోర్‌లో మంటలు వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బాధితుల హాహాకారాలతో ఆ ప్రాంతం భీతావహంగా మారింది. మొత్తం 74 మందిని రిస్క్యూ సిబ్బంది రక్షించారు. ప్రమాదస్థలికి సమీపంలో ఉన్న ఓ మహిళ మాట్లాడుతూ సాయం కోసం బాధితులు కేకలు వేశారు కానీ మేము ఎక్కువ మంది రక్షించలేకపోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ ఇరుకైన స్థలంలో ఉందని, తప్పించుకోవడానికి బాధితులకు అవకాశం లేకపోయిందన్నారు. అపార్ట్‌మెంట్ భవనంలో చుట్టూ ఇనుపగ్రిల్స్ ఉన్న చిన్న చిన్న బాల్కనీలతో పాటు ఒకే ఒక నిష్క్రమణ ద్వారం ఉందని, కనీసం బయట ఎమర్జెన్సీ మెట్లు కూడా లేవని అధికారులు పేర్కొన్నారు.



# కేరళలో 'బంగ్లాదేశ్ వేరియంట్' కలవరం

## స్కూళ్లు, బ్యాంకుల మూసివేత

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** అత్యంత ప్రమాదకర నిఫా వైరస్ వెలుగు చూడడంతో కేరళ మరోసారి అప్రమత్తమైంది. ఇప్పటికే ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో వైరస్ కట్టడి చర్యలకు ఉపక్రమించిన అధికారులు, 7 గ్రామాలకు కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ముందు జాగ్రత్తగా అక్కడి బ్యాంకులు, పాఠశాలలతో పాటు ఇతర విద్యాసంస్థలను మూసివేశారు. ప్రస్తుతం వెలుగు చూసిన నిఫా వైరస్ బంగ్లాదేశ్ వేరియంట్ అని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. మరణాల రేటు అధికంగా ఉండే ఈ వైరస్ నిర్ధారణను వేగవంతంగా చేపట్టేందుకుగాను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నిపుణులు కేరళకు బయలుదేరారు. కోజికోడ్‌లోని మెడికల్ కాలేజీలో మొబైల్ క్యాంపును ఏర్పాటు చేసి పరీక్షలు చేయనున్నట్లు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వీరితోపాటు చెన్నైలోని ఐసిఎంఆర్ ఎపిడమిక్ బృందాలు కూడా అక్కడికి చేరకొని సర్వే నిర్వహిస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో నిఫా కేసులు వెలుగు చూడడంపై ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీనాజార్జ్ స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం బయటపడిన నిఫా కేసు బంగ్లాదేశ్ వేరియంట్ అని పేర్కొన్నారు. ఇది మనుషుల మధ్య వ్యాపించగలదని, వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ మరణాల రేటు అధికమని చెప్పారు. ఇప్పటి వరకు నాలుగు కేసులు వెలుగు చూడగా, అందులో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో బాధితులకు సన్నిహితంగా మెలిగిన 130 మందిని గుర్తించి పరీక్షించినట్లు సమాచారం. మెదడును అత్యంత తీవ్రంగా దెబ్బతీసే నిఫా వైరస్‌ను 1999లో తొలిసారి గుర్తించారు. మలేసియా, సింగపూర్‌లోని పందుల పెంపకందారుల్లో ఈ ఇన్‌ఫెక్షన్‌ను కనుగొన్నారు. కేరళలో ఈ వైరస్ 2018లో తొలిసారి వెలుగు చూసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు వ్యాప్తిలోకి వచ్చింది. 23 మందికి వైరస్ నిర్ధారణ కాగా అందులో 21 మంది ప్రాణాలు కోల్పోయారంటే అదెంతో ప్రాణాంతకమో అర్థం చేసుకోవచ్చు. 2019, 2021ల్లోనూ ఇద్దరు బాధితులు మరణించారు. మరోవైపు నిఫా వైరస్‌కు ప్రత్యేకమైన టీకాలు, చికిత్స లేకపోవడం భయాలను మరింత పెంచుతున్నాయి. కొవిడ్‌తో పోలిస్తే నిఫా వైరస్ అత్యంత ప్రమాదకరమైంది.

# పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టడంపై కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** రోజురోజుకి సాంకేతికత కొత్తపుంతలు తొక్కుతోంది. ఓవైపు టెక్నాలజీ అభివృద్ధి అవుతున్నా, మరోవైపు మనుషుల్లో బద్ధకం కూడా పెరిగిపోతోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ ద్వారా ఫుడ్ డెలివరి చేసే యాప్‌లు వచ్చాక చాలామంది ఆహార అలవాట్లలో మార్పులు వచ్చేశాయి. కొంతమందైతే వండుకోవడమే మానేశారు. అలాగే ఇంట్లో ఉండే పెద్దలే కాదు, చివరికి వారి పిల్లలకు కూడా బయట నుంచి తెప్పించిన ఫుడ్‌నే పెడుతున్నారు. అయితే బయటి ఫుడ్ తినడంపై తాజాగా కేరళ హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలుచేసింది. ఇంట్లోని పెద్దలు తమ పిల్లలకు ఇంట్లోనే వండి పెట్టాలని సూచనలు చేసింది. స్విగ్గీ, జోమాటో లాంటి వాటి నుంచి ఆర్డర్ చేసే బదులుగా, తల్లి వండిన రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు తినిపించాలని తెలిపింది. అలాగే పిల్లలకు స్వేచ్ఛను కూడా ఇవ్వాలంటూ వ్యాఖ్యానించింది. ఖాళీ సమయంలో క్రికెట్, ఫుట్‌బాల్, లేదా వారు ఇష్టపడే క్రీడలను ఆడనివ్వడం అని కోరింది. అలాగే వారు ఇంటికి వచ్చినప్పుడు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసే ఫుడ్‌కు బదులుగా తల్లి వండిన ఆహారాన్ని పెట్టండని పేర్కొంది. అంతేకాకుండా భావితరాలదే భవిష్యత్తు అని కేరళ హైకోర్టు స్పష్టం చేసింది. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి వంట తింటేనే బాగుంటుందని చెప్పింది. ఇక యువతరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలా లేదా అన్న అంశాన్ని తల్లిదండ్రుల విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పింది. ఇప్పుడు కేరళ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది. ఇదిలా ఉండగా, మరోవైపు కేరళ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఆలోచించాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు. బయటి ఫుడ్ ఎంతవరకు మంచిదో తెలియదని చెబుతున్నారు.

## గుంతపల్లిలో 3వందల కోట్లతో మోనిన్ పరిశ్రమ

### పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో తెచ్చాం

### ఐటి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు



**కొండాపూర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుంతపల్లిలో 3వందల కోట్ల రూపాయల పెట్టుబడితో మోనిన్ పరిశ్రమను నిర్మించుకుంటున్నట్లు ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) అన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని గుంతపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాజకీయాలు ఎప్పుడు ఉంటాయని, రాజకీయాలు ఎన్నికలప్పుడు చేసుకోవచ్చని, పరిశ్రమలు వచ్చినప్పుడు అందరు సహకరించుకుంటూ ఏర్పాటు చేసుకుని నిరుద్యోగ సమస్యను దూరం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు సింగిల్ విండో తీసుకువచ్చిందని గుర్తు చేశారు. గుంతపల్లిలో పరిశ్రమ ఏర్పాటుతో 400 మందికి ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా పొందుతారన్నారు.

**పొల్యూషన్ లేని ప్లాంట్..** రానున్న 18 నెలల్లో నిర్మాణం పూర్తయ్యే ఈ పరిశ్రమ 0 పొల్యూషన్ ప్లాంట్ అని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. మండలానికి పరిశ్రమలు వస్తే ప్రతి ఒక్కరు సహకరించాలని, పరిశ్రమల ఏర్పాటులో సైతం రాజకీయాలు చేస్తే నిరుద్యోగులకు అవకాశాలు పదిల్లి పస్తుందని పేర్కొన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఆనందం వ్యక్తం చేశారు. భారత దేశానికే తెలంగాణ అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో అందుబాటులోకి క్వాంటమ్ సేవలు

### ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, కొత్త సాంకేతిక నేపథ్యంలో మానసిక ఒత్తిడిలను తట్టుకోవడానికి, నయం చేసుకోవడానికి క్వాంటమ్ ఉత్పత్తుల అవసరం ఎంతో ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ సేవలు దేశంలో మొట్టమొదటి సారిగా హైదరాబాద్‌లో లభించడం కూడా సంతోషించదగిన విషయం అన్నారు. సంస్థ ప్రధాన కార్యాలయం అమెరికాలోని న్యూజెర్సీలో ఉండగా, ప్రపంచస్థాయి సదుపాయాలన్నీ ఇక్కడ లభించనున్నాయని మంత్రి తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్వాంటమ్ సేవలను అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. క్వాంటమ్ సేవలను మంత్రి బుధవారం మాదాపూర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు ఒద్దిరాజు రవిచంద్ర, సినీ నిర్మాత దిల్ రాజు, నిర్వాహకులు నరేందర్ సంజయ్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాగితాలకే పరిమితమైన మూసీ సుందరీకరణ

### నిధుల కేటాయింపులు తప్ప కనిపించని అభివృద్ధి

### బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** మూసి సుందరీకరణ ప్రాజెక్టు కాగితాలకే పరిమితం అయిందని బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.నది ప్రక్షాళనపై చేసిన వాగ్దానాలన్ని కలగా మిగిలి పోయాయని ఆయన పేర్కొన్నారు. మూసి ప్రక్షాళనకు అనేక పథకాలు, కార్యక్రవాల ద్వారా సుందరీకరణ అంటూ వేల కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు పేర్కొంటున్నారని, అయితే తరువాత వచ్చిన ప్రభుత్వాలు ప్రకటించినా క్షేత్రస్థాయిలో ఏమీ చేయలేదన్నారు. బిఆర్ఎస్ హయాంలో మూసి రివర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన రూ.754 కోట్ల బడ్జెట్‌గా ఇచ్చారని, కానీ ఆరేళ్లలో కేటా యించిన నిధుల్లో ఖర్చు చేసింది అంతంత మాత్రమే అన్నారు. మూసి అభివృద్ధికి ప్రభుత్వం మరో కార్యక్రమం చేపట్టిందని రూ.10వేల కోట్ల బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకమైన ప్రణాళికను ప్రకటిం చిందని కానీ ఫలితం లేదన్నారు. ఈ మద్యకాలంలో లండన్‌లో పర్యటించిన బిఆర్ఎస్ నాయకులు థేమ్స్ నదిలాగా మూసిని అభివృద్ధి చేస్తామని చెప్పారని నదిపై రూ.545కోట్లతో 14 వంతెనలు, రూ.కోటితో ఎలివేటెండ్ స్కైవే నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. రూ.4240కోట్లతో పాటు నాలుగులేన్ల రేడియల్ రోడ్లకు రూ.2354 కోట్లు అని ఆయన చెప్పారన్నారు. ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.8973 కోట్లకు చేరింది., ప్రభుత్వ ఆర్థిక సమీకరణకు సంబందించిన విధి విధానాలను రూపొందిస్తోందని, అవసరమైన నిధులను ఎప్పుడు సేకరించగలదో ఎవరికి తెలియదని ఆయన ఆరోపించారు. బాపూఘాట్, పురానాపూల్, ముస్లింజంగ్ బ్రిడ్జి, నయాపూల్, చాదర్‌ఘాట్, వద్ద సుమారు 10 ఫ్లోటింగ్ ట్రాష్ బ్యారియర్‌లు ఆశించిన ప్రభావం చూపలేకపోయారని ఆయన వాపోయారు. నది అభివృద్ధికి స్పెషల్ పర్పస్ వెహికల్, నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసిన మూసి రివల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎలాంటి ప్రభావం చూపలేకపోయిందని విమర్శించారు. గడిచిన 40 ఏళ్లలో మూసి మురుగు కాలువగా మారిందన్నారు. పారిశ్రామిక వ్యర్థాలు, రసాయన వ్యర్థాలు మూసి నది కలుషితం అయిందన్నారు. ప్రస్తుతం నదిలో విష పదార్థాలు అధిక స్థాయిలో ఉన్నాయన్నారు. గత నాలుగు శతాబ్దాలుగా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకు తాగునీరు, సాగునీటి వనరుగా ఉన్న మూసిని హైదరాబాద్‌కు పెద్ద డ్రైనేజీ లైన్‌గా మార్చడం దారుణమన్నారు. క్లీన్ మూసి ప్రాజెక్టును మరింత దిగజారకుండా కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ప్రారంభించాలన్నారు.

## తెలంగాణ ఉద్యమంపై కెటిఆర్ మాట్లాడటం హాస్యాస్పదం

### బిఆర్ఎస్ బిజెపికి బొమ్మ బొరుసు: కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ నినాదాన్ని కెసిఆర్ అనవసరంగా ఎత్తుకున్నాడని నిందించిన కెటిఆర్ ఇపుడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్‌ను సోనియాగాంధీని విమర్శించడం హాస్యాస్పదం అని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఏపిలో కాంగ్రెస్ పార్టీకి ఉనికి కోల్పోయి నష్టం వాటిల్లుతుందని తెలిసి కూడా ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన చరిత్ర తమదని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు. తెలంగాణ ఏం ఆకాశం మీది నుంచి ఊడిపడలేదని కాంగ్రెస్ సోనియా త్యాగం వల్లే వచ్చిందని ఆయన చెప్పారు. 2004 సాధరణ ఎన్నికలలో కెటిఆర్ ఎక్కడ కనపడలేదని ఆయన అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్నాడని ఎపుడైతే తండ్రి యుపిఏ ప్రభుత్వంలో కేంద్రమంత్రి అయిన తరువాత కవిత, ఆయన తెలంగాణకు వచ్చారని చరిత్రను గుర్తుచేశారు. శాసనసభ ఎన్నికల విషయంలో కూడా ప్రజలను బిఆర్ఎస్ తికమకపెడుతున్నదని ఆయన ఆరోపించారు.పైసల్ పంచకుండా ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ ప్రమాణం చేసే దమ్ము నీకు ఉందా అని కెటిఆర్‌ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సవాల్ చేశారు. బిఆర్ఎస్ రెండో ప్రభుత్వంలో ఒక్క కొత్త బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించలేదని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ళు లేని గ్రామంలేదని డబుల్ బెడ్‌రూమ్ లేని వూళ్ళు అనేకం వున్నాయని ఆయన చెప్పారు. ఎన్నికల కోసమే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. దళిత బంధకు ఎందుకు నిధులు విడుదల చేయడంలేదని నిలదీశారు. కలెక్టర్లు బిఆర్ఎస్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. అధికార పార్టీలో చేరితే దళితబంధు,బిసిబంధు డబుల్ బెడ్‌రూమ్ అని నిబంధనలు పెట్టడం కెటిఆర్ దృష్టిలో పారదర్శకతనా అని జీవన్ ప్రశ్నించారు. బిజెపి బి ఆర్ఎస్ నాణానికి బొమ్మ బొరుసులాంటివి బిజెపి సహకారంతోనే గతంలో బిఆర్ఎస్ ముందస్తుకు వెళ్లింది. అమిత్‌షా చేతిలో కెసిఆర్ జుట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల విషయంలో అందుకోసమే కెటిఆర్ ప్రజలను తికమక పెడుతూ కన్ఫ్యూజ్ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

# బిజెపికి బరువు లేదు..కాంగ్రెస్‌కు బాధ్యత లేదు

### ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు అభివృద్ధిని చూసి నేర్చుకుని వెళ్లండి

### కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రజలు నమ్మరు.. కేసీఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రజలు డిక్లేర్ చేశారు

### రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని ఆఫీస్ కాంప్లెక్స్ హుస్నాబాద్‌లో ఏర్పాటు చేశాం

### ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**హుస్నాబాద్,సెప్టెంబరు13,ప్రభాతవార్త:** జమిలీని నమ్ముకుంటే ఓట్లు రాలవు మోడీజీ అంటూ జనం నమ్మితేనే వారి మనసుల్లో ఉంటేనే ఓట్లు వేస్తారని చమత్కారంగా రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జమిలి కాదు జనాన్ని నమ్ముకున్నోడే గెలుస్తాడని వ్యాఖ్యానించారు.బుధవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం (ఎస్)లో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బొయిన్‌పల్లి వినోద్ కుమార్,ఎమ్మెల్సీ బండ ప్రకాష్,మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మికాంతరావులతో కలసి హాజరయ్యారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు అబద్దాలకు రాష్ట్రంలో జరిగిన అద్భుతాలకు మధ్య పోటీ ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రధాన సమస్య అయిన నీటి సమస్యలను తొలగించి ఇంటింటికి నల్లాలు ఇస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకొచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని గుర్తుచేశారు.రాష్ట్రంలో బిజెపికి బరువు లేదని,కాంగ్రెస్‌కు బాధ్యత లేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎవరిని అడిగినా మూడో సారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారన్నారు. దొంగ కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. గడిచిన 60 ఏండ్ల కాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం దొంగ హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తోందని,ఇక్కడ ఇచ్చే హామీలు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపడంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకుండా అడ్డుపడ్డది ఈ బిజెపి, కాంగ్రెస్‌లు కాదా అని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాలలో ఓటమి బయంతోనే జమిలి ఎన్నికలు అంటూ డ్రామా చేస్తోందన్నారు.రాష్ట్రంలోని రైతుల సంక్షేమ కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి 72వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమచేశారని,60వేల కోట్లతో రైతులకు ఉచిత విద్యుత్ అందిసున్నామన్నారు.గతంలో హుస్నాబాద్‌లో కడుపునింపుకునే నాయకులు పనిలో ఉన్నారు కాబట్టే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఎమ్మెల్యే సతీష కుమార్ లేని వారి కడుపు నింపేవాడే కాని ఒక్క రూపాయి ఆశించేవాడు కాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గులాభి జెండాకు అడ్డా అంటే అధి కెప్టెన్ లక్ష్మికాంతరావేనని ఉద్యమ కారులకు అన్నం పెట్టి ఆతిథ్యం ఇచ్చిన గొప్ప ఇల్లు సతీషన్నదని ప్రత్యేక రాష్ట్రం కొరకు గట్టిగా కొట్లాడిన కుటుంబం వారిదన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను హుస్నాబాద్ ప్రజలు మూడోసారి గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.గడిచిన 9ఏండ్ల సతీష్‌కుమార్ పాలనలో నియోజకవర్గంలోని తండాలు గ్రామ పంచాయతీలై ప్రతీ తండాకు రోడ్లు రావడంతో పాటు హుస్నాబాద్‌కు ఆర్‌డివో,ఎసిపి,ఎలక్రిసిటి డిఈఈ,ఆర్‌అండ్‌బి,ఇరిగేషన్ డిఈఈ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్,ఎంవిఐ కార్యాలయాలతో పాటు ఎస్సి,ఎస్టి, మైనారిటి,బిసి,ఎంజెజెబి లాంటి గురుకుల పాఠశాలలతో పాటు సామాజిక ఆరోగ్య కేంద్రాలను తీసుకొచ్చారని మరో 10,15 రోజుల్లో మాతశిశు సంక్షేమ ఆసుపత్రిని సైతం ప్రారంభించుకోబోతున్నామన్నారు.ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో పాటు ఎంఎల్‌సి పాతూరి సుధాకర్, సిద్దిపేట జడ్పి చైర్‌పర్సన్ రోజారాధాశర్మ,వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,ఎంపిపిలు లకావత్ మానససుభాష్,మాలోతు లక్ష్మిభీలునాయక్,కొక్కుల కీర్తసురేష్,జడ్పిటిసిలు భూక్య మంగశ్రీనివాస్, శ్యామల, ఎఎంసి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి,నేషనల్ కోఆపరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి,హుస్నాబాద్ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వంగ వెంకటరామిరెడ్డి,పెసరు సాంబరాజు,ఆవుల మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యులు లేవనెత్తిన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలి

### మట్టి విగ్రహాల పంపిణీలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలి: మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** నగరంలో ఉన్న సమస్యలపై సభ్యులు లేవనెత్తిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 10 అంశాలకు కమిటీ సభ్యులు ఆమోద ముద్ర వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భవన నిర్మాణ వ్యర్థాలు అనుమతి లేని ప్రదేశాల్లో వేయకుండా కార్పొరేటర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా మట్టి విగ్రహాల పంపిణీలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ భవన నిర్మాణ, కూల్చివేసిన వ్యర్థాలు రోడ్డు, ఫుట్‌పాత్, నాలాలు, చెరువులు అనుమతి లేని, ప్రదేశాల్లో వేయడం జరుగుతున్నదని, ఆయా ప్రదేశాలలో వేయకుండా ప్రతి జోన్‌కు రెండు చొప్పున తాత్కాలిక పాయింట్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారుచేసిన విగ్రహాలు జిహెచ్‌ఎంసి ద్వారా 3.10లక్షలు, కాలుష్య నియంత్రణ మండలి ద్వారా 90వేలు మొత్తం నాలుగు లక్షల విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రతి వార్డుకు 2800 నుంచి 3000 విగ్రహాలు వార్డు కార్యాలయాల నుంచి పంపిణీ చేస్తామన్నారు. ఈనెల 15వ తేదిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద లాంఛనంగా ప్రారంభించనున్నట్లు కమిషనర్ సభ్యులకు తెలిపారు. ఈసమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ మిన్హాజుద్దిన్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహ్మద్ అబ్దుల్ ముక్తర్, మహ్మద్ రషీద్, ఫరాజు ద్దిన్, వనం సంగీత యాదవ్, సతీష్ బాబు పండాల, ఆర్ సునీత, టి .మహే శ్వరీలు పాల్గొన్నారు. అధికారులు ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, ఈఎస్‌సి జియాదఉద్దిన్, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్‌కుమార్, అదనపు కమిషనర్లు స్నేహా శబరీష్, యాదగిరిరావు, చంద్రకాంత్‌రెడ్డి, జయరాజ్ కెనడీ, విజయలక్ష్మి, గీతా రాధిక, ఉపేందర్‌రెడ్డి, సిసిపి రాజేంద్రప్రసాద్ నాయక్, చీఫ్ ఎంటమాలజిస్టు, జోనల్ కమిషనర్లు వెంకటేష్, దోంత్రే, రవికిరణ్, పంకజ, శ్రీనివాస్‌రెడ్డి, మమత, వెంకన్న, సెక్రటరీ లక్ష్మిలు పాల్గొన్నారు.

- కూకట్‌పల్లి జోన్ వార్డు నెంబరు .124లో రాంకీ పియరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఎస్‌ఆర్ పద్దతిలో సిసి రోడ్డు చేపట్టేందుకు అనుమతి.
- శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లిలో ఒక ఎకరం స్థలాన్ని జంతు సంరక్షణ కేంద్రం, నిర్మాణంతో పాటు పశువుల ఆసుపత్రి ఏర్పాటుకు సిఎస్‌ఆర్ పద్దతిలో రాంకీ ఫౌండేషన్‌తో ఒప్పందానికి జోనల్ కమిషనర్‌కు అనుమతి.
- జూలై 31,2023 నెలల జిహెచ్‌ఎంసికి వచ్చిన ఆదాయ వ్యయ నివేదికకు కమిటీ ఆమోదం.

# కాంగ్రెస్ డిక్లరేషన్లు ఓ మాయ

### కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా?

### రాహుల్‌గాంధీ అవుట్ డేటెడ్ నాయకుడు

### కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మవద్దు

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



జగిత్యాలో సభలో గొర్రెను ఎత్తుకున్న ఎమ్మెల్సీ కవిత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో ప్రకటించిన డిక్లరేషన్ హామీలు వారి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా,దేశంలోని ముఖ్యమైన అంశాలపై ఏ వైఖరి లేని ఏకైక పార్టీ కాంగ్రెస్సే నని,కీలకమైన అంశాలపై మౌనం వహించడం తగదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బుధవారం జగిత్యాలలోని నిజామాబాద్ రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్‌లో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాహుల్‌గాంధీ అప్‌డేట్స్ లేని అవుట్ డేటెడ్ నాయకుడని ధ్వజమెత్తారు.రాహుల్‌గాంధీకి ఆలోచన లేదని,సిఎం కెసిఆర్ వేగాన్ని రాహుల్‌గాంధీ అందుకోలేరని అన్నారు. కేంద్రంలో ప్రదాన మంత్రి నరేంద్రమోడీని రాహుల్‌గాంధీ ఆపలేకపోతున్నారు కాబట్టే జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశామన్నారు.ఇటీవల రాహుల్‌గాంధీ,మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చిపోడు పట్టాలు ఇస్తామంటున్నారని, మనం మొన్ననే అన్ని పోడు పట్టాలు ఇచ్చామని,వీరు అప్‌డేట్ కారా అని ప్రశ్నించారు.దళితులకు మార్కెట్ కమిటీ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తామని దళిత డిక్లరేషన్‌లో ఎక్కడైనా పెట్టారా అని నిలదీశారు.మనం దళిత బంధు కింద రూ.10 లక్షలు ఇస్తుంటే వారు రూ.12 లక్షలు ఇస్తామని అంటున్నారని కాపీ కొట్టడానికి కూడా తెలివి ఉండాలని మండిపడ్డారు.డిక్లరేషన్ల పేరిట తెలంగాణలో ఇచ్చిన హామీలను ఇతర రాష్ట్రాల్లో కూడా ఇచ్చారా అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాత రాష్ట్రానికి రావాలని సూచించారు.కాంగ్రెస్‌కు ప్రజలు పట్ల చిత్తశుద్ది లేదని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అవినీతిలో కూరుకుపోయినందుకు దేశవ్యాప్తంగా ఆ పార్టీ తిరస్కరణకు గురయ్యిందని స్పష్టం చేశారు.దేశంలో తిరస్కరించిన పార్టీని మనం నమ్ముదామా అని ప్రశ్నించారు.గతంలో ప్రతి రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు నాలుగైదు రాష్ట్రాలకే పరిమితమయ్యిందని చెప్పారు.ప్రజలను పీక్కతినడానికి వచ్చేవాళ్లే కాంగ్రెస్ నేతలని మండిపడ్డారు. వికలాంగులకు తెలంగాణలో నెలకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తుంటే కర్నాటకలో రూ.400,గుజరాత్‌లో రూ.1250,రాజస్థాన్‌లో రూ.750,చత్తీస్‌ఘడ్‌లో రూ.500,ఉత్తరప్రదేశ్‌లో రూ.1000,మహారాష్ట్రలో రూ.300,మద్యప్రదేశ్‌లో రూ.300,ఒరిస్సాలో రూ.200 మాత్రమే ఇస్తున్నారని,తెలంగాణలో ఇస్తున్న దానికి రాష్ట్రం కూడా దరిదాపుల్లో లేదని అన్నారు.తమకు అధికారం ఇస్తే పెన్షన్ మొత్తాన్ని మరింత పెంచుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని,ఇది కన్నతల్లికి అన్నం పెట్టరు కానీ చిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తామన్నట్లుగా ఉందని విమర్శించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను గత ఎన్నికల్లో కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీలోకి ఎల్ రమణ రావడంతో వెయ్యి ఏనుగు బలం వచ్చిందని చెప్పారు.జీవన్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నాయని,కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలు నమ్మవద్దని,మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.


జగిత్యాల పట్టణంలో ప్రతి ఒక్క కుల సంఘానికి స్థలం ప్రభుత్వ తరుపున ఇస్తామని ప్రకటించారు.ప్రతి ఒక్క సంఘానికి జాగా వస్తుందని తెలిపారు. మహిళా సంఘాలకు కూడా రెండెకరాల స్థలంలో భవనం నిర్మించడానికి చొరువ చూపాలని మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కవిత కోరారు.ఈ సందర్బంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా తెలంగాణ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని 9 సంవత్సరాలలో రోడ్లు చెరువులు రిజర్వాయర్‌తో పాటు ఆసుపత్రులు పాఠశాలలు,దేవాలయాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు.దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మున్సిపల్ చైర్మన్లు జెడ్పిటిసిలు,ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

### దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను ఓడిస్తాం

### వంచిత్ బహుజన ఆఘాడి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్



ప్రసంగిస్తున్న వంచిత్ బహుజన ఆఘాడి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని వంచిత్ బహుజన్ ఆఘాడి పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి తమ పార్టీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వంచిత్ బహుజన్ ఆఘాడి పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలను ఓడిస్తామని స్పష్టం చేశారు. తాము గెలిచినా, గెలవకున్నా గెలిచే వారిని మాత్రం ఓడిస్తామని, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కులాన్ని, మతాన్ని అడుపెట్టుకుని ఓట్లు దండుకునే పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ,ఎస్టీలను బిచ్చగాళ్లను చేస్తూ ఓట్లను దండుకుంటున్నాయని విమర్శించారు. ఓట్లను మద్యం, డబ్బులకు అమ్ముకోకుండా నిజాయితీగా బలహీనవర్గాల వారికి వేయాలని కోరారు. వంచిత్ బహుజన అఘాడి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను ఖతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంచిత్ బహుజన అఘాడిపార్టీ యువజన అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్, జెన్ను సాంబయ్య, సిద్దోజి, ఏపీ బైండ్ల కులస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిరుపతిరావు, మహిళా నాయకురాలు గాదె రజిత, కొప్పుల రామారావు, దీపక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అరాచక పాలనను అంతమొందించాలి

### కేంద్ర మాజీ మంత్రి దీపా దాస్ మున్షి



**జహీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** అవినీతి బిఆర్ఎస్ పాలనను అంతమొందించాల్సిన అవసరం ఉందని మాజీ కేంద్ర మంత్రి, సిడబ్ల్యూసి సభ్యురాలు దీపాదాస్ మున్షి పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి దీపా దాస్‌మున్షి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ యువకుల బలిదానాలను చలించి అప్పటి యుపిఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటైన తెలంగాణలో 10 సంవత్సరాలు కేసిఆర్ నియంతలా కుటుంబ పాలన సాగించారని విమర్శించారు. రానున్న శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు గట్టి బుద్ధిచెప్పాలని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేలా ఎవరికి వారు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ నెల 15, 16తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్న కాంగ్రెస్ పార్టీ సిడబ్లూసి సమావేశాలకు కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్‌ఖర్గేలతో పాటు కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు హాజరై ప్రసంగిస్తారన్నారు.

## సుశిక్షుతుడైన కాంగ్రెస్ కార్యకర్తలతో దేశం, రాష్ట్రంలో అధికారం

### టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :** సుశిక్షతుడైన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్ళి ప్రజలతో మమేకం అయితే దేశంలో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వస్తామని టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ పొన్నంప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం టిపిసిసి ట్రైనింగ్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల వారిగా రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరారు. బూత్ మేనేజ్‌మెంట్ ఎలక్షన్‌మేనేజ్‌మెంట్ మండల కమిటీ నియోజకవర్గాల కమిటీ నిర్వహించాలని ఇలా 17 పార్లమెంట్ నియోజకవర్గాలను ప్రామాణికంగా తీసుకోవాలి అని తెలిపారు.

**బిసి డిక్లరేషన్ సమావేశం:** సెంట్రల్ కోర్టులోజరిగిన బిసిడిక్లరేషన్ సన్నాహక సమావేశంలో కమిటీ చైర్మన్ పొన్నంప్రభాకర్, ఏఐసిసి జాతీయ సమన్వయకర్త ప్రొ. కత్తి వెంకటస్వామి హాజరైనారు. బిసి విద్యార్థి సంఘాల నాయకులు, కులసంఘాల నేతలు, మేధావులు హాజరైనారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వచ్చిన సూచనలు పరిగణలోకి తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసి ఉద్యోగులు కూడా హాజరై పదోన్నతులలో రిజర్వేషన్ కావాలని కోరారన్నారు.

## మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లో చైతన్యస్ఫూర్తి నింపాలి

### ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు

**హైదరాబాద్, సెప్టెంబర్13,ప్రభాతవార్త :** దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలను దోచుకుంటున్నాయని ఎక్కడ చూసినా నిరుత్సాహం నిర్వేదం అలుముకుందని ఇలాంటి సమయంలో మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రజలను సమాయత్త పరిచి వారిలో పోరాట పటిమను పెంచేందుకు చైతన్య పరచాలని ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ పిలుపునిచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాణిక్‌రావ్‌ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ ఆవిష్కరించే ఐదు డిక్లరేషన్‌లను ప్రతి ఇంటికి తీసుకెళ్లి వారికి వివరించాలని కోరారు. ఎన్నికల్లో మహిళలకు అత్యధిక స్థానాలు కాంగ్రెస్ మాత్రమే కేటాయిస్తున్నదని ఆయన తెలిపారు. టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కార్యక్రమానికి ఠాక్రే రావడం సంతోషం అని అన్నారు. తుక్కుగూడలో జరిగే బహిరంగ సభ విజయవంతం కోసం మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు కృషిచేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ నుంచి కనీసం యాబై మంది చొప్పున మహిళలు హాజరుకావాలని అపుడు మనమ మహిళలలే వచ్చిన జనాలలో అత్యధికులు కనపడుతారని ఆమె అన్నారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుకోసం తెలంగాణ మహిళ పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో నీలం పద్మ, సుతా, సదాలక్ష్మీ, దుర్గారాణి, పద్మపుష్పరెడ్డి, ఇందిరరాథ ఉషశ్రీ ఆర్ లక్ష్మి, చారులత, కెశోభ, బాగ్య, సంగీత రమవిద్యారెడ్డి, జయమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా మేనిఫెస్టో రూపకల్పన

### గాంధీభవన్‌లో టోల్‌ఫ్రీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### టిపిసిసి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు

### హాజరైన సిఎల్‌పి నేత భట్టీవిక్రమార్క



బుధవారం గాంధీభవన్‌లో సమావేశమైన టిపిసిసి మేనిఫెస్టో కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు సంభవించేలా ప్రజావసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా మేనిఫెస్టో రూపకల్పన చేస్తామని టిపిసిసి మేనిఫెస్టో కమిటి చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.బుధవారం గాంధీభవన్‌లో టిపిసిసి మేనిఫెస్టోకమిటీ సమావేశం చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క హాజరైనారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్‌లో ప్రజల అవసరాలు గుర్తించామని వాటికి కూడా మెనిఫెస్టోలో ప్రాధన్యత శ్రీధర్‌బాబు ఇస్తారని తెలిపారు. మాజీ ఐఎఎస్ అధికారి సోషల్ డెమొక్రటిక్ ఫోరం ప్రతినిధులు విద్యావ్యవసాయం విధానాలు రూపకల్పన చేసే విధానం వివరించారు. తెలంగాణలో అవినీతి నిర్మూలన, కులగణన ఉపాదికల్పన అంశాలపై వివరణాత్మక నివేదక అందజేశారు. సిడబ్ల్యుసి సభ్యులు దామోదర రాజ నర్సింహా మాజీ టిపిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్, రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు మాజీ ఎంఎల్ఏ కెఎల్‌ఆర్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్,కేంద్ర మాజీ మంత్రి బలరామ్ నాయక్ పాల్గొని మేనిఫెస్టో సృశించే అంశాలపై సుదీర్ఘమైన మేథోమ థనం జరిపారు. అనంతరం మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు విలేఖరులతో మాట్లాడుతూ ప్రజల ఆంక్షలు ఆశయాలకు అనుగుణంగా పరిపాలన చేయడానికి వారి నుంచి సూచనలు తీసుకుంటామని దాని కోసం గాంధీ భవన్‌లో టోల్‌ఫ్రీకాల్ సౌకర్యంతో ఒక కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తామని బాబు తెలిపారు.

## కాంగ్రెస్ భవన నిర్మాణానికి కంటోన్మెంట్ బోర్డు అనుమతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :** ఎట్టకేలకు కాంగ్రెస్ భవన నిర్మాణానికి కంటోన్మెంట్ బోర్డు అనుమతులు ఇచ్చింది. దాదాపు ఏడాదిగా తాత్సారం జరుగుతున్న ఈ వ్యవహారంకు మేనెలలో బోర్డు తీర్మానం ఆమోదించింది. దీనికి సంబంధించిన పత్రాలు మంగళవారం జారీ చేసింది. టిపిసిసి సీనియర్ ఉపాధ్యాక్షుడు మల్లురవి, బోర్డు కార్యాలయంకు వచ్చి పత్రాలను బుధవారం అందుకున్నారు. 15 ఏళ్ళక్రితం దివంగతముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీకి కెటాయించిన స్థలంలో భవన నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయి. కంటోన్మెంట్‌లో ప్రత్యేక ఆహ్వానితులుగా వున్న రేవంత్‌రెడ్డి గత ఏడాది సెప్టెంబర్ 29న కంటోన్మెంట్ బోర్డు సమావేశంకు హాజరై ప్రతిపాదన చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న , బిజెపి నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ అభ్యంతరం తెలుపడంతో పెండింగ్‌లోపెట్టారు.

## కాంగ్రెస్ విజయభేరి సభకు పోలీసుల అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్13:** తెలంగాణ కాంగ్రెస్ ఈనెల 17న తుక్కుగూడ వద్ద నిర్వహించనున్న విజయభేరి బహిరంగ సభకు రాచకొండ పోలీసులు అనుమతిచ్చారు. 25 నిబంధనలతో కూడిన అనుమతి ఇస్తూ రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సభ నిర్వహణకు అనుమతిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సభకు పదివేల మందికి మించకూడదని నిబంధన పెట్టారు. బహిరంగ సభ వల్ల సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు చూసుకోవాలని స్పష్టం చేశారు. ప్రేరేపిత వ్యాఖ్యలు చేయరాదని, రహదారులపై వాహనాలను పార్కింగ్ చేయరాదని నిబంధనలు పెట్టారు.




## సమస్యలు పరిష్కరించాలని ఉస్మానియా వద్ద వైద్యుల ఆందోళన

### నూతన ఆసుపత్రి భవనం నిర్మించాలని డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవన నిర్మాణంతోపాటు వైద్యుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ వైద్యుల ఐకాస నేతలు డిమాండ్ చేశారు. డిమాండ్లపై నెలరోజుల ముందుగానే ప్రభుత్వానికి విన్నవించినా ఫలితంలేకపోవడంతో ఆందోళనకు సిద్దమవుతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రభుత్వ వైద్యులు ఎంతో సేవలందించారని తెలంగాణ సర్కారు మెడలు వంచైనా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని తెలిపారు. ఈమేరకు బుధవారం ప్రభుత్వం వైద్యుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాలనుంచి ప్రభుత్వ వైద్యులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పేద రోగులకు సేవలందించే ఉస్మానియా ఆసుపత్రికి గతంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు నూతన భవనం వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే వైద్యుల వేతన సవరణ, ఏరియర్స్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజారోగ్యవిభాగంలో వైద్యులకు టైంబాండ్ పదోన్నతులు కల్పించాలని వైద్య విధాన పరిషత్తు సెకండరీ హెల్త్‌సర్వీసెస్‌గా మార్చి ట్రెజరీ ద్వారా జీతాలు మంజూరు చేయాలన్నారు. వైద్యవిధాన పరిషత్ పరిధిలో ప్రతిజిల్లాకు డిసిహెచ్ఎస్ పోస్టులు క్రికెట్ చేయాలని డిమాండ్ చేశారు.

## హార్డ్‌వేర్‌పార్కును తొలగించి భూ బాధితులకు న్యాయం చేయాలి

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలోని నాగరగుల్, ఆదిబట్ల, ఎంఎంకుంట,గ్రామాల్లో అక్రమంగా తిష్టవేసిన ఎక్స్‌టెన్షన్ హార్డ్‌వేర్‌పార్కును తొలగించి భూ భాదితులకు న్యాయం చేయాలని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హార్డ్‌వేర్ పార్కు వ్యతిరేఖ పోరాటసమితి -రంగారెడ్డి జిల్లా తెలంగాణ జనసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాంతోపాటు కాంగ్రెస్ నేతలు కోదండరెడ్డి, అద్దంకి దయాకర్, బిజెపి నేత రాంచందర్‌రావు,న్యూడెమోక్రసీ నేత గోవర్ధన్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాటాడుతూ హార్డ్‌వేర్‌పార్కును తొలగించి బాధితులకు న్యాయం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. టిఎస్ఐసిసినుంచి తొలగించి చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈభూసమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే సిసిఎల్, హెచ్ఎండిఏ ,టిఎస్ఐసిసి అధికారులకు అన్నిపక్షాలతో కలిసి వినతిపత్రాలు అందజేస్తామని సమస్య పరిష్కారం కాకపోతే రిలే నిరాహారదీక్షలు చేపట్టడంతోపాటు సెక్రటేరియట్ ముట్టడికి బాధితులు సిద్దంగా ఉండాలన్నారు. భూబాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని అఃలపక్షం పార్టీలు, ప్రజాసంఘాలు అండగా అన్నీ ఉంటాయని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఈకార్యక్రమంలో హార్డ్‌వేర్‌పార్కు వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ రామేశ్వర్‌రావు, కన్వీనర్ సత్యం, మాలమహానాడు పిల్లి సుధాకర్, కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, జనసమితి నేతలు శ్రీధర్‌రెడ్డి, రవికాంత్, హన్మంత్, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని చంపేలా కేంద్రం కుట్రలు

### షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలి

### బిజెపి, కాంగ్రెస్ పార్టీలవి పగటి కలలే

### జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని భారీ ఎత్తున జరుపుతాం

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** కేం ద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేలా కుట్రలు చేస్తుందని, షెడ్యూల్ ప్రకారం 5 రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుతామని ఈ వేడుకలలో ప్రజలు వెల్లువలా పాల్గొనాలని పిలుపినిచ్చారు. సెప్టెంబర్ 17నాడు మరో సారి అమరులను స్మరించుకుందామని పేర్కొన్నారు. కేంద్రం ఏదో కుట్ర చేస్తూ జమిలి ఎన్నికలపేరుతో గందరగోళం సృష్టించిందని మండిపడ్డారు. అన్ని కుట్రలు చేసి ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలనే కేంద్రం ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. మినీ జమిలి ఎనికలు జరిపేలా కూడా కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు. రాజకీయ పార్టీలను గందరగోళంలోకి నెట్టి న్యూసెన్స్ చేస్తూ కేంద్రం గట్టు ఎక్కాలనే దురాలోచనలో ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తెలంగాణ ప్రజలు కెసిఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ఆరోపణలు చూస్తుంటే నవ్వువస్తుందని కెసిఆర్ మంత్రివర్గంలో ద్రోహులు ఉన్నారని అంటున్న కాంగ్రెస్ ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కాంగ్రెస్‌లో తెలంగాణ ద్రోహులు తెలంగాణ వ్యతిరేకులు చేరారని షరి ్మల కూడా కాంగ్రెస్‌లో చేరుతుందన్నారు. కెటిఆర్ సమర్థుడు, గొప్పగా చదువుకున్నవ్యక్తి వల్లనే ఆయనపై అనవసర ఆరోపణలు చేయడం కాంగ్రెస్‌కు తగదన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలవి పగటి కలలే బిఆర్ఎస్ వల్లనే సుస్థిరమైన పాలన ఉంటుందని తెలిపారు.

# కౌలురైతుపై కనికరం చూపని ప్రభుత్వం

### ఇందిరమ్మభరోసాతో ఏడాదికి ఎకరాకు 15వేల ఆర్థిక సహాయం

### ఉపాధిహామీ కింద 12వేల కూలిడబ్బులు


### కౌలురైతుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** తెలంగాణలో 22 లక్షల మంది కౌలురైతులు సాగు చేస్తున్నా ప్రభుత్వం వారిపై కనికరం చూపడంలేదని బ్యాంకులు ఋణాలు ఇవ్వకపోవడంతో వడ్డీవ్యాపారుల చేతిలో పడి అప్పుల ఉబిలో కూరుకుపోయి ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కౌలురైతులకు రేవంత్‌రెడ్డి బహిరంగలేఖ రాస్తూ గుంట జాగలేకపోయినా ఎవుసంపై మమకారంతో భూమిని కౌలుకుతీసుకొని సాగు చేస్తున్నా మీకు ప్రభుత్వం నుంచి ఏలాంటి ఆదరణ మద్దతు దక్కడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటరుణాలు, పెట్టుబడి సాయం పంటనష్టపరిహారం వంటి అందుకోలేక పోతున్నారు. రైతుబంధ పథకం వర్తించక వెక్కిరిస్తూ వుంటే కౌలు రైతు వేదనతో గడుపుతున్నారని అయన వర్ణించారు.ఆత్మహత్య చేసుకునే రైతుల్లో 80శాతం మీలాంటి కౌలురైతులు వున్నారని ఆయన తెలిపారు. పాషాణ హృదయం కలిగిన కెసిఆర్ పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలురైతుకు ఏలాంటి వసతులు కల్పించనంటూ శాసనసభ వేదికపైనే కెసిఆర్ కుండబద్దలు కొట్టి చెప్పారని ఆయన గుర్తుచేశారు.గత ఏడాది రాహూల్‌గాంధీ సమక్షంలో వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించిన విధంగా రైతుభరోసా పథకం తెచ్చి కౌలురైతుకు ప్రతి ఎకరాకు ఏడాదికి 15వేల పెట్టుబడి సహాయం చేస్తామని ఆయన తెలిపారు. ఉపాధిహామిలో వారి పేర్లు నమోదు చేసి ఏడాదికి 12వేలరూపాయలు ఇస్తామని కౌలురైతుకు లేఖలో రేవంత్ గుర్తుచేశారు. రైతు పండించిన పంటకు మెరుగైన గిట్టుబాటుధర ఇచ్చి కొనుగోలు చేస్తామని ఆయన లేఖలో పేర్కొన్నారు. నాణ్యతకలిగిన భీమా పథకం తెచ్చి నష్టపరిహారం అందేలా చేస్తాం. రైతులపై కాంగ్రెస్‌కు వున్న చిత్తశుద్దికి నిదర్శనం వరంగల్ డిక్లరేషన్, రాష్ట్రప్రభుత్వం ఇంకా ఏదో చేస్తుందనిఆశలు పెట్టుకోకండి. తెలంగాణలో రైతును రాజుచేయడమే కాంగ్రెస్‌లక్ష్యం, రాబోయే వంద రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది మీరుఅధైర్యపడకండి, మీ తలరాతను మారుస్తాం, తెలంగాణలో రైతురాజ్యం స్థాపన చేస్తాం.వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతి మాటా అమలు చేసి తీరుతాం, సాగు చేసే రైతుల కష్టాలు తీరుస్తాం. కౌలు రైతును ఆదుకోకుండా కెసిఆర్ గాలికి వదిలేశాడు విధానరాహిత్యం కారణంగా తెలంగాణలో వ్యవసాయం దయనీయంగా తయారైంది రైతులు ఘోరంగా నష్టఎపోతున్నారు అందుకే మేం మీకుభరోసా కల్పించి బాసటగా వుంటామని ఆయన లేఖలో రైతుకు వూరట కల్పించారు.

# ప్రత్యేకపార్లమెంటు సమావేశాల అజెండా విడుదల

### సిఇసి నియామక బిల్లుతోపాటు మరికొన్ని బిల్లులకోసమే

### స్వాతంత్య్రం సిద్ధించిన 75ఏళ్లకు గుర్తుగా అమృత్‌కాల్ సమావేశాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** కేంద్ర ప్రభుత్వం ఈనెల 18 నుంచి 22 వరకూ నిర్వహించ తలపెట్టిన పార్లమెంటు ప్రత్యేకరసమావేశాల అజెండాను వెల్లడించింది. ఇప్పటివరకూ అత్యంత గోప్యంగా ఉంచాల్సి న అవసరం ఏంటని పట్టుబట్టిన ప్రతిపక్షాలకు జవాబుగా అజెండాను విడుదలచేసింది. 18న ప్రారంభం అయ్యే తొలిరోజు సమావేశాల్లో 75 ఏళ్ల పార్లమెంటరీప్రయాణంపై చర్చించనున్నట్లు లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాలు వేరువేరు బులిటెన్లు విడుదలచేసాయి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎన్నికల కమిషనర్ల నియామకాలను నియంత్రించేలా కేంద్రప్రభుత్వం కొత్త బిల్లును ఆగస్టు 10న రాజ్యసభలోప్రవేశపెట్టింది. నియామక ప్యానెల్‌లోప్రధానమంత్రి లోక్‌సభలో ప్రతి పక్షనేత, ప్రధానినామినేట్‌చేసిన కేంద్రకేబినెట్‌మంత్రి ఒకరు సభ్యులుగా ఉంటారని బిల్లులోపేర్కొన్నారు. అఅయితే ఈ కమిటీనుంచి సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌ను తొలగించడంతో ఈనియామకప్రక్రియ వివాదాస్పదంగా మారింది. ఆ బిల్లుతోకలిపి నాలుగుముఖ్యమైన బిల్లులను ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ది అడ్వకేట్స్ సవరణబిల్లు, దిప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుల గురించి చర్చిస్తారని సమాచారం. వీటిని ఆగస్టు 3న రాజ్యసభలో ఆమోదించారు. మరోవైపు ది పోస్టాఫీసు బిల్లు 2023పై చర్చకు రాజ్యసభ ఎంపిలు సన్నద్ధమయ్యారు. ఉమ్మడిపౌరస్మృతిపై ఇప్పటివరకూ కేంద్రప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. 18న పాతభవనంలోనే పార్లమెంటుప్రత్యేక సమావేశాలు ప్రారంభం అవుతాయి. వినాయక చతుర్థిని పురస్కరించుకుని 19 నుంచి కొత్తపార్లమెంటుభవనంలో సమావేశాలు జరుగుతాయి. స్వాతంత్య్రం సిద్ధించిన 75 ఏళ్ల భారతావనిలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థలో సాధించిన విజయాలు కార్యాచరణ కొత్త పద్ధతులు వంటి వాటిపై చర్చించేందుకు ఈసమావేశాలు వేదికఅ వుతున్నాయి. సమావేశం అజెండాను అధిగమించి ఎక్కడా చర్చలుజరిపేందుకు వీలులేదని కేంద్రంప్రకటించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన్, ఉమ్మడిపౌరస్మృతిబిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులపై చర్చకోసమే ఈ ప్రత్యేకసమావేశాలు అని విపక్షాలనుంచి భారీ ఎత్తునప్రచారంజరిగింది. వీటన్నింటినీ పటాపంచలుచేస్తూ ఉభయసభల సచివాలయాలు ఇపుడు అజెండా బులిటెన్లు విడుదలచేసాయి. 1997 ఆగస్టు 15న కూడా ఇదేవిధంగా భారత్‌కు స్వాతంత్య్రం సిద్ధించి 50 ఏళ్లు అయిన సందర్భంగా ప్రత్యేక సమావేశాలు జరిపారు. ఇదిలా ఉంటే సోనియా గాంధీనుంచి వచ్చిన ఒత్తిడిమేరకే ప్రభుత్వం అజెండాను విడుదలచేసిందని అన్నారు. ఈప్రత్యేకసమావేశాల్లో అజెండానుచూస్తే సాధించేది ఏమీలేదని తెలుస్తోందని, నవంబరులోప్రారంభం అయ్యే శీతాకాల పార్లమెంటు సమావేశాలవరకూ వేచిచూడాల్సి ందేననికాంగ్రెస్ కార్యదర్శి మీడియా ఇన్‌ఛార్జి జైరామ్‌రమేష్ అన్నారు. ఇండియా కూటమి పార్టీలు ఇప్పటికే సిఇసి బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ అజెండా ఒక కేవియట్ మాత్రమేనని, సమగ్ర అజెండాగా భావించలేమని, ఇదే బిజెపి మురికిరాజకీయాలని టిఎంసి సభ్యుడు డెరెక్ ఓబ్రెయిన్ అన్నారు.

# గాలిలోకి లేచిన కుర్చీలు..చేతుల్లోకి వచ్చిన చెప్పులు

### ఖమ్మం కాంగ్రెస్ ఆఫీసులో మళ్లీ గొడవ

### దయానంద్, మానవతారాయ్ వర్గాల మధ్య తోపులాట

### పదిమందిని వేసుకొచ్చి గొడవ చేస్తే సీటు రాదు : రేణుకా చౌదరి హెచ్చరిక







బుధవారం ఖమ్మం కాంగ్రెస్ సభలో వాగ్వాదాలు

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:** కాంగ్రెస్ విజయభేరి సన్నాహక సమావేశంలో కార్యకర్తలు మళ్లీ గొడవపడ్డారు. బుధవారం ఖమ్మంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సన్నాహక సమావేశం జరిగింది. డాక్టర్ మట్టా దయానంద్ సతీమణి డాక్టర్ రాగమయిని చూసి మానవతారాయి వర్గం కార్యకర్తలు బీసీ బీసీ అంటూ నినాదాలు చేశారు. దాంతో దయానంద్ వర్గీయులు వారితో వాగ్వాదానికి దిగారు. అది కాస్త ముదిరి కుర్చీలు విసురుకునే వరకు వెళ్ళింది. పరిశీలకుల సమక్షంలోనే ఖమ్మం డిసిసి ఆఫీసులో దయానంద్ వర్గీయులు ఆగ్రహంతో కుర్చిలతో పాటు కొందరు చెప్పులు కూడా విసిరారు. వేదికపై ఉన్న రేణుకా చౌదరి కొద్దిసేపు బయటికి వెళ్లిపోయారు. హాల్‌లో తీవ్ర గందరగోళ పరిస్థితులు కొద్దిసేపు కొనసాగాయి. ఆ తరువాత సర్దుమనిగిన తర్వాత రేణుక చౌదరి, పరిశీలకులు, నాయకులు మళ్లీ వచ్చి కూర్చున్నారు.

**రాగమయిని చూసి గేలి చేయడమే గొడవకు కారణం:** డాక్టర్ మట్టా దయానందుకు ఇప్పటివరకు ఉన్న ఎస్సీ సర్టిఫికెట్‌ను ఇటీవల రద్దు చేస్తూ ఆయనను బీసీగా పరిగణిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే దానిపై ఆయన న్యాయపోరాటానికి వెళుతున్నారు. దయానందును బీసీగా పరిగణించినా ఆయన సతీమణి డాక్టర్ మట్టా రాగమయి మాత్రం ఎస్సీనే. ఎస్సీ రిజర్వేషన్లు ఉన్న సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ తమకు కేటాయించాలని దయానంద్ కోరుతున్నారు. కాగా మానవతారాయి కూడా సత్తుపల్లి నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. ఇరు వర్గాలు బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య సమావేశం ఉండటంతో ఖమ్మం వచ్చారు. అయితే దాదాపు 200 నుంచి 250 మందికిపైగా మట్టా దయానంద్ వర్గీయులు దాదాపు 80 కార్లలో ఖమ్మం చేరుకున్నారు. మానవతారాయి వెంట కొద్ది మంది మాత్రమే ఉన్నారు. కానీ ఆ కొద్దిమంది మట్టా రాఘమయిని చూడగానే బీసీ బీసీ అంటూ నినాదాలు చేయడం ఇక్కడ గొడవకు కారణమైంది. ఆమెను గేలు చేస్తున్నారనే ఉద్దేశంతో దయానంద్ వర్గీయులు కుర్చీలువిసిరారు. మానవతారాయ్ వర్గీయులపై ముష్టి ఘాతాలకు దిగారు. దీంతో సమావేశం గందరగోళంగా మారింది.

**పదిమందిని వేసుకొని వచ్చి గొడవ చేస్తే నేనే బుర్ర బద్దలు కొడతాను : రేణుక చౌదరి:** నిత్యం ప్రజలతో ఉండి ప్రజా సంబంధాలు కలిగి క్షేత్రంలో పనిచేసే నాయకులకి గుర్తింపు ఉంటుందని పదిమందిని వేసుకొని వచ్చి గొడవ చేస్తే కాంగ్రెస్ పార్టీ టికెట్ రాదని రేణుక చౌదరి ఘాటుగా స్పందించారు. మానవతారాయి వర్గీయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గొడవలు చేయడం వల్ల ప్రయోజనం లేదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సత్తుపల్లిలో కాంగ్రెస్‌ని గెలిపించి సత్తా చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఇలా గొడవలు చేస్తే ఎవరో కొట్టడం కాదు తానే బుర్ర బద్దలు కొడతాను అంటూ హెచ్చరించారు.

**సత్తుపల్లి నుంచి 5వేల మందిని హైదరాబాద్ సభకు తీసుకొస్తాం: రాగమయి**
ఈనెల 17న హైదరాబాదులో జరిగే విజయభేరి బహిరంగ సభకు సత్తుపల్లి నుండి తమ వంతుగా 500 మందికి తగ్గకుండా జనంతో వస్తామని మట్టా రాగమయి చెప్పారు. సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎవరికి సీటు ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి గెలిపిస్తామని కూడా ఆమె ప్రకటించారు. సన్నాహక కార్యక్రమంలో పార్లమెంటు అబ్జర్వర్ మహమ్మద్ ఆరిఫ్ నసీం హమ్మద్ మాట్లాడుతూ.. అందరూ కలిసి పనిచేయాలని, ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ గెలుచుకునేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఓటేదుల్లా కొత్త వాల్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు ఎండి.జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతనాగ్‌లో ఎన్‌కౌంటర్

### ముగ్గురు ఆర్మీ అధికారుల మృతి




**శ్రీనగర్, సెప్టెంబరు 13:** జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌జిల్లాలోజరిగిన ఎన్‌కౌంటర్‌లెఓ ముగ్గురు ఆర్మీ అధికారులు నేలకొరిగారు. ఈప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారన్న సమాచారంతో భారీ ఎత్తున గాలింపుచర్యలుచేపట్టిన భద్రతా దళాలకు మిలిటెంట్లు కాల్పులుజరపడంతో ప్రతిగా రక్షణవ్యూహంతో ఆర్మీ సిబ్బంది కాల్పులుజరిపారు. ఈ ఎదెరుకాల్పుల్లోనే కల్నల్ మన్‌ప్రీత్‌సింగ్; మేజర్ ఆశీష్ ధోన్‌చాక్, జమ్ముకాశ్మీర్ పోలీస్‌శాఖ డిఎస్‌పి హుమాయూన్‌భట్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ఆ తర్వాత ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందారని ఆర్మీ అధికారులు వెల్లడించారు. విపరీతంగా రక్తస్రావం కావడంతోనే మృతిచెందారన్నారు. రాష్ట్రీయరైఫిల్స్ యూనిట్‌లో కల్నల్‌సింగ్‌పనిచేస్తున్నారు. ముందుండి తన టీమ్‌నునడిపిస్తూ ఉగ్రవాదులపై దాడికి దిగాడని, దీనితో ఉగ్రవాదులు ముందు ఆయనపైనే కాల్పులకు తెగడినట్లు సిబ్బంది తెలిపారు. ఉగ్రవాదులు సంచరిస్తున్నారన్న అనుమానంతో అనంత్‌నాగ్‌లోని గారోల్‌ప్రాంతంలో 12,13 తేదీల్లో విస్తృత గాలింపుచర్యలుచేపట్టారు.

రాత్రివేళల్లో గాలింపును నిలిపివేసారు. తిరిగి బుధవారం ఉదయమే గాలింపుచర్యలుచేపట్టారు. ఒక స్థావరంలో నక్కి ఉన్నట్లు సమాచారం అందడంతో ముట్టడించిన భద్రతా బలగాలపై కాల్పులుజరిపారు. ఎన్‌కౌంటర్‌లో గాయాలపాలయిన వారిని తరలించేందుకు ఆర్మీ హెలికాప్టర్లు ఆప్రాంతానికవ ఇచ్చాయి. డిజిపి, ఎడిజిపి 15 కార్ప్స్ కమాండర్ ఎన్‌కౌంటర్‌ప్రాంతానికి చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీతదితరులు ఆర్మీ అధికారుల మృతిపట్లప్రగాఢ సంతాపం ప్రకటించారు. వారి త్యాగాలను దేశం ఎన్నటికీ మరువబోదని పేర్కొన్నారు. సంతాపాలు తెలిపినవారిలో శ్రీనగర్ మేయర్ జునైద్ ఆజమ్‌మట్టు తన సంతాపసందేశంలో ఉగ్రమూకల దాడిలో జమ్ముకాశ్మీర్ డిఎస్‌పి ప్రాణత్యాగంచేసారని, ఆయనసేవలు మరువలేనివని పేర్కొన్నారు.

# కిషన్‌రెడ్డి దీక్ష భగ్నం

≫ వెంటనే ఆయనను స్థానిక ఆసుపత్రికి తరలించ ప్రాథమిక చికిత్స అందింపచేశారు. కాగా, ఇందిరా పార్కులో బిజెపికి పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఆరా తీశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి అమిత్‌షా ఫోన్ చేశారు. కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయడం, పోలీసుల తోపులాటలో బిజెపి కార్యకర్తలు, నేతలు గాయపడటంపై కిషన్‌రెడ్డిని అమిత్‌షా అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ ప్రభుత్వంపై పోరాటాన్ని కొనసాగించాలని దీనికి కేంద్ర పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుద్యోగులకు కెసిఆర్ చేసిన మోసాన్ని నిరసిస్తూ నిరాహార దీక్ష చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని దీక్షాస్థలి నుంచి అక్రమంగా తరలించడాన్ని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్ ఖండించారు.పోలీసులు అక్రమంగా వ్యవహరించారని, జెడ్ కేటగిరీ భద్రత ఉన్న వ్యక్తితో ఇలాగేనా వ్యవహరించేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు అక్రమ అరెస్టులకు నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాపంగా అన్ని జిల్లాలు, మండల కేంద్రాల్లో బిజెపి నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించింది. అంతకు ముందు ఉదయం నుంచి జరిగిన నిరహార దీక్షలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులను దగా చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రభుత్వ వైఫల్యాలు, నిరుద్యోగ సమస్యలపై 24 గంటల నిరాహార దీక్షను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువతను కేసీఆర్ మోసం చేశారని, తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న 1200 మంది అమరుల ఆత్మలు నేడు క్షోభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికంటే రాష్ట్రం కోసం ముందుగా పెట్రోలు పోసుకున్న కేసీఆర్ కుటుంబానికి చెందిన వ్యక్తికి ఇప్పటి వరకు అగ్గిపెట్టె దొరకలేదని ఎద్దేవా చేశారు. నీళ్లు, నిధులు నియామకాల పేరుతో అధికారం చేపట్టిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏండ్ల తరబడి ఉద్యోగాలు ఇవ్వకుండా, నోటిఫికేషన్లు ఇవ్వకుండా కోర్టు కేసులతో నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని, రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగులు తిండిలేని స్థితిలో ఉన్నారని, వారికోసం ఈరోజు బీజేపీ దీక్ష చేపట్టిందని తెలిపారు. తల్లి తండ్రుల వద్ద ఉన్న బంగారం అమ్మి, అప్పులు తీసుకుని నగరంలో కోచింగ్ తీసుకుని పరీక్షలు రాస్తే ప్రభుత్వ పెద్దల అవినీతి, కేసీఆర్ చేతకానితనం వల్ల ప్రశ్నా పత్రాలు లీకై, 35 లక్షల మంది నిరుద్యోగ యువత బతుకులు ఆగమయ్యాయని మండిపడ్డారు. దీనిపై గతంలో మా అధ్యక్షులు బండి సంజయ్ పోరాటం చేస్తే ఆయన మీద కేసులు పెట్టారని, అవినీతి, కుంభకోణాలు మీవి, కేసులు మాత్రం మామీదా అని ప్రశ్నించారు. ఉద్యోగం ఇస్తా, ఉద్యోగం ఇవ్వకుంటే నెలకు 3,016 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తా అన్నారుగా ఉద్యోగాలు ఏమయ్యాయి, నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ అనే పదం ఉండదు, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని, హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పి మోసం చేయటం వల్లనే మొన్న రవీందర్ అనే హోంగార్డు ఆత్మహత్య చేసుకున్నారని, రవీందర్‌ది ఆత్మహత్య కాదని, అది బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. మూతపడ్డ పరిశ్రమలు తెరుస్తామని, ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు కానీ ఒక్క పరిశ్రమ కూడా తెరవలేదని, ఎవరైనా రాష్ట్రంలో వ్యాపారం చేయాలంటే, సంస్థలు ప్రొడక్షన్ చేసుకోవాలన్నా బీఆర్ఎస్ నాయకులకు వాటాలు ఇవ్వనిదే ఇక్కడ కొత్త పరిశ్రమలు పెట్టే పరిస్థితి లేదని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ నేడు అప్పులపాలై, దివాళా స్థితికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కృషితో నేడు ప్రపంచంలో అనేక దేశాలు మన దేశంలోని అనేక రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మేమే తెస్తున్నామంటూ చంకలు గుద్దుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పది లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తూ, ప్రతి నెల 70 వేల మందికి స్వయంగా నరపధాని మోదీనే ఉద్యోగ నియామక పత్రాలు అందచేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కుటుంబం, మంత్రులు జిల్లాలలో పర్యటించాలి అంటే నిరుద్యోగులను, యువతను అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఏ యువత వీరోచితంగా పోరాడారో, మీకు అధికారం రావటం కోసం ఏ యువత మీకు అండగా ఉన్నారో, ఆ యువత నేడు కళ్లు తెరిచారని, వచ్చే ఎన్నికలలో మీ పార్టీని, మీ ప్రభుత్వాన్ని పాతరేసేందుకు యువత సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. నిరుద్యోగ యువత పక్షాన బీజేపీ యువమోర్చా నిరంతరం పోరాడుతూనే ఉందని, నిరుద్యోగులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతను మోసం చేయటంలో బీఆర్ఎస్, కంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, రాబోయే ఎన్నికలలో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పి బీజేపీకి అధికారం ఇవ్వాలని కోరారు. అనంతరం తరుణ్‌చుగ్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యపై తాము చేస్తున్న పోరాటంతో అయినా చెవిటి, గుడ్డి అయిన కేసీఆర్ సర్కార్ మేల్కొనాలని అన్నారు. పదిఏండ్లుగా కేసీఆర్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని, ఇప్పటికైనా ఆ కుటుంబ పార్టీని పారద్రోలాలని పిలుపునిచ్చారు. కేసీఆర్‌ది సిగ్గు లేని పాలన అని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఏమయ్యాయో, దళిత బందు ఎవరికి ఇచ్చారో అందరికీ తెలుసని అన్నారు. పదవులు అన్నీ కుటుంబ సభ్యులకు ఇచ్చుకుని, తెలంగాణ కోసం పోరాడిన వారికి ఏం చేశారని ప్రశ్నించారు. దేశంలో ల్యాండ్ మాఫియా జరుగుతున్న రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, దీని వెనుక కేసీఆర్ హస్తం ఉందని ఆరోపించారు. యువత కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అని, యువతకు, నిరుద్యోగులకు అండగా బీజేపీ ఉంటుందని హామీ ఇచ్చారు. బండి సంజయ్ మాట్లాడుతూ ఇక్కడ ఉద్యోగాలు లేక, అమెరికాలో తెలంగాణ యువకులు హోటళ్లలో పనిచేస్తున్నారని, వారి దుస్థితికి కేసీఆర్ కారణమని వారు వాపోతున్నారని అన్నారు. తల్లి తండ్రులను బాధపెట్టటం ఇష్టం లేక అనేక మంది యువత ఉద్యోగాలు చేస్తున్నామని అబద్ధాలు చెబుతూ బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మంత్రులకు అధికారాలు లేవు, కేసీఆర్ మోచేతి నీళ్లు తాగే పదవి విరమణ పొంది, సలహాదారులుగా కొనసాగుతున్న వారికే అధికారాలు ఉన్నాయని ఆరోపించారు. జమిలి వస్తే మోదీ చరిష్మా ముందు తమను పట్టించుకోరని కేసీఆర్ భయపడుతున్నాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బాత్రూంలో మందు తాగి, తిని, దీక్ష చేశారని, ఇలాంటివి బీజేపీ దీక్షలో కూడా జరుగుతాయేమోనని చూసేందుకు ఇంటెలిజెన్స్ మొత్తాన్ని హైదరాబాద్‌లో దించారని అన్నారు. కిషన్‌రెడ్డికి కేసీఆర్ లాగా మందు అలవాటు లేదని, పత్తాలు ఆడే అలవాటు లేదని అన్నారు. తెలంగాణ రాకముందు అధికారికంగా విమోచన దినోత్స వాలు జరపాలని డిమాండ్ చేసిన కేసీఆర్ ఇప్పుడు ఓవైసీకి కోసం రావద్దని సమైక్యత దినోత్స వం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే నని, అందుకే వారికి పూర్తి మెజారిటీ రాక, ఎన్నికల తరువాత ఒక్కటవుతాయని అన్నారు. యువత బీజేపీకి అవకాశం ఇవ్వాలని, మీరు ఓట్లు వేయకుండా ఇంట్లో కూర్చుంటే మళ్లీ అధికారంలోకి కుటుంబపార్టీ వస్తుందని, మళ్లీ బాధలు తప్పవని హెచ్చరించారు.

## నేడు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ప్రధాని మోడీ పర్యటన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రధాని నరేంద్రమోడీ ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్‌లలో గురువారం పర్యటించనున్నారు. మధ్యప్రదేశ్‌లో 50,700 కోట్ల రూపాయల కుపైగా విలువ కలిగిన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. బీనా రిఫైనరీలో పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన, నర్మదాపురంలో పవర్ అండ్ పునరుత్పత్తి ఇంధన ఉత్పత్తిజోన్‌కు రత్‌లామ్‌లో మెగా ఇండస్ట్రియల్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఇండోర్‌లో రెండు ఐటి పార్కులతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆరు కొత్త ఇండస్ట్రియల్‌పార్కుఉలకు కూడా శంకుస్థాపనచేస్తారు. అలాగే ఛత్తీస్ ఘర్‌లో సుమారు 6350 కోట్ల రూపాయల విలువైన ప్రధాన రైలు ప్రాజెక్టులను ప్రజలకు అంకితంచేస్తారు. అలాగే తొమ్మిది జిల్లాల్లో క్రిటికల్ కేర్ బ్లాక్స్‌కు శంకుస్థా పనచేస్తారు.

ఇదే కార్యక్రమంలో మరో లక్ష సికిల్‌సెల్‌కౌన్సిలింగ్‌కార్డులు కూడా ప్రధాని పంపిణీచేస్తారు. మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలమధ్య సమతుల్య అభివృద్ధికి సమాన ఉద్యోగ అవకాశాలకు ప్రోత్స హం అందించాలన్న లక్ష్యంతో సుమారు 310 కోట్లరూపాయల ఖర్చుతో శాజాపూర్, గుణ, మావూగంజ్, ఆగర్‌మాల్వా, నర్మదాపురం, మక్సీలలో కొత్తగా పారిశ్రాశామిక వాడలను అభివృద్ధిచేస్తున్నారు. ఈప్రాజెక్టుకు కూడా మోడీ శంకుస్థాపనచేస్తారు.



టూర్ ఫొటో : ప్యారిస్‌లో రామ్‌చరణ్, ఉపాసన

## బాలనటుడు నుంచి హీరోగా...
# కెరీర్‌లో 20 ఏళ్లు కంప్లీట్

బాలనటుడిగా.. కెరీర్ మొదలుపెట్టి విశ్వకార్తికేయ నేటితో 20 ఏళ్ల పూర్తి చేసుకున్నారు. బాలకృష్ణ, రాజశేఖర్, బాపు, రాజేంద్రప్రసాద్ ఇలా ఎంతో మంది వద్ద చైల్డ్ ఆర్టిస్టుగా పనిచేశాడు.. బాలనటుడిగా దాదాపు 50కి పైగా చిత్రాల్లో నటించార.. ఆయన నటించిన చిత్రాల్లో గోరింటాకు, జానకి వెడ్స్ శ్రీరామ్, విష్ణు, లేత మనసులు, శివశంకర్, అదినాయకుడు, వంటివి



ఉన్నాయి.. నంది అవార్డు, అంతర్జాతీయ అవార్డుల సొంతం చేసుకున్నారు. జైసేన చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చారాయన.. ఇపుడు కలియుగదైవం పట్టణంలో అంటూ ఓ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ప్రొడక్షన్స్ అధినే తలు డాక్టర్ కె.చంద్ర ఓబుల్‌రెడ్డి, జీ మహేశ్వరరెడ్డి , కట్టం రమేష్ సంయుక్తంగా కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఈ మూవీలో ఆయూష్ పటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రమాకాంత్‌రెడ్డి ఈసినిమాతో దర్శకు డిగా పరిచయం అవుతన్నారు. ఇప్ప టికే రిలీజ్ అయినటైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. సింగిల్‌షెడ్యూల్‌లోనే సినిమాను పూర్తి చేయబోతున్నారు. కాగా,ఎన్త అవర్.. అనే పాన్‌ఇండియా మూవీలో విశ్వకార్తికేయ ఇపుడు ఫుల్ బిజీగా ఉన్నారు. యాక్షన్ అడ్వెంచర్‌గా ఉండనుంది. రాజు గుడిగుంట్ల దర్శక, నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ‘అష్టదిగ్బంధనం’ ట్రైలర్ రిలీజ్

ఎంకెకెవె ఫిలిం ప్రొడక్షన్ సమర్పణలో బాబా పిఆర్ దర్శకత్వంలో మనోజ్‌కుమార్ అగర్వాల్ నిర్మించిన చిత్రం అష్టదిగ్బంధనం... సూర్య , విషిక జంటగా నటించారు.. ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు సాయి



రాజేష్ ముఖ్యఅతిథిగా ట్రైలర్‌ను విడుదల చేశారు. సినిమా ఈనెల 22న విడుదల కానుందని తెలిపారు. టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉందన్నారు మంచి సస్పెన్స్ ఉందన్నారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత మనోజ్‌కుమార్, దర్శకుడు బాబా పిఆర్. హీరోసూర్య, హీరోయిన్ విషిక తదితరులు మాట్లాడారు.

# ‘రాక్షస కావ్యం’ నుంచి అమ్మ పాట లిరికల్ సాంగ్

అభయ్ నవీన్, అన్వేస్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాక్షస కావ్యం. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్ ఫింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్‌పై దామురెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు.. నవీన్‌రెడ్డి,



వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్... ఈచిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందిస్తున్నారు.. అక్టోబర్ 6న ఈసినిమా ప్రేక్షకు ల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. తాజాగా సినిమా నుంచి అమ్మపాట లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. మిట్ట పల్లి సురేందర్ సాహిత్యం అందించారు. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి తెరకెక్కించారు. కొత్త తరహా చిత్రంగా ఉండనుంది అక్టోబర్ 6న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.




# ‘అతిథి’ వెబ్‌సిరీస్ ప్రీరిలీజ్ ఈవెంట్

వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్ రోల్‌లో నటించిన వెబ్‌సిరీస్ అతిథి.. రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో ఈనెల 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. యాక్టర్



రవివర్మ, యాంకర్ వెంకీ కాకుమాను. దర్శకుడువైజీ భరత్, సినిమాటోగ్రాఫర్ మనోజ్, హీరోయిన్ సియా గౌతమ్, సంగీత దర్శకుడు కపిల్, హీరోయిన్ అవంతిక మిశ్రా, హీరో వేణు మాట్లాడారు.

# ‘తంతిరం’ మూవీ రిలీజ్ డేట్

కొంతకాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండాకంటెంట్ ఉంటే చాలు కలకలం సృష్టింస్తున్నాయి.. ఈ క్రమంలోనే రూపొందిన చిత్రం తంతిరం... తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు.. దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది... ఈ తంతిరం హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథా చిత్రంగా, భార్యభర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది.. ఉత్కంఠ



రేకెత్తిస్తూ రక్తి కట్టిస్తుంది... థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో నవతరం నటీనటులతో తీసిన సినిమా కంటెంట మాత్రమే నమ్మిన నిర్మాతఎక్కడా రాజీపడకుండా నిర్మించారు.. దర్శకుడు మాట్లాడుతూ,టీం అంతా కష్టపడిందన్నారు. ప్రియాంక శర్మ మాట్లాడుతూ, నా లైఫ్‌లో చాలా పెద్ద మూవీ అవుతుంద న్నారు.. అందరినీ అలరిస్తుందన్నారు.శ్రీకాంత్ గుర్రం మాట్లాడుతూ,ఈ సినిమా ప్రతిఒక్కరికీ గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ కంద్రగుల మాట్లాడుతూ, ఈనెల 22న విడుదల అవుతుందన్నారు.

# విక్రాంత్ ‘స్పార్క్ లైఫ్’ సాంగ్

విక్రాంత్, మెహరీన్ ఫిర్జాదా, రుక్సార్ థిల్లాన్ నటించిన భారీ బడ్జెట్ మూవీ స్పార్క్స్ లైఫ్... యాక్షన్‌థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది..హీరోగా నటిం చటంతో పాటు విక్రాంత్ కథ ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మించారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబో తోంది. మలయాళ దర్శకుడు హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా మొదటి పాటను విడుదల చేశారు. విశాఖలో ఓ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. విక్రాంత్, రుక్సార్‌పై ఈపాటను చిత్రీకరించారు.విజువల్‌గా చాలా బాగుంది.



టీజర్ ఇప్పటికే అంచనాలను పెంచేసింది. నవంబర్ 17న ఈచిత్రం విడుదల కానుంది. షూటింగ్ పూర్తిచేసుకుంది. గురు సోమసుందరం విలన్‌గా నటిస్తున్నారు. నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, సత్య, బ్రహ్మాజీ, శ్రీకాంత్ అయ్యంగార్ నటిస్తున్నారు.తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కాబోతోంది.

# ‘చాంగురే బంగారు రాజా’ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్‌లో మరో కాన్సెప్ట్ చిత్రం చాంగురే బంగారు రాజా.. సెప్టెంబర్ 15న విడుదల కానుంది... సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఫ్రేమ్‌బైఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తున్నారు.కార్తీక్ రత్నం హీరోగా నటిస్తు న్నారు.. గోల్డీ నిస్సీ హీరోయిన్...ఈసందర్భంగా హీరోయిన్ గోల్డీ నిస్సీ మీడియాతో మాట్లా



దారు.. నేను తెలుగమ్మాయిని.. ఇంజనీరింగ్ చదువుకునే రోజులు నుంచి నటనపై ఆసక్తి ఉండేది. కొన్ని షార్ట్‌ఫిల్మ్స్ చేశాను. సినిమా ఆడిషన్స్ ఇచ్చాను. రవితేజగారి ప్రొడక్షన్‌లో సినిమాకు ఆడిషన్స్ జరుగుతున్నపుడు వెళ్లాను. అందులో సెలక్ట్ అయ్యాను.. ఇది నా తొలి బిగ్ చిత్రం. మా అమ్మ చాలా ప్రోత్సహించింది.ఇందుకు ఆమెకు థాంక్స్ చెప్పాల్సిందే.. ఇందులో అన్ని పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. నా పాత్ర మొదటి నుంచి చివరి వరకూ ట్రావెల్ అవుతుంది. నలుగురి కోణంలో చూపించే కథ. ఇందులో అన్నీ పాత్రలు కీలకంగా ఉంటాయి. రవితేజగారి నిర్మాణంలో సినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నాను.. ఇందులో నాపాత్ర కూడ చాలా బాగుంటుంది. భవిష్యత్‌లో మంచి కంటెంట్ ఉన్న కథలు వస్తే అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. షూటింగ్ పూర్తయ్యాక రవితేజ గారిని కలిశాక ఏం మాట్లాడలేకపోయాను. ఆయన మాత్రం సినిమా చూశాను అందరూ చాలా బాగా చేశారని అన్నారు.. నువ్వు కొత్త అయినా భయం లేకుండా నటించావ్ అని మెచ్చుకున్నారు.. చాలా ఆనందంగా అన్పించింది. నటిగా ప్రయోగాత్మక చిత్రాలు చేయాలని ఉంటుంది.. అన్ని రకాల పాత్రలతో అలరించాలని ఉంది.

**విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెదకాపు 1. ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది...ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈనెల 29న ఈచిత్రం విడుదలకానుంది.. డిఓపీగా పనిచేసిన స్టార్ సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు మీడియాతో మాట్లాడారు.**

# నా కెరీర్‌లో గర్వంగా చెప్పుకునే సినిమా



**పెదకాపు 1కథ విన్నపుడు ఏం అన్పించింది?**

శ్రీకాంత్ అడ్డాల తొలిచిత్రం కొత్తబంగారు లోకం చేసేటపుడు మా జర్నీ మొదలైంది. అప్పటి నుంచి ఆయన తనుచేసే కథ గురించిచెప్తారు.. కలిసి చేద్దామని అనుకుంటాం. కానీ డేట్స్ కుదరవు.. పెదకాపు1 వచ్చే సరికి, కొత్తబంగారు లోకంలా ఇదొక డిఫరెంట్ మూవీ.ఎలాగైనా కలిసి చేయాల అవసరమైతే మీ కోసం వెయిట్ చేస్తానని శ్రీకాంత్ అన్నారు.. అయితే నారప్పతో ఆయనలో ఒక కొత్త ట్రాన్స్‌పర్మేషన్ వచ్చింది.. పెదకాపు 1 కథ చెప్పినపుడు కూడ ఇపుడు ట్రైలర్‌లో ఏది చూశామో అంత ఇంటెన్స్‌గా చెప్పారు.. ఇందులో తన నటన కూడ మొదలుపెట్టారు. శ్రీకాంత్ ఇలాంటి ఒక సినిమా డైరెక్టర్ చేసి ఇలాంటి అవుట్‌పుట్ ఇవ్వటం ఒక కెమెరామెన్‌గా నాకు షాక్ ఇచ్చింది.

**ఇలాంటి యాక్షన్ సినిమాలకు డిఓపీగా మీరు కూడా కష్టపడాల్సివస్తుంది కదా?**

కష్టం అనే మాట నేను వాడనండి. పనిచేయటం నాకు చాలా ఇష్టం. నేనే చాలా కష్టపడి పనిచేస్తాను. ఈ కథ కొత్త ప్యాట్రన్, కొత్త కలర్స్, మేకింగ్‌ను డిమాండ్ చేసింది. ఇది నాకు సవాల్‌గా అన్పించింది.

**ట్రైలర్ చూసినపుడు విజువల్‌గా చాలా ఇంపాక్ట్‌గా ఉన్నాయి? ఇలాంటి బెస్ట్ అవుట్‌పుట్‌కి కారణం?**

ఈ విషయంలో క్రెడిట్ దర్శకుడిదే. దర్శకుడిహెల్ప్‌తోనే ఇలాంటి అవుట్‌పుట్ వస్తుంది.. కొత్త బంగారులోకం విజువల్‌కి కూడ ఇలానే మాట్లాడారు.. .చాలా బాగా తీశారని మెచ్చుకున్నారు తర్వాత నేనుచేసిన సినిమాకు అలా మాట్లాడలేదు..మళ్లీ ఇపుడు శ్రీకాంత్‌తో చేసిన గురించి ఇలా మాట్లాడుతున్నారు.. ఇందులో తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే నా గొప్పదనం కంటే డైరెక్టర్ విజన్ ముఖ్యం.

**మీరు స్టార్‌హీరోలతో చేశారు కదా.. విరాట్‌తో చేయటం ఎలా అన్పించింది?**

హీరోస్థానానికి ఎపుడూ గౌరవిస్తాను.. నాకు కథానాయకుడు ముఖ్యం... చిన్నాపెదనద అని కాదు.. ఒక కథతోనాయకుడు గానే చూసాను. ఆ కథానాయకుడు ఎలా ఉండాలో కెమెరామెన్‌గా నాకొక విజన్ ఉంటుంది.. విరాట్‌తో పనిచేస్తున్నపుడు తనుకొత్తవాడు అనే ఫీలింగ్ రాలేదు. అనుభవం ఉన్న నటుడిగానే చాలా అద్భుతంగా చేశాడు.

**ఈ సినిమా షూటింగ్ చేస్తున్నపుడు మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన అంశాలు ఏంటి?**

చాలా ఉన్నాయి... మీరు ట్రైలర్‌లో చూస్తే ఒక అమ్మాయి ఎండిపోయిన చెట్టుకు హ్యాంగ్ చేయబడి కన్పిస్తుంది.. సినిమాలో ఆ సన్నివేశం చాలా కీలకంగా ఉంటుంది. రెండు ఎకరాల పొలం అంది..మొత్తం బురదతో ఉంది. అక్కడ ఒక ఎండిపోయిన చెట్టు పెట్టటం పెద్ద టాస్క్ . ఆ బురదలో క్రేన్‌లు పనిచేయవు.. ఒక చెట్టుని మనుషులు మోయటం ఇంపాజిబుల్ మరి ఎలా పెట్టామనేది మీరు సినిమా చూసిన తర్వాత చెప్తా.

# ‘దిల్‌సే’ విజయం సాధిస్తుంది: బాబీ కొల్లి

రాజా విక్రమ్ ప్రధాన పాత్రలో భరత్‌నరేన్ దర్శకత్వంలోశ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్‌పై శ్రీధం మరిసా నిర్మించిన చిత్రం దిల్‌సే... ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. స్టార్ డైరెక్టర్ బాబీ కొల్లి ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు భరత్ నరేన్ యూనిక్ లవ్‌స్టోరీతో తెరకెక్కించారు. కాన్సెప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంది.



మాస్క్ వేసుకున్న అమ్మాయి ఎవరు ? అనేక్యూరియాసిటీ కల్గిస్తోంది. రాజా విక్రమ్ చక్కటి ప్రతిభకను కనబర్చారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు. టీం చాలా కష్టపడిందన్నారు. రాజా విక్రమ్ మంచినటుడిగా ఎదుగుతాడని అన్నారు. భరత్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో రాజా విక్రమ్, దర్శకుడు భరత్ మాట్లాడుతూ, సినిమా కచ్చితంగా అందరికీ రీచ్ అవుతుందన్నారు.



# చిన్న పొరపాట్లతో పెద్ద అనారోగ్యం

ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అల వాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించు కోవాలో చూద్దామా.

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సి న పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్ధుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగు తుంది. వీటిని ఆపా లంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.

**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సా హంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑

# పేదపిల్లల విద్యాభివృద్ధి సేవలో..

**భర్తతో జీవితం మాత్రమే పంచుకోలేదావిడ. ఆయన సేవనీ పంచుకున్నారు. అందుకే ఆయన చనిపోయినా ఆ ఆశయాన్ని బతికిస్తున్నారామె. ఉన్నదాంట్లో కాదు. ఉన్నదంతా సేవకే వెచ్చిస్తున్నారు. పిల్లలు బాగుంటే.. సమాజానికే కదా మేలంటూ విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు ఇరుకు గిరిజాదేవి.**

పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరమవ్వకూడదు. వసతులు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులూ రాణిస్తారని బలంగా నమ్ముతారు గిరిజాదేవి. అందుకే విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈవిడది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అదుర్రు గ్రామం. ఆర్టీసీలో సూపర్‌వైజర్‌గా చేసి, ఉద్యోగ విరమణ చేశారు. ఈమె భర్త ఐ.ఎల్.నారాయణ ఎస్పీగా పనిచేశారు. సంపాదనలో కొంతభాగం సేవకి ముఖ్యంగా పేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థికసాయం చేసేవారు. పదవీ విరమణ అనంతరం కూడా సాయాన్ని ఆపలేదు. అప్పటిదాకా ఆయన నిర్ణయానికి తోడ్పాటు నిస్తున్న గిరిజాదేవి 2013లో భర్త చనిపోయాక ఆ బృహత్కార్యాన్ని తను కొనసాగిస్తూ వచ్చారు.

**ఇల్లు అమ్మి....** ఈ దంపతులకు పిల్లల్లేరు. పేద విద్యార్థులనే కన్నబిడ్డలుగా భావిస్తున్నారామె. ఆయన సంపాదనలో కొంత వెచ్చిస్తే గిరిజాదేవి మాత్రం ఉన్నదంతా ధారుపోస్తున్నారు.కాకినాడలో ఉన్న డాబా ఇల్లు. బంగారం ఆస్తి అమ్మేసి, అద్దె ఇంటికి మారారు. ఆ వచ్చిన సొమ్ము మొత్తాన్ని సేవకే వినియోగిస్తున్నారు. భర్త పేరిట 'ఐ.ఎల్.నారాయణ ట్రస్టు' ప్రారంభించి.. సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదుర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలకు ఇటీవల రూ.40 లక్షలతో ఆరు తరగతి గదులతో అదనపు భవనాన్ని నిర్మించారు. గతంలోనూ రూ.10 లక్షలతో సైన్సు బోధన కోసం ఓ భవనాన్ని కట్టించి ఇచ్చారు. ఏలూరు పోలీస్ క్వార్టర్స్‌లో రూ.16 లక్షలతో విద్యార్థుల కోసం శాశ్వత వసతి సౌకర్యాన్ని కల్పించారు. కాకినాడలోని ఓ ఆధ్యాత్మిక కేంద్రానికి రూ.12 లక్షలు విరాళం ఇచ్చారు. ఏటా కొంతమంది పేద విద్యార్థులను ఎంపిక చేసి, వారి విద్యాభ్యాసానికయ్యే ఖర్చు భరిస్తున్నారు.

**విద్యా సేవకే...** మా వారు విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చేవారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచారు. ఆయన చలవతో కొందరు చదువు పూర్తిచేసి మంచి స్థాయికి చేరగలిగారు! మా వారి ఆశయాన్ని నేను కొనసాగిస్తున్నా. ప్రతి నెలా వచ్చే ఫించనులో కొంత భాగాన్ని కూడా విద్యాభివృద్ధికే వెచ్చిస్తున్నా. మావారి స్వగ్రామంలోనూ, ఉద్యోగ విరమణ చేసిన ప్రాంతంలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కోసం శాశ్వత భవనాల నిర్మాణాలు చేపట్టా. నా నిర్ణయానికి అందరి సహకారమూ తోడవ్వడం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. విద్యార్థులకు సాయం చేస్తే అది వారొక్కరికే ఉపయోగపడదు. సమాజాభివృద్ధికీ సాయమవుతుందని నమ్ముతా. విద్యకే కాదు.. మానసిక ప్రశాంతతనిచ్చే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు కూడా కొంత వెచ్చిస్తున్నాను. ఊపిరి ఉన్నంతవరకూ విద్యాభివృద్ధికి నిరంతరాయంగా సేవలందించడానికి నా వంతు కృషి చేస్తానంటారు 63 ఏళ్ల గిరిజాదేవి. విరాళాలు, భవనాలు కట్టించి ఊరుకోరామె. పాఠశాలకొచ్చి పిల్లలతో గడుపుతుంటారు. వారితో ప్రేమగా మాట్లాడుతూ చదువు గొప్పదనాన్ని చెబుతారు. వారి కలలు, ఇబ్బందుల గురించి తెలుసుకుంటారు. లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటిని సాకారం చేసుకోవాలంటూ ప్రేరణ కలిగిస్తుంటారు. వారి అవసరాలను తెలుసుకొని ఎవరికీ తెలియకుండా చేసే సాయాలూ ఎన్నో ఇంత చేస్తున్నారు కదా. అని ఎవరైనా పొగడబోతే మాత్రం 'ఇదంతా నా పిల్లల శ్రేయస్సు కోసమే కదా' అనేస్తారు. నిరాడంబరతకు ప్రాధాన్యమిచ్చే గిరిజాదేవి ఆ సేవల గురించి ఎక్కడా ప్రస్తావించడానికి ఇష్టపడరు. సేవకు ప్రచారమెందుకు? నా భర్త ఆశయాలను ఇలా నెరవేస్తున్నానంతే.. ఇందులో నా గొప్పదనం ఏముంది. అనే ఆవిడ సత్కారాలు చేస్తామంలూ ఎందరొచ్చినా సున్నితంగా తిరస్కరిస్తారు. ❑











# వీటితో కేన్సర్ దూరం

ఉల్లిగడ్డలు, అరటి, వెల్లుల్లి వంటి ప్రీబయాటిక్స్‌తో కేన్సర్ పెరుగుదలను నిరోధించవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ఎలుకలపై చేసిన ప్రయోగంలో పై పదార్థాల కారణంగా ప్రీబయాటిక్స్ వల్ల వ్యాధి నిరోధక వ్యవస్థను బలోపేతం అయిన విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. శరీరంలోని కేన్సర్ కణాల పురోగతిని ఇవి నియంత్రించినట్టు క నుగొన్నారు. కణితి నిరోధక ఇమ్యూనిటీని పెంచడం ద్వారా ప్రీబయాటిక్స్ క్యాన్సర్ వృద్ధిని అడ్డుకుంటాయని తొలిసారిగా పై పదార్థాలను చేర్చుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతందని వారు అంటున్నారు. ఇక ప్రీబయాటిక్స్ నీర్ణవ్యవస్థలో మంచి బాక్టీరియాకు దోహదకారిగా ఉంటాయని ఎముకలు బలం పుంజుకునేందుకు అవస రమైన కాల్షియమ్‌ను శరీరం సంగ్రహించేందుకు అను కూలంగానూ పనిచేస్తాయని కూడా వారంటు న్నారు. ❑





# లక్ష్మీరూపం మగువకు హారం !

ధగధగ మెరిసే బంగారు నగ అమ్మాయి మెడలోకి చేరిందంటే లక్ష్మీకళ వచ్చేసినట్లే. కానీ, అచ్చంగా సిరుల తల్లి రూపాన్నే నగగా మార్చి వేసుకుంటే.. ఇంకెంత అందమో కదా! పసిడికి వజ్రాలు, తెలుపు రంగు రాళ్లను అద్ది చేసిన ఈ ఆభరణాలు అలాంటివే, బాగున్నాయి కదూ! శోభను తెచ్చిపెడుతోన్న ఇవి మీకూ చక్కగా నప్పేస్తాయి.

















## చెలి చిట్కా

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

## వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా రోజుల్లో చాల చిన్న వయసు లోనే అమ్మాయి లకు పెళ్ళిళ్లి జరిగేవి. 20 ఏళ్ళ వయసుకే ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనే వాళ్లం. అయితే మా తరువాతి తరం అంటే మా కూతుళ్ళ కొడుకులు చదువుకోసం కొంత ఆలస్యంగా పెళ్ళిళ్ళు చేసుకున్నారు. అలాగే సమాజంలో పెళ్ళి చేసుకునే వయస్సు కొద్దిగా పెరిగింది. ఏది ఏమైనా అబ్బాయిలు, అమ్మాయిలు 25 సంవత్సరాలకు ముందే పెళ్ళిళ్ళు చేసుకునేవారు. ఇప్పుడు 30 ఏళ్ళ వయస్సు వచ్చినా చాల మంది పెళ్ళి చేసుకోవడం లేదు. కొద్ది శాతం మంది అసలు పెళ్ళీ వద్దంకున్నారు. కొందరు పెళ్ళి చేసుకోవడానికి భయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. మా రోజుల్లో ఎక్కువ మంది పిల్లలు ఉండేవారు. ఒకరు కాక పోయినా ఒకరు తల్లి తండ్రులను ఆఖరి దశలో చూసుకునేవారు. ఇప్పుడు ఒకరు లేక ఇద్దరు పిల్లలతో ఆపేస్తున్నారు. వారు విదేశాలకు వెళ్ళిపోతే వృద్ధ తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. మనవళ్లతో ఆడుకోవాలన్న ఆశలు తీరడం లేదు. ఆఖరి దశలో గొంతులోగుక్కెడు నీళ్ళుపోసే వాళ్ళు కరవవుతున్నారు. నా మనవరాలు పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. ఇద్దరు పిల్లలు అమ్మాయి చిన్న వయసులోనే చనిపోయింది. నా కోడలు ఒక్క పాపతో చాలనుకున్నది. ఇప్పుడు ఆమె పెళ్ళి వద్దనడంతో నా కొడుకు, కోడలు చాల బాధపడుతున్నారు. ఆమె ఎం.టెక్ చదివి ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాది. 30 ఏళ్ళ వయసు వచ్చినా పెళ్లి వద్దంటోంది. ఈ కాలం అబ్బాయిలకు నమ్మలేమంటోంది. అసలు పెళ్లంటేనే అయిష్టం అంటున్నది. ఈ నేపథ్యంలో 84 ఏళ్ల వయస్సు ఉన్న నేను కూడ బాధపడుతున్నాను. నా మనుమరాలిని ఎలా మార్చాలో తెలియడంలేదు. ఆమెకు ఎన్ని విధాలుగా చెప్పినా ప్రయోజనంలేక పోతున్నది. మాకు పదికోట్ల ఆస్తి ఉంది. నా మనవరాలుకూడ బాగా పొదుపు చేస్తున్నది. పెద్ద ఇల్లు ఉంది, సంపద ఉన్నప్పటికి ఇంట్లో ఎవరికీ సుఖం లేదు. పెళ్ళి చేసుకోకుండా ఒంటరిగా ఉంటే నా మనమరాలి ఆఖరి దశ చాల ఘోరంగా ఉంటుందన్న బాధ నన్ను వేధిస్తోంది. అయితే ఆమెను మార్చడానికి వీలుకావడం లేదు. మీరే ఏదైనా మార్గం చూపగలరు.

**- శాంతమ్మ, అనంపురం.**

# కౌన్సెలింగ్ చేయించండి




**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. మీ తరంలో చాగా చిన్న వయస్సులో పెళ్ళి చేయడం మంచిదికాదు. అలా అని వయసు ముదిరిపోయేవరకు పెళ్ళి చేసుకోక పోయినా సమస్యలు వస్తాయి. ఇప్పటి పరిస్థితులను బట్టి 25 ఏళ్ళ వయస్సులో పెళ్ళి చేసుకోవడం చాలా మంచిది. ఉద్యోగం, కెరీర్ పేరుతో ఆలస్యం అయినా 30 సంవత్సరాలు దాటకుండా చేస్తే మంచిది అబ్బాయిలకు ఆలస్యం అయినా ఫరవాలేదు. అమ్మాయిల విషయంలో పలు సమస్యలు వస్తాయి. వయస్సు పెరిగే కొద్ది సంతానం కలిగే అవకాశాలు సన్నగిల్లుతాయి. అలాగే ఇతర సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఏ వయసులో ముచ్చట ఆ వయస్సులో తీర్చుకుంటే మంచిది. అయితే ఇప్పటి పరిస్థితులలో వివిధ కారణాల వల్ల పెళ్ళిళ్ళు ఆలస్యం చేస్తున్నారు. కొందరు సరైన సంబంధాలు వెదుకుతూ ఆలస్యం చేస్తున్నారు. కొందరు జాతకాల పిచ్చిలోపడి వచ్చిన వాటిని అంతా వదిలేస్తున్నారు. కొందరు సమాజంలో జరుగుతున్న ప్రేమ వైఫల్యాలు, దాంపత్య కలహాలు చూసి విరక్తి పెంచుకుంటున్నారు. కొంత మంది భయం, ఆందోళన అనుమానం లాంటి మానసిక సమస్యల వల్ల పెళ్ళి వద్దనుకుంటున్నారు. మీ మనవరాలు భయపడుతున్నాదని భావించాలి. దానికి కారణం దాంపత్య జీవితం పట్ల ఆసక్తి సన్నగిల్లడం లేదా జడత్వం ఒక కారణం కావచ్చు. లేదా ఇంకేవైనా వ్యక్తిగత కారణాలు ఉండవచ్చు. కాబట్టి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. మానసిక సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత కారణం అయితే చికిత్స చేయించండి. ❑

## ఆధ్యాత్మికం



# గురుత్వాన్నిచ్చిన సాయి



ఏ తండ్రి అయినా తన తనయుడు తనను మించిపోవాలనే కోరుకుంటాడు. ఇక అధ్యాత్మిక పథంలో సద్గురువు తన శిష్యులు తనంటివారు కావాలని కోరుకుంటాడు. సాయి బాబా కాశీనాథ గోవింద ఉపాసనీని తనంతటివాడు కావాలని కోరుకున్నారు. ఉపాసనీ 14 అశ్వత్థ వృక్షాలను నాటు అని అంతరార్థ యుక్తంగా పలికారు. అంతే కాదు సాయిబాబా 1913 జూలై గురుపూర్ణిమ రోజున గురుత్వాన్ని కూడా ఇచ్చారు. సాయిబాబా ఆదేశానుసారం ఉపాసనీ ఖండోబా ఆలయంలో ఆధ్యాత్మిక సాధన చేస్తున్నాడు. సాయిబాబా తన భక్తురాలైన చంద్రాబాయి బోర్కరును పిలచి, ఖండోబా ఆలయంలో ఉంటున్న ఉపాసనీకి గురుసేవ చేసిరమ్మని పంపారు. సేవ అంటే గురువుగా సేవించటం. ఆమె మంచి మానసిక ధారుఢ్యముకల వ్యక్తి కనుకనే బాబా ఆమెను ఆ పనికి పురమాయించాడు. ఆమె పూజా సామాగ్రితో ఖండోబా ఆలయానికి వెళ్లి ఉపాసనీ పాదాల చెంత కూర్చున్నది. ఉపాసనీ ఆశ్చర్యపోయి 'నా పాదాలను తాకవద్దు. వెళ్లిపో' అన్నారు. సాయి తనకు ఇచ్చిన ఆజ్ఞను అవేమీ వద్దు. నా పదాలను తాకవద్దు, వెళ్ల ' అంటూ కసురుకుంటూ పాదాలను వెనుకకు తీసుకున్నాడు ఉపాసనీ. 'కసిరినా సరే, కొట్టినా సరే. నేను సాయి ఆజ్ఞను పాటించవలసినదే అంటే ఆమె, ఆయన పాదాలను తన వైపుకు త్రిప్పుకున్నది. ఉపాసనీకి కోపం హెచ్చి పిడికిలి బిగించారు. ఆమె స్వరం పెంచి ' ఈ పాదాలు, ఈ శరీరం మీవేనా? మీ పాదాలు, శరీరం మాకు చెందుతాయి. ఈ ప్రపంచానికి చెందుతాయి. మీరేమి చెప్పి వినును అని ఆయన పాదాలపై పుష్పాలు ఉంచి, నైవేద్యంగా పాలను సమర్పించింది. ఉపాసనీ శాంతించలేదు. ఆమె ఊరుకోలేదు. 'మీరేమి మాట్లాడవద్దు. నన్ను చేసేది చేయనివ్వండి. ఈ గురుపూర్ణిమనాడు నా చేత మీకు గురుపూజ ప్రారంభింపచేశారు సాయి. మీరు వద్దంటే ఆగుతానా?' అన్నది ఆమె. ఉపాసనీ శ్రీ సాయినాథుని ఉన్నత సృజన వ్యక్తిగానే గాక, దేశ, విదేశాలను కూడా రక్షించి సరియగు మార్గాన్ని నిర్దేశింపగల మహా మహోన్నతుడని పేరుగడించాడు. షిరిడీకి కూతవేటు దూరంలో గల సాకూరీలో సాయిచే నిర్దేశింపబడిన ఉపాసనీ గురువయ్యాడు ఆయన ఆశ్రమం సాకూరీలో ఉంది.

**- యం.పి.సాయినాథ్**



## ఐసిసి ర్యాంకుల్లో టాప్-10లో
# ముగ్గురు బ్యాటర్లు

**కొలంబో:** ఆసియాకప్‌లో చెలరేగుతున్న భారతక్రికెటర్లు ఐసిసి ర్యాంకింగ్‌లో పైపైకి వెళ్లారు. పురుషుల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్‌నుంచి ముగ్గురు ఆటగాళ్లు టాప్10లో చోటు సాధించారు. పాకిస్థాన్‌నుంచి కూడా ముగ్గురు ఐసిసి ర్యాంకుల జాబితాలోచేరారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 863 రేటింగ్‌తో అగ్రస్థానంలో ఉంటే ఆసియాకప్‌లో రెండు అర్ధశతకాలుచేసిన భారత యువ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ 759 పాయింట్లతో రెండోస్థానానికి వచ్చాడు. ఇపుడు గిల్ బాబర్‌మధ్య రేటింగ్‌పాయింట్లు తేడా భారీగా తగ్గింది. పాకిస్థాన్‌పై అజేయశతకం బాదిన కోహ్లీ రెండుస్థానాలు పెరిగి ఎనిమిదోస్థానానికచేరుకోగా ఆసియాకప్‌లో వరుసగామూడు అర్ధశతకాలుచేసిన కెప్టెన్ రోహిత్‌శర్మసైతం రెండుస్థానాలు మెరుగుపడి తొమ్మిదోస్థానానికి చేరాడు. ముగ్గురుభారత బ్యాటర్లు ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్10లో నిలవడం నాలుగున్నరేళ్ల తర్వాత ఇదే తొలిసారి. 2019జనవరిలో ధావన్, రోహిత్, కోహ్లీ టాప్10లో చోటు దక్కించుకున్నారు. పాక్ ఆటగాళ్లపరంగాచూస్తే ఇమాముల్ హక్ ఓస్థానం దిగజారి ఐదోర్యాంక్‌కు పడిపోయాడు. ఓపెనర్ ఫకర్‌జమాన్ మూడుస్థానాలు దిగజారి పదో ర్యాంక్‌కుపడిపోయాడు. ఆసియాకప్ సూపర్‌ఫోర్‌లో రెండు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసిన భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఐదుస్థానాలు మెరుగుపడి ఏడోస్థానానికిచేరాడు. హార్దిక్ పాండ్య నాలుగుస్థానాలు మెరుగుపడి వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరోస్థానానికి చేరాడు. పాక్ బౌలర్లలో హారీస్ రవూఫ్ 8స్థానాలు మెరుగుపడి 21వ ర్యాంకుకు చేరుకోగా నసీమ్‌షా 11 స్థానాలు పెరిగి 51వ స్థానంలో ఉన్నాడబు. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఐసిసి వన్డే బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.

ఆట



# టిమ్‌కూక్‌తో సింధు సెల్ఫీ

**శాన్‌ఫ్రాన్సిస్కో:** కాలిఫోర్నియాలో జరిగిన యాపిల్ ఈవెంట్‌లో పాల్గొన్న బ్యాడ్మింటన్ స్టార్‌క్రీడాకారిణి పివిసింధు యాపిల్ సిఇఒ టిమ్‌కూక్‌తో కలిసి సెల్ఫీ తీసుకుంది. ఈ ఫోటోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ ఈరోజు యాపిల్ ఈవెంట్‌లో మునిగిపోయాను. ఇదొక మరపురాని క్షణం, అద్భుతమైన యాపిల్‌పార్క్‌ను చూడటం మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మీరు ఎప్పుడైనా ఇండియాకు వస్తే కచ్చితంగా మీతో కాలిసి బ్యాడ్మింటన్ ఆడతాను. ధన్యవాదాలు టిమ్‌కుక్ ఎంతో ఉత్సాహం, ఆశ్చర్యం గొప్ప సంభాషణ మీతోఅని క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో క్రీడాభిమానులు కామెంట్లుపెడుతున్నారు. టెక్ దిగ్గజంతో బ్యాడ్మింటన్ దిగ్గజం కలుసుకోవడం సంతోషఫించాల్సిన క్షణం ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు గొప్ప వ్యక్తులు హ్యాపీ మూవ్‌మెంట్ అంటూ రాసుకొచ్చారు.

## నేను తీసిన ఆ రెండు వికెట్ల క్రెడిట్ రాహుల్‌భాయ్‌దే: కుల్దీప్ యాదవ్

**కొలంబో:** టీమిండియా వికెట్‌కీపర్ కెఎల్‌రాహుల్‌కారణంగానే తనకు వికెట్లు దక్కాయని చైనామెన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ అన్నాడు. బౌలింగ్‌కంటే బ్యాటింగ్‌పై ఎక్కువఫోకస్‌పెట్టానన్నాడు. ఏదో ఒకరోజుతనబ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందిస్తానని ధీమాతో ఉన్నాడు. ఆసియాకప్ 2023లో తన స్పిన్‌తో ప్రత్యర్థులను ఇబ్బందిపెడుతున్న కుల్దీప్‌యాదవ్ టీమిండియాకుప్రధానబౌలర్‌గా మారిపోయాడు. పాకిస్థాన్‌తో ఐదు వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ శ్రీలంకతో నాలుగు వికెట్లు తీసి భారత విజయంలో కీలకపాత్రపోషించాడు. తన సూపర్‌బౌలింగ్‌తో లోస్కోరింగ్‌గేమ్‌లో టీమిండియాను గెలిపించాడు. ఆ తర్వాత మీడియాతో కుల్దీప్ మాట్లాడుతూ కెఎల్‌రాహుల్‌కు క్రెడిట్ ఇచ్చాడు. రాహుల్‌ప్లానింగ్ అద్భుతమని, గడచిన రెండు మ్యాచ్‌ల్లో నేను తీసిన కొన్ని వికెట్లు ఆతని సలహాలతోనే వచ్చాయన్నాడు. సమర విక్రమ స్టంపౌట్, పాకిస్థాన్‌తో షాదాబ్‌ఖాన్ వికెట్ రాహుల్ ప్లానింగ్‌వల్లే పడేసినట్లు చెప్పానడు. ఇద్దరం కలిసి ఉచ్చుబిగిస్తే ప్రత్యర్థి బ్యాటర్లు చిక్కుకోవాల్సిందేనని ఈక్రెడిట్ అంతా కూడా రాహుల్‌భాయ్‌దేనని అన్నాడు.



# ఆసియా కప్ టోర్నీలో ఫైనల్‌మ్యాచ్‌పై ఉత్కంఠ

### భారత్ ప్యాక్‌మ్యాచ్‌లకే పోటీ తప్పదా?

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023టోర్నీలో హ్యాట్రిక్ విజయంతో దుమ్మురేపిన టీమిండియా మెరుగైన రన్‌రేట్‌తోఫైనల్‌కు వెళ్లింది. మరో మ్యాచ్‌ఫలితంతో సంబంధం లేకుండా ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. బంగ్లాదేశ్‌పై గెలిచిన శ్రీలంక పాకిస్థాన్ మరో బెర్త్‌కోసం తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఈక్రమంలో ఇరుజట్లమధ్య గురువారం జరిగే మ్యాచ్‌కీలకంగా మారుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టేఫైనల్‌కు చేరుతుంది. వర్షంతో మ్యాచ్‌రద్దయితే మెరుగైన రన్‌రేట్ ఉన్న శ్రీలంక టోర్నీలో ముందంజవేస్తుంది. పాకిస్థాన్ శ్రీలంక చేతిలో ఓడిన బంగ్లాదేశ్ ఇప్పటికే ఇంటిదారిపట్టిన సంగతి తెలిసిందే. ఆసియాకప్ చరిత్రలో భారత్ పాకిస్థాన్ ఇప్పటివరకూ ఫైనల్‌లో ఆడలేదు.

టీమిండియా ఆరుసార్లు టైటిల్ గెలిచినా పాకిస్థాన్ రెండుసార్లు విజేతగా నిలిచినా ఇరుజట్లు ఫైనల్ ఆడలేదు. ఈటోర్నీ ప్రారంభానికిముందునిర్వహించిన మీట్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ స్పందిస్తూ ఈసారి గట్టిగా అనుకోండి అయిపోతుందని ఛలోక్తివేసాడు. భారత్‌ప్యాక్ ఫైనల్‌మ్యాచ్ ఆడాలంటే శ్రీలంక ఓటమి అవసరం. ఈటోర్నీలో రెండుసార్లు తలపడగా లీగ్‌మ్యాచ్ వర్షంతో రద్దయింది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు చెలరగేడంతో పాకిస్థాన్ 228 పరుగుల తేడాతో చిత్తయింది. ముందురోజ శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. ఈమ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.1 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌట్ అయింది. అయినా కట్టుదిట్టమైన వ్యూహంతో 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్‌కు వచ్చింది.

# పోటీ ఇవ్వకపోతే మ్యాచ్‌ఫిక్సింగా?

### పాక్ మీమ్స్‌పై షోయబ్ అక్తర్ ఆగ్రహం



**కొలంబో:** భారత శ్రీలంక మ్యాచ్‌ఫిక్స్ అయిందంటూ పాక్ అభిమానులుచేసిన ట్రోలింగ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ మండిపడ్డాడు. చెత్తవాగుడు ఆపి ఆటను అర్థంచేసుకోడం నేర్చుకోవాలని హితవు పలికాడు. ఆసియాకప్ 2023లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్4 మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. పాకిస్థాన్‌పై సెంచరీలుమోగించిన భారత్ ఆటగాళ్లు శ్రీలంకపై దారుణంగా విఫలం కావడంతో మ్యాచ్‌ఫిక్స్‌చేసారని ఆదేశ అభిమానులు ఆరోపించారు. పాక్‌ఫైనల్‌కు రావద్దని టీమిండియా కావాలనే ఓడిపోతున్నదని కామెంట్‌చేసారు. బ్యాటింగ్ విఫలం అయినా బౌలింగ్‌లో భారత్ సత్తాచాటి అసాధారణ విజయం అందుకుంది. దాంతో పాక్ అభిమానులు నోరుమూసుకున్నారు. ఈ ట్రోలింగ్‌పై షోబయ్ అక్తర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. అసలు పాక్ అభిమానులకు ఏమయిందో అర్థం కావడంలేదు. భారత్ మ్యాచ్‌ఫిక్స్‌చేసిందంటూ మీమ్స్ ట్రెండ్‌చేసారు. ఈమీమ్స్ చూసాక వీళ్లంతా బాగానే ఉన్నారా అనే సందేహం వస్తోందని, శ్రీలంక బౌలర్లు అసాధారణప్రదర్శనతో భారత్‌ను కట్టడిచేస్తే ఫిక్సింగ్ అని ఆరోపించడం భావ్యమేనా 20 ఏళ్ల వెల్లలాగే ఎలాంటి ప్రదర్శన ఇచ్చాడు బౌలింగ్‌లో ఐదు వికెట్లుతీసి బ్యాటింగ్‌లో 43 పరుగులుచేసింది గుర్తుకురాలేదా అని ఆగ్రహం వ్యక్తంచేసాడు. భారత్‌తరపున కుల్దీప్‌యాదవ్ నాలుగు వికెట్లు తీసి తన జట్టును గెలిపించాడు. రెండుజట్లమధ్యపోరు అద్భుతంగా ఉంది. పాక్‌జట్టు ఆటగాళ్లు పోటీ ఇవ్వలేకపోయారు.మన పేసర్లు సరిగ్గా ఆడలేదు. అప్పుడు ఇలాంటి ఫిక్సింగ్‌మాటలు ఎలా చెపుతారు అయితే తప్పకుండా పాక్ జట్టు పుంజుకుంటుందని అక్తర్ పేర్కొన్నాడు.

# వన్డేప్రపంచకప్‌కోసం అఫ్ఘాన్‌జట్టు రెడీ



**కాబూల్:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదో తేదీనుంచి ప్రారంభం కానున్న వన్డేప్రపంచకప్‌కోసం ఆఫ్ఘనిస్తాన్ తన జట్టును ప్రకటించింది. హష్మతుల్లా షాహిదీ కెప్టెన్‌గా వస్తున్నాడు. ఐపిఎల్‌లో లక్నో సూపర్‌ఘెయింట్ తరపున ఆడిన పేసర్ నవీనుల్‌హక్ రెండేళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆశ్చర్యకర విషయం ఏంటంటే ఆసియాకప్‌లో మంచి ప్రదర్శనచూపించిన గుల్బాదిన్‌నౌఇబ్‌కు ప్రపంచకప్‌లో చోటు రాలేదు.మాజీ కెప్టెన్ కరీం జనత్, షరాఫుద్దీన్ అష్రఫ్, సులేమాన్ సఫీలకు కూడా నిరాసే ఎదురయింది. రషీద్‌ఖాన్, మహ్మద్‌నబీ, ముజిబుర్‌రెహ్మాన్, నూర్ అహ్మద్‌లతో ఆఫ్ఘన్ స్పిన్ విభాగం బలంగా ఉంది. నవీనుల్‌హక్, ఫజల్‌ఫారూకీ అబ్దుల్ రెహమాన్, ఒమర్జాయ్‌పేస్ బౌలింగ్ బాధ్యతలు తీసుకుంటున్నారు. ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ తన తొలిమ్యాచ్ అక్టోబరు ఏడున బంగ్లాదేశ్‌తో ఆడనుంది. అక్టోబరు 11న భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లు ఢిల్లీలో తలపడతాయి. హష్మతుల్లా షాహిదీ, రెహ్మానుల్లా గుర్బాజ్ ఇబ్రహీం జద్రాన్, రియాజ్‌హాసన్, రహ్మత్‌షా, నజీబుల్లా, జద్రాన్ మహ్మద్‌నబీ, ఇక్రమ్ అలీఃల్, అజ్మతుల్లా, ఒమర్జాయ్ రషీద్‌ఖాన్, ముజిబుర్ రెహ్మాన్, నూర్ అహ్మద్ ఫజల్ హక్కీన్, ఫజల్ ఫారూఖీలు ఉంటారు.

# స్థిరాస్తి రుణాలకు ఆర్‌బిఐ కొత్త గైడ్‌లైన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** తమకు రావాల్సిన డబ్బుల విషయంలో బ్యాంకులు ఎంత చురుకుగా ఉంటాయో, రుణాలు పొందిన వారిని కొన్ని సార్లు అలాగే తమ చుట్టూ తిప్పించుకుంటాయి. ఇలాంటి నిర్లక్ష్యాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాపర్టీ లోన్స్ విషయంలో వినియోగదారులకు అనుకూలంగా ఆర్‌బిఐ పెద్ద నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు లేదా హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు లోన్ చెల్లింపులు పూర్తయ్యాక ఆస్తి పత్రాలను సకాలంలో తిరిగి అందించకుంటే కస్టమర్లకు నష్టపరిహారం చెల్లించాలని రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఈ మేరకు కొత్త ఉత్తర్వులను బుధవారం జారీచేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో పాటు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్స్, రూరల్ బ్యాంక్స్, సహకార బ్యాంకులకు కూడా ఆర్డర్స్ పంపింది. రుణ చెల్లింపులు పూర్తయ్యాక డాక్యుమెంట్లను ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు తిరిగి అందించడంలో జాప్యం చేస్తున్నాయని ఎక్కువగా ఫిర్యాదులను అందుకోవడంతో రిజర్వ్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్‌బిఐ కోడ్ ఆఫ్ ఫెయిర్ ప్రాక్టీస్ ప్రకారం కస్టమర్ ప్రాపర్టీ లోన్ వాయిదాలు పూర్తి చెల్లింపు తర్వాత వెంటనే ఆస్తిపత్రాలను పొందాలి. ఇకపై రుణ సంస్థలు లోన్ సెటిల్‌మెంట్ తర్వాత 30 రోజుల్లోపు కస్టమర్లకు ఒరిజినల్ డాక్యుమెంట్లను తిరిగి అందించాల్సి ఉంటుంది. కస్టమర్లు తమ సౌకర్యం ప్రకారం



బ్రాంచ్ నుంచి పత్రాలను పొందవచ్చు. లోన్ మంజూరు సమయంలో బ్యాంకులు ఇచ్చే లేఖలో డాక్యుమెంట్ పత్రాలను ఎప్పుడు తిరిగి అందిస్తారనే తేదీని, డాక్యుమెంట్లు కలెక్ట్ చేసుకోవాల్సిన స్థలాన్ని బ్యాంకులు ముందుగానే సూచించాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. రుణ గ్రహీత మరణించినప్పుడు చట్టపరమైన వారసులకు వాటిని తిరిగి ఇచ్చే విధానాన్ని నిర్ణయించాలని తెలిపింది. అలాగే ప్రాపర్టీ లోన్ పూర్తిగా చెల్లించిన 30 రోజుల్లోపు అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లను 30 రోజుల్లోగా తిరిగి అందించడంలో బ్యాంకు, ఫైనాన్స్ సంస్థవిఫలమైతే కస్టమర్లకు లేటు చేసిన ప్రతిరోజుకూ రూ.5 వేలు పరిహారంగా చెల్లించాల్సిందేనని రిజర్వ్ బ్యాంకు తన తాజా ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## రాబడులు దాటేస్తున్న లీగల్ ఫీజులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఆర్థిక మాంద్యం చుట్టుముడుతుందన్న సంకేతాలతో ప్రపంచ దేశాల వృద్ధి రేటు మందగించింది. ఈ సమయంలో మంచి జోరు మీదున్న ఇండియా పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యల వల్ల గత నాలుగేళ్లలో దేశానికి ఇన్వెస్ట్‌మెంట్స్ వెల్లువెత్తాయి. ఇదే సమయంలో వివిధ రకాల ఖర్చులు ఆయాకంపెనీలకు గుదిబండగా మారినట్లు నివేదికలు చెబుతున్నాయి. పెరుగుతున్న వ్యాజ్యాలు, విలీనాలు, ఎక్విజిషన్ వల్ల దేశంలోని పలు కంపెనీల వృత్తిపరమైన, లీగల్ ఖర్చులు భారీగా పెరిగినట్లు ఏస్ ఈక్విటీ డేటా వెల్లడించింది. 2023లో 73 వేల కోట్ల మార్కును దాటినట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 23.4 శాతం పెరిగినట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 కంపెనీల మొత్తం లీగల్ ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే 2019 –2023 మధ్య 14.7



శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. అదే కాలంలో రాబడిలోనూ 12.9 శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 ఇండెక్స్‌లోని 29 కంపెనీల ప్రొఫెషనల్, లీగల్ రుసుములు రెట్టింపు అయినట్లు వెల్లడించింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఆదిత్య బిర్లా కేపిటల్ వంటి కంపెనీలు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పింది. ఇక దేశంలోని అతిపెద్ద కంపెనీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కూడా అత్యధికంగా ఖర్చు చేశాయి. 2023లో టిసిఎస్ 21,337 కోట్లను ఎక్స్‌టర్నల్ కన్సల్టెంట్ల ఫీజుల కోసం వెచ్చించింది. ఇదే సమయంలో రిలయన్స్ ప్రొఫెషనల్ ఫీజులు కూడా 80శాతం పెరిగి 2,916 కోట్లకు చేరుకున్నాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలోని కంపెనీలు డేటా నిర్వహణ, గోప్యతా నిబంధనలు పాటించడంలో విఫలం కావడంతో ఆర్థికజరిమానాలు, వ్యాజ్యాల వల్ల చట్టపరమైన రుసుములు పెరిగే అవకాశం ఉంది. వీటికి తోడు రెగ్యులేటరీ ఫైలింగ్స్, బ్రోకరేజ్ సహా ఇతర ఖర్చులు అదనం. ఇవన్నీ కలిసి లీగల్ రుసుముల పెరుగుదలకు కారణం అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

# అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు టాక్స్ రద్దు..

**వాషింగ్టన్, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్ర సమావేశానికి ముందు, భారత ప్రభుత్వం అమెరికన్ ఆపిల్స్ దిగుమతిపై అదనపు సుంకాన్ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తడంతో వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ క్లారిటీ ఇచ్చింది. ఈ నిర్ణయం స్థానిక వ్యాపారుల వ్యాపారంపై ఎలాంటి ప్రభావం చూపదని మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా ఆపిల్స్ దిగుమతి తక్కువగా ఉన్నప్పటికీ 50శాతం బేస్ డ్యూటీని అలాగే ఉంచామని, అదనపు సుంకాన్ని మాత్రమే రద్దు చేశామని ప్రభుత్వం తన వివరణలో పేర్కొంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి పీయూష్ కుమార్ మాట్లాడుతూ, ఏదైనా నిర్ణయం ప్రతికూల ప్రభావాన్ని చూపితే, స్థానిక ఆపిల్ పండించే రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం వద్ద తగినంత విధానపరమైన బాధ్యత ఉందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశీయ ఆపిల్స్‌తో పాటు వాల్‌నట్‌లు, బాదం పప్పులను పండించే ఉత్పత్తిదారులపై ఎలాంటి ప్రభావం



చూపబోదని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రభుత్వం ఈ నిర్ణయం ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం ప్రీమియం విభాగంలో పోటీని చూస్తుంది. ఇది దేశీయ వినియోగదారులకు మంచి ధరలకు మంచి నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది. 2019లో అమెరికన్ ఇండియన్ స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాన్ని పెంచిన తర్వాత అమెరికన్ యాపిల్స్, వాల్‌నట్‌లపై 20శాతం, బాదంపై కిలోకు రూ.20 చొప్పున అదనపు సుంకం విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ స్టీల్ అల్యూమినియం ఉత్పత్తులకు అమెరికా మార్కెట్లోకి ప్రవేశం కల్పిస్తామని అమెరికా హామీ ఇవ్వడంతో ప్రభుత్వం ఈ సుంకాన్ని ఉపసంహరించుకుంది. ఎంఎఫ్ఎన్ సుంకం కింద, అమెరికన్ ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం పప్పుల దిగుమతిపై విధించిన కిలోకు 50శాతం, 100 శాతం, 100 రూపాయలు సుంకంలో ఎటువంటి మార్పులేదని ప్రభుత్వం తెలిపింది. వాస్తవానికి అమెరికన్ ఆపిల్ దిగుమతులు 2018-19లో 1,27,908 టన్నుల నుంచి 2022-23 నాటికి 4,486 టన్నులకు తగ్గాయి. అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు సుంకం విధించిన తర్వాత, ఇతర దేశాల ఆపిల్‌లు భారతీయ మార్కెట్‌లో దాని స్థానంలో నిలిచాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో భారత్, అమెరికా వివాదాల న్నింటినీ పరిష్కరించుకున్నాయని ప్రభుత్వం చెబుతోంది.

వాణిజ్యం

# ఫ్రీడమ్ సిప్‌తో మరింత రాబడి

**ముంబై, సెప్టెంబరు 13:** ప్రస్తుతం దేశంలో చాలా మంది తమ డబ్బును స్టాక్ మార్కెట్లలో ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో పెట్టుబడిగా పెట్టాలని చూస్తుంటారు. ఈ క్రమంలో మ్యూచువల్ ఫండ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. అలా సిప్ అనే పదం చాలా మందికి పరిచయమైంది. క్రమపద్ధతిలో కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా పెట్టుబడిగా పెట్టడాన్ని సిప్ అని పిలుస్తారు. ఇది ఆర్థిక క్రమశిక్షణను ప్రజలకు అలవాటు చేస్తుంది.

పైగా చిన్న మొత్తంలో దాచుకోవడాన్ని ప్రోత్సహిస్తుంటుంది. సాధారణంగా ఈ పద్ధతిలో క్రమం తప్పకుండా నిర్దిష్ట తేదీన ముందుగా ఎంపిక చేసిన మొత్తాన్ని ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ మొత్తాన్ని ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు విత్‌డ్రా చేసుకునేందుకు కూడా వెసులుబాటు ఉంటుంది.

ఇది సాధారణ సిప్ విధానం. అయితే ఇప్పుడు మనం ఫ్రీడమ్ సిప్ గురించి తెలుసుకుందాం. ఫ్రీడమ్ సిప్ అనేది మీ సాధారణ సిప్ ముగిసిన తర్వాత అమల్లోకి వస్తుంది. ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్‌డ్రావల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపి) అని రెండు భాగాలుంటాయి. ఉదాహరణకు మీరు 8 సంవత్సరాల పాటు ప్రతినెలా రూ.10వేలు పెట్టుబడి పెట్టాలని ఎంచుకుంటే, ఆ తర్వాత మీ ఎస్‌డబ్ల్యూపి ప్లాన్‌ని ఎంచుకునే అవకాశం ఉంటుంది. మీరు దానిని చేయకపోతే డిఫాల్ట్ ఎస్‌డబ్ల్యూపి ఆప్షన్ ఎంపికచేయబడుతుంది.

## బ్లూ డార్ట్ ఇక 'భారత్ డార్ట్'

**ముంబై, సెప్టెంబరు 13:** ఇండియా పేరును భారత్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోన్న విషయం విదితమే. అయితే కార్పొరేట్ కంపెనీలు కూడా దీనిని క్యాష్ చేసుకోవాలని ముందుగానే తమ సేవల పేర్లలో మార్పులను చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో లాజిస్టిక్స్ మేజర్ బ్లూ డార్ట్ బుధవారం దేశంలో తన ప్రీమియం సర్వీస్ డార్ట్ ప్లస్ పేరును భారత్ ప్లస్‌కి రీబ్రాండ్ చేసినట్లు ప్రకటించింది. ఇది కంపెనీ ప్రయాణంలో కీలక మైలురాయిగా కంపెనీ పేర్కొంది. ప్రజల విభిన్న అవసరాలను తీర్చేందుకు తమ నిబద్ధతను నొక్కి చెబుతుందని అన్నారు. రీసెర్చ్ తర్వాత పేరు మార్పు ఆలోచన పుట్టినట్లు కంపెనీ వెల్లడించింది. బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ భారత్‌ను ప్రపంచానికి, ప్రపంచాన్ని భారత్‌కు అనుసంధానం చేయడం కొనసాగించినందును ఈ పరివర్తన ప్రయాణంలో చేరాలని అన్ని వాటాదారులను ఆహ్వానిస్తున్నదని ప్రకటన పేర్కొంది. దీంతో కంపెనీ స్టాక్‌మార్కెట్లో 2.32 శాతం పెరిగి రూ.6,769 వద్ద ట్రేడయింది. భారత్‌డార్ట్ అనేది టైమ్ సెన్సిటివ్ డెలివరీ సర్వీస్, ఇందులో వేగం, భద్రత, వాల్యూ యాడెడ్ సర్వీసులతో డిజిటల్ పేమెంట్స్ ఎంపికలను కలిగి ఉన్న సేవగా కంపెనీ తెలిపింది. కంపెనీ ఇండియాలో తన భారత్ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లాజిస్టిక్స్‌ను పునర్వ్యవచించడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 220 దేశాల్లో తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పన్ను తర్వాత 59.74 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేసింది.





## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుస లాభాల నుంచి మంగళవారం నిఫ్టీ స్వల్ప విరామం తీసుకున్న విషయం విదితమే. తిరిగి బుధవారం లాభాల పరంపరను అందుకుంది. ఉదయం తీవ్ర ఊగిసలాట మధ్య ప్రారంభమైన మార్కెట్లకు మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతు లభించింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, పారిశ్రామికోత్పత్తి పుంజుకోవడం వంటి సానుకూల పరిణామాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 245.86 పాయింట్లు పెరిగి 67,466.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 76.80 పాయింట్లు పెరిగి 20,070 పాయింట్ల వద్ద స్థిరపడింది. భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ గతి లిమిటెడ్ షేరు 6.55 శాతం పెరిగి రూ.170.40 వద్ద నిలిచింది. ఐఒఎల్ కెమికల్స్ అండ్ ఫార్మా షేర్లకు గత కొన్ని రోజులుగా డిమాండ్ పెరిగింది. దీంతో కంపెనీ షేరు 19.62 శాతం పెరిగి రూ.525 వద్ద నిలిచింది. ఏరోఫ్లెక్స్ ఇండస్ట్రీస్ ఏరోస్పేస్ రంగంలోకి ప్రవేశించబోతోందన్న వార్తలతో షేరు 5.15శాతం పెరిగి రూ.156.30 వద్ద నిలిచింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.